RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam



# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్ BA.L.L.B., M.C.J. వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 | సంచిక : 187 | ఆదిలాబాద్ | ఆదివారం, నవంబర్ 16 , 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# దేశ 'ఏరో ఇంజిన్ రాజధాని'గా తెలంగాణ

- 2030 నాటికి తీర్చిదిద్దేలా కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్
- 'ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ : 2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో ఇంజిన్ రాజధాని"గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం ప్రపంచంలో పోటీపడేలా దిగ్గజ పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థల భాగస్వామ్యంతో "ఏరోస్పేస్, డిఫెన్స్ ఎకోసిస్టమ్"ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. 'ఎండ్ టూ ఎండ్ ఎకోసిస్టం' కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన పునాదులే ప్రస్తుతం తెలంగాణను దేశ స్ట్రాటజిక్ డిఫెన్స్ హబ్ గా మార్చాయని వివరించారు. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్ మెంట్, ఐఎస్ బీ, ముంజాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంయుక్తాధ్వర్యంలో శనివారం గచ్చిబౌలి లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ)లో నిర్వహించిన 'ఎంపవరింగ్ ఆత్మనిర్భర్ భారత్: ఇండియన్ ఏరోస్పేస్ %& డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం(కీ నోట్ అడ్రస్) చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఏఅండ్ డీ రంగంలో నమోదవుతున్న వేగవంతమైన వృద్ధిని మనకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల వల్ల గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతుందని, ఈ తరుణంలో విశ్వసనీయమైన సరఫరాదారుల కోసం ప్రపంచం ముఖ్యంగా 'భారత్' లాంటి దేశాలవైపు చూస్తోందన్నారు. గతేడాది దేశ రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రికార్డు స్థాయిలో రూ.1.5 లక్షల కోట్ల మార్కును దాటిందన్నారు. రక్షణ రంగ ఎగుమతుల్లో 12 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఈ రంగ పురోగతికి నిదర్శనమన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్' రంగం కీలక పాత్ర పోషించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కు పైగా 'ఏఅండ్ డీ' అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు, సుమారు 1500కు పైగా ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్' ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023–24లో రూ.15,900 కోట్లు కాగా 2024–25లో కేవలం మొదటి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆదిభట్లలో రూ.425 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన 'టాటా సాఫ్రాన్' ఫెసిలిటీ ఇటీవల అందుబాటులోకి వచ్చిందన్నారు. త్వరలోనే రూ.800 కోట్లతో జీఈ డబ్ల్యూ డిఫెన్స్ 'యూవీ మాన్యూఫ్యాక్చరింగ్ యూనిట్', రూ.500 కోట్లతో ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్స్ డిఫెన్స్ ఫెసిలిటీ కూడా వస్తాయన్నారు. ఈ తరహాలోనే పెట్టుబడులు పెట్టేందుకు మరికొన్ని దిగ్గజ సంస్థలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయన్నారు.




కార్యక్రమంలో హీరో ఎంటర్ ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ కాంత్ ముంజాల్, ఐఎస్ బీ డీన్ ప్రొఫెసర్ వి.మదన్, ప్రొఫెసర్ చందన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

---

## జూబ్లీహిల్స్ విజయం..
## తెలంగాణ నేతలను అభినందించిన రాహుల్ గాంధీ



ఢిల్లీ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేసిన తెలంగాణ నేతలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు రాహుల్ శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కష్టపడిన నాయకులను అభినందించారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విజయం గురించి రాష్ట్ర నేతలు రాహుల్‌కు వివరించారు.

## ఫాస్టాగ్‌లేనివారికి టోల్ ప్లాజాల వద్ద రెట్టింపు ఛార్జీల నిబంధనను సడలించింది

**ఇకపై కేవలం 25 శాతం అదనపు రుసుము చెల్లిస్తే సరిపోతుంది**




న్యూ ఢిల్లీ : ఫాస్టాగ్ లేకుండా జాతీయ రహదారుల పై ప్రయాణించే వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్‌లేనివారికి టోల్ ప్లాజాల వద్ద విధిస్తున్న రెట్టింపు ఛార్జీ ల నిబంధనను సడలించింది. ఇకపై కేవలం 25 శాతం అదనపు రుసుము చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధన నేటి నుంచి అమల్లోకి వచ్చింది.జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ఫాస్టాగ్ తప్పనిసరిగా తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఫాస్టాగ్ లేనివారు టోల్ రుసుమును రెండింతలు చెల్లిస్తున్నారు. నగదు రూపంలో అయినా యూపీఐ ద్వారా చెల్లించినా ఇదే నిబంధన వర్తిస్తోంది. నేషనల్ హైవేలపై టోల్ ఫీజుగా రూ.100 చెల్లించాల్సి ఉంటే.. రూ.200 వరకూ వసూలు చేసే వారు. అయితే, ఆ నిబంధనలను కేంద్రం తాజాగా సడలించింది. తాజా నిబంధనల ప్రకారం.. ఫాస్టాగ్‌లేని వాహనదారులు యూపీఐ ద్వారా టోల్ ఛార్జీ చెల్లిస్తే 25 శాతం అదనంగా చెల్లిస్తే సరిపోతుంది. రూ.100కు 25 శాతం అదనంగా అంటే రూ.125 చెల్లించి వెళ్లొచ్చు. నగదు రూపంలో చెల్లిస్తే మాత్రం రెట్టింపు ఛార్జీ కట్టాల్సిందే. డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజం

**జూబ్లీహిల్స్ రహమత్‌నగర్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్ పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజం, గూండాయిజం మొదలుపెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తపై జరిగిన దాడిని ఖండించారు. తాము పదేండ్లు అధికారంలో ఉన్నామని, ఎన్నో ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందినా ఎప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ వలే ప్రతిపక్షాలపై దాడులు చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ రహమత్‌నగర్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌ను కేటీఆర్ పరామర్శించారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎవ్వరూ దిగులు చెందొద్దని, కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. ఆపదొస్తే అన్ని వేళల్లో అండగా ఉంటాని తెలిపారు. తమ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలన్నారు.దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని చెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తమకు గతంలో 80 వేలు ఓట్లు వస్తే ఈ ఉప ఎన్నికలో 75 వేల ఓట్లు వచ్చాయని, ఇన్ని కుట్రలు, రిగ్గింగ్ చేసినా మా ఓట్లు కేవలం 5 వేలు మాత్రమే తగ్గాయన్నారు. కచ్చితంగా భవిష్యత్తులో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేసి తీరుతామని స్పష్టం చేశారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ చేసిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేలిపోయిందని కేటీఆర్ అన్నారు. గతంలో మేము అనేక ఉప ఎన్నికలు గెలిచాము, కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. అందుకని ఆ పార్టీ గుర్తును గాడిద మీద వేసి ఊరేగించామా అని ప్రశ్నించారు. ఒక్క ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత ఎగిరి పడటం అవసరం లేదని చురకలంటించారు. ఎవరిది అహంకారమో ప్రజలు నిర్ణయిస్తారన్నారు. జూబ్లీహిల్స్ నేతలు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించనున్నామని చెప్పారు. కాంగ్రెస్ గూండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

## విద్యార్థులు ఇంటిబాట..
## ఆ యూనివర్సిటీలో ఏం జరుగుతోంది?

ఢిల్లీ: ఢిల్లీ పేలుడు ) ఘటనకు సంబంధించి పలు విభాగాలు దర్యాప్తు ముమ్మరం చేశాయి. ఉగ్ర కుట్రలో హరియాణా ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండటం, తాజాగా మరో ఇద్దరు వైద్యులను అరెస్టు చేయడంతో విశ్వవిద్యాలయంపై మరింత నిఘా పెరిగింది. ఈ ఇద్దరు ప్రధాన నిందితుడు ఉమర్ నబీకి స్నేహితులని గుర్తించారు. దీంతో క్యాంపస్‌లో భద్రత కట్టుదిట్టం చేయడంతోపాటు ముమ్మర తనిఖీలు చేపట్టారు. తాజా పరిణామాలతో అక్కడ చదువుతున్న వందలాది మంది విద్యార్థులు ఇళ్ల బాట పట్టారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఢిల్లీ పేలుడు ఘటనలో దర్యాప్తు ముమ్మరం చేసిన ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు.. హరియాణాలోని ధౌజ్, నుహ్, సమీప ప్రాంతాల్లో సోదాలు చేశారు. ఈ క్రమంలో ఢిల్లీ పేలుడుకు కారణమైన కారును నడిపిన డాక్టర్ ఉమర్ నబీ స్నేహితులను (మహ్మద్, ముస్తాకీన్) అరెస్టు చేశారు. వీరిలో ఒకరు వైద్యుడు కాగా మరొకరు చైనాలో ఎంబీబీఎస్ పూర్తిచేసి ఇక్కడ ఇంటర్న్‌షిప్ చేస్తున్నట్లు సమాచారం. ఎర్రకోట సమీపంలో పేలుడు సమయంలో వీరిలో ఒకడు ఢిల్లీలోనే ఉన్నట్లు గుర్తించారు. పారిపోయేందుకు యత్నించి..లుథియానాకు చెందిన ఓ వ్యక్తిని పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలో ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా ఎన్ఐఏ బృందం అదుపులోకి తీసుకుంది. మొబైల్ టవర్ లొకేషన్ ఆధారంగా ఓ కేంద్రం వద్ద అతడిని గుర్తించిన అధికారులు.. వివరాలు అడుగుతున్న సమయంలో పారిపోయేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని డిజిటల్ పరికరాలు, డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అతడు అల్ ఫలా విద్యార్థి అని తేలింది.ఖాళీ అవుతున్న క్యాంపస్...అల్‌ఫలా యూనివర్సిటీలోనూ విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. దర్యాప్తు బృందాలు సిబ్బందిని ప్రశ్నించడంతోపాటు రికార్డులను తనిఖీ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. అనుమానిత విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. తాజా పరిణామాలతో తీవ్ర భయాందోళనలకు గురవుతున్న విద్యార్థులు యూనివర్సిటీని వదలి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. తరగతుల కొనసాగింపుపై స్పష్టత లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.అందరి మూలాలు...ఢిల్లీలో పేలుడుకు కారణమైన కారును నడిపిన డాక్టర్ ఉమర్ నబీ, ఫరీదాబాద్ కేసులో నిందితులు డాక్టర్ షాహీన్ సయీద్ ఈ కళాశాలలోనే పనిచేసిన విషయం తెలిసిందే. షాహీన్ ఇటీవలే పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఓ వైద్యుడు, ఎంబీబీఎస్ విద్యార్థితోపాటు గతంలో ఇక్కడ వైద్య విద్య అభ్యసించిన మరో డాక్టర్ షారూఖ్‌ను ఢిల్లీ పోలీసులు, డాక్టర్ మహ్మద్ ఆరిఫ్ మీర్‌ను యూపీ పోలీసులు అరెస్టు చేశారు.



## బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు పోల్

**బీజేపీ, జేడీ(యూ)కి దక్కిన సీట్లు**

పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)కే ఎక్కువ ఓట్లు పోల్ అయ్యాయి. అయితే ఎన్డీయే కూటమికి చెందిన బీజేపీ, డీ(యూ)కు అత్యధిక సీట్లు దక్కాయి. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీఏ కూటమి 202 స్థానాలు గెలుచుకున్నది. చెరో 101 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 89 సీట్లు, నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) 85 సీట్లు గెలుచుకున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 19 సీట్లు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) 5 సీట్లు, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా 4 సీట్లలో విజయం సాధించాయి.కాగా, మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేసింది. అయితే 25 సీట్లలో మాత్రమే విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ 61 సీట్లలో పోటీ చేయగా కేవలం 6 స్థానాల్లో గెలుపొందింది. సీపీఐ(ఎంఎల్) రెండు సీట్లు, సీపీఐ(ఎం) ఒక సీటు దక్కించుకోగా సీపీఐ ఏదీ గెలుచుకోలేదు. దీంతో మహాఘటబంధన్ కూటమి 35 సీట్లకే పరిమితమైంది.మరోవైపు ఓటు శాతాన్ని పరిశీలిస్తే బీహార్ ప్రజలు ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు వేశారు. ఆ పార్టీ 23 శాతం ఓట్లు సాధించింది. అయితే గత ఎన్నికల్లో 23.11 శాతం ఉండగా ఈసారి స్వల్పంగా తగ్గింది. 144 స్థానాల్లో పోటీ చేసిన ఆర్జేడీకి మొత్తం 1,15,46,055 ఓట్లు పోలయ్యాయి. అయితే కేవలం 25 సీట్లలోనే ఆ పార్టీ విజయం సాధించింది. సుమారు 42 సీట్లు స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయింది.కాగా, బీజేపీ ఓట్ల శాతం ఈసారి మరింత పెరిగింది. 2020 ఎన్నికల్లో 19.46 శాతం ఉండగా ఈసారి 20.07 శాతానికి పెరిగింది. గత ఎన్నికల్లో 110 నియోజకవర్గాల్లో పోటీ చేసిన బీజేపీ ఈ ఎన్నికల్లో 101 సీట్లకే పరిమితమైంది. అయినప్పటికీ 1,00,81,143 మంది ఓటర్లు బీజేపీకి ఓటు వేశారు. జేడీ(యూ)కు 19.25 శాతం ఓట్లు పోలయ్యాయి.

## నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా.
## వచ్చే మెసేజ్‌లను నమ్మొద్దు: సజ్జనార్

హైదరాబాద్ : తన పేరుతో సైబర్ నేరగాళ్లు నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ తెలిపారు. ఆపదలో ఉన్నానని.. డబ్బులు పంపాలని మోసపూరిత మెసేజ్‌లు పంపిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఓ స్నేహితుడు నిజమని నమ్మి రూ.20 వేలు పంపి మోసపోయారని చెప్పారు. డబ్బులు పంపాలని వచ్చే మెసేజ్‌లను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద లింక్‌లు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ వస్తే బ్లాక్ చేయాలని సూచించారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 హెల్ప్‌లైన్ లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.



# పాఠశాలల అభివృద్ధి పనులు జిల్లా అధికారులు పర్యవేక్షించాలి.

.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలు కేటాయింపు
నవంబర్ 22 నాటికి నిరుపయోగంగా ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలు అందించాలి
పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఎద్దపల్లి, ,నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ శాఖలలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో జమ చేసి ఉన్న ఆర్.బి.ఐ నుంచి వెనక్కి తీసుకునేందుకు కే.వై.సి వివరాలు, రిక్వెస్ట్ లెటర్ సంబంధిత శాఖలు అందించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 22 నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాల నుంచి ఆర్.బి.ఐ ఫ్రీజ్ చెసిన డబ్బులు వెనక్కి తీసుకునేందుకు కార్యచరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వసతుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు.ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

# మదిరలో ఘనంగా పిఆర్ టియు మండల సర్వసభ్య సమావేశం



మధిర,నవంబర్15(వృదయం ప్రతినిధి) ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు,పెన్షనరీ బెనిఫిట్స్,పెండింగ్ డీఏలు చెల్లించకుంటే ఉద్యమిస్తాం: పిఆర్ టియుజిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు నివ్వాలి:పిఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు. మధిర మండల సర్వసభ్య సమావేశం మధిర పట్టణంలోని టీవీఎం పాఠశాల ఆవరణలో మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. మండల శాఖ ఆధ్వర్యంలో గత సంవత్సర కాలంగా చేపట్టిన కార్యకలాపాల నివేదికను మండల ప్రధాన కార్యదర్శి పోలే సుధాకర్ సమావేశంలో ప్రవేశపెట్టగా సభ్యులందరూ నివేదికను ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి పూర్తికావస్తుందని ఎన్నికల ముందు ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోకపోవడం శోచనీయమన్నారు. ఉపాధ్యాయులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు చెల్లించకపోవడం,ఉద్యోగ విరమణ చేసి సంవత్సరం గడిచినా కూడా పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించకపోవడం, ఐదు డిఏలు పెండింగ్లో ఉంచటం సిపిఎస్ రద్దు చేయకపోవడం,పిఆర్సి ప్రకటించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే పి ఆర్ టి యు ఆధ్వర్యంలో త్వరలోనే ఉద్యమ కార్యాచరణ చేపట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. సమావేశానికి హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ గడిచిన 5 దశాబ్దాల కాలంలో ఉపాధ్యాయులకు మేలు చేసే ఎన్నో జీవో లను పిఆర్ టియు సాధించిపెట్టిందని ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా పిఆర్ టియు పనిచేస్తుందని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి రాష్ట్ర బాధ్యులు ఎస్.కె మదార్ ఉపాధ్యాయ మాసపత్రిక సబ్ ఎడిటర్ కె.వి రమణ,జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు, మధిర మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ ఎర్రుపాలెం మండల శాఖ అధ్యక్షులు బొగ్గుల మదన్మోహన్ రెడ్డి మహిళా బాధ్యులు పిడిపి జ్యోతి టి.అనసూయ, కొలగాని ప్రసాదరావు, బూస కోటేశ్వరరావు, పురం సంగారావు, పిల్లి నరసింహారావు, ఎండి జమీర్, ఎల్అప్పారావు, కె.శాంత బాబు,తెల్ల మేకల శ్రీనివాసరావు,మల్లెల శ్రీనివాస్, ఎం బాబు రాజా, డి.శ్యామల రావు,చేదే సతీష్, ఎం ఎం.నాగేశ్వరరావు మహిళా ఉపాధ్యాయులు,నూతన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# నేటి నుండి అంబేద్కర్ దూరవిద్య తరగతులు




నారాయణపేట టౌన్ ,నవంబర్ 15 (వృదయం ప్రతినిధి) :అంబేద్కర్ దూరవిద్య తరగతులు ఆదివారం ఈ నెల 16 నుండి ప్రారంభం కానున్నట్లు సమన్వయకర్త భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మొదటి,రెండవ,మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 1 సెమిస్టర్,3 సెమిస్టర్, అదేవిధంగా 5 వ సెమిస్టర్ తరగతులకు ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త భాస్కర్ రెడ్డి తెలిపారు.
విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# పోరాట యోధుడు భీర్సా ముండా!

స్ఫూర్తి శిఖరం బిర్సా ముండా.
ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు.
గొండ్వాన సంక్షేమ పరిషత్



వెంకటాపురం ,నవంబర్ 15 (వృదయం ప్రతినిది) : ఆదివాసీ హక్కుల తొలి పోరాటయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం కమ్మరిగూడెం గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళుల అర్పించారు.అనంతరం నాయకులు పూనెం సాయి, పూనెంప్రతాప్మాట్లాడుతూ.నాడు బ్రిటీషర్ల అరాచకాలను ఎదిరించిన ఆదివాసీ యోధులు బీర్సా ముండా అని,తన పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించిన బిర్స ముండా చిన్నవయసులోనే కన్నుమూసిన ,పది కాలాల పాటు అందరూ గుర్తు పెట్టుకునేలా బ్రిటిష్ వాళ్ళతో పోరాటం సాగించాడని గుర్తు చేశారు.ఆనాటి బ్రిటిష్ దాష్టికాల్ని ఎండగట్టి ఆదివాసులను సమీకరించి,వారిని చైతన్యవంతులను చేశాడని అన్నారు.ఆదివాసీల సమూహాన్ని ఏర్పాటు చేసి, అడవి బిడ్డల ఆరాధ్య దైవంగా బిర్సా ముండా పేరొందాడని కొనియాడారు.ఆదివాసీ ప్రతిఘటన ప్రమాదాన్ని గుర్తించిన బ్రిటీషు పాలకులు ఆయన్ను అరెస్టు అరెస్టు చేసి విషప్రయోగం చేసి హతమార్చారని తెలిపారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఆదివాసీ హక్కుల కోసం కంకణం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొండ్వాన గ్రామ పెద్దలు పూనెం నాగేశ్వరావు,వర్షిక వోహానరావు కార్యకర్తలు వర్షిక బాబురావు,వెంకటేష్,దిలీప్, రాజేష్, పార్థు,జస్వంత్, సబక సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు

# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

–జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. ఎస్సీ 12, ఎస్ టి 4, పీహెచ్సీ 1 లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం లింగేశ్వర్ గౌడ్, ఐ.పి.ఓ.నర్సింగ్ రావు, ఎల్ .డి ఎం విజయ్ కుమార్ సీటీఓ ప్రవీణ్ కుమార్ , యం . నరేశ్ అసిస్టెంట్ హైడ్రాలాజిస్ట్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ విద్యుత్ ఎస్సీ వెంకటరమణ ఎస్ఆర్ఓ కృష్ణ గౌడ్ సాయి తేజ రెడ్డి ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మానంద , కృష్ణ గౌడ్,డిపిఓ సుధాకర్ రెడ్డి లేబర్ శాఖ తిలక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18 న పింగిళి లో పి జి స్పాట్ అడ్మిషన్స్!




హనుమకొండ, నవంబర్ 15 (వృదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ ( స్వయం ప్రతిపత్తి ) కళాశాల (వడ్డేపల్లి, హనుమకొండ)లో దిగువ పేర్కొన్న పీజీ కోర్సులలో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నవి. ఉస్మానియా యూనివర్సిటీ వారిచే నిర్వహించబడిన సిపిజిఈటీ – 2025 పిజి ప్రవేశాల నిబంధనల ప్రకారం కన్వీనర్ అనుమతితో పీజీ స్పాట్ అడ్మిషన్స్ మంగళవారం రోజున ఈ కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించబడును. దరఖాస్తుదారులు సిపిజిఈటీ – 2025 లో అర్హత సాధించి ఉండవలెను లేదా డిగ్రీలో 50% మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండవలెను. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్పాట్ అడ్మిషన్ అభ్యర్థి కోర్స్ ఫీజు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది. ఈ ప్రవేశాల యొక్క తుది జాబితా సిపిజిఈటీ – 2025 కన్వీనర్ యొక్క తుది అనుమతికి లోబడి ఉంటుంది. కోర్సుల వివరాలు యం.ఏ ( తెలుగు ఇంగ్లీష్, హిస్టరీ %d% పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) యం కామ్ ( జనరల్ ), మాస్టర్ ఆఫ్ సైన్స్( జూలోజీ, బోటనీ కంప్యూటర్ సైన్స్, %d% మైక్రోబయాలజీ ). అడ్మిషన్ పొందగోరే విద్యార్థులు నిర్ణీత కోర్సు ఫీజు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు కాగలరు. మరిన్ని వివరాల కోసం 9849817848, 94908 61188 సంప్రదించండి.

# రాజీ మార్గమే రాజ మార్గం

–జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్




ప్రత్యేక లోక్ అదాలత్ లో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్

లక్షెటిపేట, నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): రాజీమార్గ్గమే రాజ మార్గమని, ఒక కేసులో రాజీ పడటం వల్ల ఇరువర్గాలు ఆ కేసులో గెలిచినట్లే అని జూనియర్ సివిల్ జడ్జి కాసమల సాయి కిరణ్ అన్నారు. శనివారం లక్షెట్టిపేట కోర్టు ఆవరణంలో జాతీయ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. సుమారు మూడు వందల పైగా రాజీ కేసులు పరిష్కరించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ... న్యాయస్థానంలో కేసుల కంటే రాజీ మార్గం తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పూర్తి అవుతుందన్నారు. క్షణికావేశంలో పెట్టుకున్న కేసులను పరిష్కరించుకోవడానికి రాజీమార్గమే ఉత్తమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాండ్ల సత్యనారాయణ, లోక్ అదాలత్ మెంబర్ కొమ్మిరెడ్డి సత్తన్న, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రదీప్, న్యాయవాదులు రాజేశ్వరరావు, గడిగొప్పుల కిరణ్, కారుకూరి సురేందర్, పద్మ, సత్య గౌడ్, శివశంకర్ పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి విరుద్ధంగా శ్రమశక్తి నీతి లేబర్ పాలసీ


- శ్రమశక్తి నీతి – 2025 " లేబర్ పాలసీ కార్మికులకు వ్యతిరేకమైనది
- శ్రమశక్తి నీతి – 2025 పై ఇండియన్ లేబర్ కాన్ఫిడరేషన్ లో చర్చించాలి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్,పి. పాండురంగా రెడ్డి



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ ,నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): శ్రమశక్తి నీతి – 2025 లేబర్ పాలసీ కార్మికులకు వ్యతిరేకంగా ఉందని, పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం దీనిని తీసుకొస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, పి. పాండురంగారెడ్డి లు కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. శనివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక భవన్ లో "శ్రమశక్తి నీతి – 2025" నూతన లేబర్ పాలసీ పైన నేయాఫ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ లో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను దొడ్డి దారిన అమలు చేసేందుకు శ్రమశక్తి నీతి – 2025 నూతన లేబర్ పాలసీని తీసుకొస్తుందని ఆరోపించారు. కరోనా సమయంలో 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, దేశవ్యాప్తంగా కార్మికల ఆందోళనలు పోరాటాలు సమ్మెతో అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం వెనుకకు తగ్గిందని చెప్పారు. మరోసారి లేబర్ కోడ్స్ ను దొడ్డి దారిన అమలు చేసేందుకే శ్రమశక్తి నీతి 2025 నూతన లేబర్ పాలసీని తీసుకొచ్చిందని విమర్శించారు. ఇది పూర్తిగా కార్మికులకు, రాజ్యాంగానికి పూర్తిగా విరుద్ధమన్నారు. కార్మికుల హక్కుల మీద కేంద్ర ప్రభుత్వం శ్రమ శక్తి నీతి లేబర్ పాలసీ పేరుతో తీవ్రంగా దాడి చేస్తుందని మండిపడ్డారు. కార్మికులకు అవగాహన కల్పించేందుకు సిఐటియు ఆధ్వర్యంలో సెమినార్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్మికులకు వ్యతిరేకమైన శ్రమశక్తి నీతి లేబర్ పాలసీని వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ను వెంటనే సమావేశపరిచి శ్రమశక్తి నీతి లేబర్ పాలసీ పైన చర్చించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సెమినార్ లో యూనియన్ జనరల్ సెక్రెటరీ మదన్ రెడ్డి నాయకులు మూర్తి, గణపతి, మహేష్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు సర్వీస్ రోడ్డు సమస్యను పరిష్కరించాలి

– నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ ,నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు ఎక్సిట్ నెంబర్ 2 వద్దగల సర్వీస్ రోడ్డు సమస్యను పరిష్కరించాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది నిరంతరం లక్షలాది మంది ఉద్యోగులు ప్రజలు ఈ రోడ్డుగుండా ప్రయాణిస్తారని అక్కడ సర్వీస్ రోడ్డు మరియు రైల్వేఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది ఈ మార్గంగుండా ప్రయాణించే సమయంలో రద్దీ ఎక్కువగా ఉన్నాఏదైన కారణంచేత వాహనాలు చెడిపోయిన పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి సర్వీస్ రోడ్డు పనులను పూర్తిచేయించాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది

# జామ మస్జిద్ కమిటీ అధ్యక్షునిగా మహమ్మద్ తాజోద్దీన్ ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 15(వృదయం ప్రతినిధి):మహదేవపూర్ జామ మస్జిద్ కమిటీ అధ్యక్షునిగా మహమ్మద్ తాజోద్దీన్ ఎన్నికయ్యారు మహదేవపూర్ మండల కేంద్రంలోని జామా మస్జిద్ లో శనివారం ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో జామా మస్జిద్ నూతన కమిటీని ముస్లిం సోదరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మొహమ్మద్ తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు యండి ముజాఫర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మీర్జా మినహాజ్ బెగ్, కోశాధికారి మజీద్, కార్యవర్గ సభ్యులు ఎండి ముతహర్ ఖాన్, ఎండి ఖమర్ పాషా, తౌసిఫ్ అహ్మద్, ముషీర్ రహ్మాన్, మీర్జా సజ్జాద్ బేగ్,ఎం డి నయామొద్దీన్, మహమ్మద్ గయాజ్, సయ్యద్ అన్వర్, సయ్యద్ సలీం, మహమ్మద్ హసీం, మహమ్మద్ గఫార్, ఇస్తియాక్, ఎండి అజ్మత్, సాజిద్ అలీ, ఎండి జుబేర్ ఖాన్ ఏం డి పర్వేజ్,సలహాదారులు గా ఎండి మహమూద్ ఖాన్, చాంద్ అహ్మద్ ఖాన్, రహమత్ ఖాన్, మొహమ్మద్ ఇర్షాద్, షాహిన్ ఉల్లా ఖాన్, మహబూబ్ అహ్మద్, మసూద్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ జామా మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# వృద్ధులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ,నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): వృద్ధులు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి యాదయ్య, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, అధికారులు, వృద్ధులతో కలిసి వాకథాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు తమ జీవితంలో ఎదురైన సవాళ్లను అధిగమించి ఎంతో అనుభవంతో తమ పిల్లలకు భవిష్యత్తు మార్గదర్శకాలను సూచిస్తారని తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, వయో వృద్ధుల హక్కులు, చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వృద్ధులు తమ యవ్వనంలో చేసిన అభివృద్ధి ఫలాలను మనం అనుభవిస్తున్నామని తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో మళ్లీ చెలరేగిన హింస..



గతేడాది బంగ్లాదేశ్‌లో హింస చెలరేగిన విషయం తెలిసిందే. దేశవ్యాప్త ఆందోళనలలు నిర్వహించిన అక్కడి యువత ప్రభుత్వాన్ని కూలదోశారు. దీంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందారు. అనంతరం ఆ దేశ ఆపద్ధర్మ నేతగా మహ్మద్ యూనస్ బాధ్యతలు తీసుకున్నారు. గతేడాది జరిగిన అల్లర్లలో అనేక మంది చనిపోవడానికి కారణమయ్యారని, మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకుగానూ మాజీ ప్రధాని షేక్ హసీనాపై నమోదైన కేసుల విషయంలో నవంబర్ 17న తీర్పు వెలువడనుంది. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్‌లో హింసాత్మక వాతావరణ నెలకొంది. గురువారం కూ*డా బంగ్లాలో అక్కడక్కడ హింస చెలరేగినట్లు తెలుస్తోంది. ట్రైబ్యునల్ తీర్పు సమయంలో పలు చోట్ల దాడులు జరుగుతుండటంతో.. గత పరిణామాలను దృష్టిపెట్టుకొన్న ప్రభుత్వం.. భద్రత కట్టుదిట్టం చేసింది. మరీ ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ చుట్టూ పటిష్ట భద్రతను ఏర్పాటు చేసింది. ట్రైబ్యునల్ తీర్పుకు నిరసనగా షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్.. లాక్‌డౌన్ ప్రకటించింది. దీంతో పాటు తీర్పు నేపథ్యంలో దాడులు జరుగుతున్నందున.. గురువారం పోలీసులు, బోర్డర్ గార్డ్ సెక్యూరిటీని భారీ స్థాయిలో మోహరించారు. రాజధాని ఢాకాలోకి ప్రవేశించే మార్గాల వద్ద పలు చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి.. ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, పాఠశాలలు, కాలేజీలు, రవాణాపై గురువారం (నవంబర్ 13) తీవ్రంగా ప్రభావం పడింది. ఢాకా సహా బంగ్లాదేశ్ మేజర్ సిటీల్లో పాఠశాల తరగతులు, పరీక్షలు ఆన్‌లైన్‌లోకి మారిపోయాయి. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేయడంతో రవాణాపై కూడా ప్రభావం పడింది.

## బిహార్ ఎన్నికల్లో చిరాగ్ సత్తా.. జనసేనతో పోల్చుతున్న నెటిజన్లు



న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి డబుల్ సెంచరీ చేసింది. 205 స్థానాల్లో లీడింగ్ దిశగా దూసుకెళ్తున్న కూటమిలో అభ్యర్థుల్లో ఇప్పటికే పలువురి విజయం ఖాయమైంది. ఈ ఎన్నికలు ఎన్డీయే కూటమి పట్టం కట్టడమే కాకుండా.. యువనేత రాజకీయ ఆవిర్భావానికి వేదికయ్యాయి. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ బిహార్ రాజకీయాల్లో తనదైన ముద్రవేశారు. తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ కు తగ్గ తనయుడని నిరూపించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమితో జతకట్టిన లోక్ జనశక్తి పార్టీ.. 29 స్థానాల్లో పోటీకి దిగగా.. 21 స్థానాల్లో ఆధిక్యంలోకి వచ్చారు. 72 శాతం స్ట్రైక్ రేటుతో విజయాన్ని నమోదు చేయనున్నారు. గతేడాది లోక్ సభ ఎన్నికల్లోనూ ఐదు స్థానాల్లో పోటీ చేయగా.. 5 స్థానాల్లోనూ విజయం సాధించారు. ఈ ఏడాది కూడా ఆయన విజయం పార్టీ అభ్యర్థులు విజయం దిశగా దూసుకెళ్తుండటంతో.. పార్టీ పలుకుబడి పెరిగింది. 2020 అసెంబ్లీ ఎన్నికల సమయంలో .. జేడీయూతో విభేధాల కారణంగా ఒంటరిగా పోటీకి దిగారు చిరాగ్. 137 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి.. ఒకే ఒక్క స్థానంలో గెలిచి ఘోర అవమానాల పాలయ్యారు. రామ్ విలాస్ పాశ్వాన్ వారసత్వాన్ని ముందుకు నడిపించే సత్తా ఆయనకు లేదని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయాన్ని వెల్లడించారు. ఆ తర్వాత 2021లో సొంత బాబాయ్ పశుపతి కుమార్ పారస్ పార్టీని చీల్చి.. రామ్ విలాస్ పాశ్వాన్ వారసత్వం కోసం పోటీ పడటంతో పరిస్థితి మరింత దిగజారింది. దెబ్బ మీద దెబ్బ పడినా కుంగిపోకుండా.. తనదైన వాక్చాతుర్యంతో పుంజుకున్నారు. దళిత సమస్యలపై పోరాడి.. 2024 లోక్ సభ ఎన్నికల్లో 100 శాతం విజయం సాధించారు.

## ఎన్నికల్లో సత్తా చాటిన జానపద గాయని



పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి మ్యాజిక్ ఫిగర్ ను దాటింది. శుక్రవారం సాయంత్రం 5.30 గంటల వరకు వెల్లడైన ఫలితాల్లో ఎన్డీయే కూటమి 126 స్థానాల్లో విజయం సాధించగా.. మరో 77 స్థానాల్లో లీడింగ్‌లో కొనసాగుతోంది. ప్రతిపక్షమైన మహాగర్ బంధన్ 24 స్థానాల్లో గెలవగా.. 9 స్థానాల్లో లీడింగ్‌లో ఉంది. ఈసారి బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున అలీనగర్ స్థానం నుంచి పోటీ చేసిన పాతికేళ్ల జానపద సింగర్ మైథిలి ఠాకూర్ ఘన విజయం సాధించింది. సమీప ఆర్జేడీ అభ్యర్థి 63 ఏళ్ల బినోద్ మిశ్రాపై 12 వేల పైచిలుకు మెజార్టీతో మైథిలి విజయం సాధించినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించిన మైథిలి.. బిహార్ లోనే యంగెస్ట్ ఎమ్మెల్యేగా నిలించింది. అంతేకాదు ఇప్పుడు దేశంలోనే అతిపిన్న వయసులో ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డును తన సొంతం చేసుకుంది. గతంలో ఈ రికార్డు మైనంపల్లి రోహిత్ పేరుపై ఉంది. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన మెదక్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. అప్పటికి మైనంపల్లి రోహిత్ వయసు 26 సంవత్సరాలు. అలీనగర్ నియోజకవర్గం నుంచి ప్రచారం చేస్తున్న సమయంలో.. తనను ఎన్నికల్లో గెలిపిస్తే.. అలీనగర్ పేరును సీతానగర్ గా మారుస్తానని హామీ ఇచ్చారు.

## సుపరిపాలన, అభివృద్ధి గెలిచింది



న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి భారీ మెజార్టీ రావడంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. బిహార్ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని ట్వీట్‌లో పేర్కొన్నారు. సుపరిపాలన, అభివృద్ధి, ప్రజానుకూల స్ఫూర్తి, సామాజిక న్యాయం గెలిచాయన్నారు. 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకు చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పు ప్రజలకు మరింత సేవ చేయడానికి, బిహార్ ను మరింత అభివృద్ధి చేయడానికి కొత్త బలాన్నిస్తుందని ట్వీట్ లో పేర్కొన్నారు. రాబోయే కాలంలో బిహార్ పురోగతి, మౌలిక సదుపాయాలు అందించేందుకు, అక్కడి సంస్కృతిని కాపాడేందుకు మరింత కృషి చేస్తామన్నారు. రాష్ట్ర యువశక్తి, నారీశక్తికి జీవితం సమృద్ధిగా గడిపేందుకు కావలసిన అవకాశాలను సృష్టిస్తామన్నారు. ఎన్టీయే ట్రాక్ రికార్డ్, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలన్న దార్శనికత ఆధారంగా ప్రజలు తమకు ఓటు వేశారని ప్రధాని తెలిపారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన సీఎం నితీష్ కుమార్, ఎన్డీయే కూటమి సభ్యులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీలను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు.

## హెచ్-1బీ వీసాలపై ట్రంప్‌కు వ్యతిరేకంగా రిపబ్లికన్లు



అమెరికాలో హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌పై అధికార రిపబ్లికన్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వీసాలు దేశానికి అవసరమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొన్ని రోజుల క్రితం సమర్థించగా, ఇప్పుడు పలువురు కీలక రిపబ్లికన్ నేతలు మాత్రం దీన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిణామం భారతీయ నిపుణులలో ఆందోళన కలిగిస్తోంది.రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యురాలు మార్జోరీ టేలర్ గ్రీన్ ఈ విషయంలో దూకుడుగా ఉన్నారు. వైద్య రంగం మినహా అన్ని రంగాల్లో హెచ్-1బీ వీసాలను నిషేధించాలని కోరుతూ తాను ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. ప్రస్తుతం ఏటా 85,000గా ఉన్న వీసాల సంఖ్యను కేవలం 10,000కు తగ్గించాలని, వీసాలపై వచ్చిన వారు శాశ్వతంగా ఇక్కడే ఉండిపోకుండా తిరిగి సొంత దేశాలకు వెళ్లిపోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. మరో రిపబ్లికన్ సభ్యుడు ఆండీ ఓగ్లెస్ కూడా ఈ డిమాండ్‌కు మద్దతు తెలిపారు.అయితే, ఇటీవలే ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ దేశానికి ప్రతిభావంతులను తీసుకురావాల్సిన అవసరం ఉందని హెచ్-1బీ వీసాలను సమర్థించారు. ఈ నేపథ్యంలో వైట్‌హౌస్ స్పందిస్తూ వీసా వ్యవస్థలో దుర్వినియోగాన్ని అరికట్టేందుకే కట్టుబడి ఉన్నామని, ప్రోగ్రామ్‌ను పూర్తిగా రద్దు చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది.మరోవైపు హెచ్-1బీ వీసాలను రద్దు చేస్తే అమెరికా ఆర్థిక వ్యవస్థకే తీవ్ర నష్టమని ప్రముఖ పరిశోధకులు, న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మాన్‌హట్టన్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం ప్రకారం, హెచ్-1బీ వీసాదారులు దేశ జీడీపీకి గణనీయంగా దోహదపడుతున్నారు. ముఖ్యంగా భారతీయ వలసదారులు ఆర్థికంగా అత్యంత ప్రయోజనకరమైన సమూహమని ఈ నివేదిక పేర్కొంది. 2024లో మంజూరైన మొత్తం హెచ్-1బీ వీసాలలో 70 శాతానికి పైగా భారతీయులే పొందడం గమనార్హం.

## తప్పయిపోయింది క్షమించండి.. నష్టపరిహారం చెల్లించలేం

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన మీడియా సంస్థల్లో ఒకటిగా పేరుగాంచిన బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ).. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.ట్రంప్ ప్రసంగానికి సంబంధించిన వీడియో క్లిప్‌ను తప్పుదోవ పట్టించే విధంగా ఎడిట్ చేసినందుకు బీబీసీ మరోసారి ట్రంప్‌నకు క్షమాపణ చెప్పింది. కానీ ట్రంప్ తరపు న్యాయవాదులు డిమాండ్ చేసిన 1 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.8,300 కోట్లు) భారీ పరిహారాన్ని చెల్లించడానికి మాత్రం నిరాకరించింది. ట్రంప్ తరపు న్యాయవాదులు ఇటీవల బీబీసీకి లేఖ రాస్తూ.. ఆ వివాదాస్పద డాక్యుమెంటరీని ఉపసంహరించుకోవడంతో పాటు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ క్లయింట్‌కు జరిగిన నష్టానికి బిలియన్ డాలర్ల పరువు నష్టం దావాను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో బీబీసీ సంస్థ వెనక్కి తగ్గింది. వివాదం 2021 జనవరి 6వ తేదీన ట్రంప్ చేసిన ప్రసంగానికి సంబంధించినది. ఈ ప్రసంగాన్ని బీబీసీ తన పనోరమా కరెంట్ అఫైర్స్ సిరీస్‌లో ప్రసారం చేసింది.

అయితే అందులో ట్రంప్ ఆందోళనకారులను శాంతియుతంగా పోరాడాలని చెప్పినప్పటికీ.. ''క్యాపిటల్ హిల్‌కు వెళ్తున్నాం. మీతోపాటు నేనూ అక్కడికి వస్తున్నా. మనం పోరాడదాం. ఘోరంగా పోరాడదాం'' అని చెప్పినట్లుగా బీబీసీ చూపించింది. దీంతో ట్రంప్ బీబీసీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవలే బిలియన్ డాలర్ల నష్టపరిహారం చెల్లించాలంటూ లేఖ రాశారు. అలాగే సదరు డాక్యుమెంటరీని పూర్తిగా ఉపసంహరించుకోవాలని చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే బీబీసీ చైర్మన్ సమీర్ షా స్వయంగా వైట్‌హౌస్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేసిన అంశంలో తమ సంస్థతో పాటు తాను కూడా క్షమాపణలు చెబుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. తాము ఎడిట్ చేసిన ట్రంప్ ప్రసంగం తప్పుదోవ పట్టించే రీతిలో ఉన్నట్లు అంగీకరించారు. అంతేకాక ఈ వివాదాస్పద డాక్యుమెంటరీని భవిష్యత్తులో మళ్లీ తమ ప్లాట్‌ఫామ్‌లలో ప్రసారం చేసే ప్రణాళిక లేదని బీబీసీ స్పష్టం చేసింది. అయితే తమ ప్రోగ్రామ్‌తో ట్రంప్ పేరు ప్రఖ్యాతలకు నష్టం కలిగేలా ప్రవర్తించలేదని బీబీసీ పేర్కొంది. అలాగే ట్రంప్ దాఖలు చేసిన భారీ నష్టపరిహారం దావాను తోసిపుచ్చింది.

## రాజకీయ వ్యూహకర్తగా సక్సెస్..

పాట్నా: అందరి రోగాలను నయం చేసే డాక్టర్.. తన రోగానికి తాను వైద్యం చేసుకోలేడన్న చందంగా తయారైంది రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పరిస్థితి. రెండు దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా పలు రాజకీయ పార్టీలకు వ్యూహకర్తగా పనిచేసి వారి విజయాల్లో కీలక పాత్ర పోషించారు. 2019 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి మూలస్తంభంగా నిలిచారు. బిహార్ లోని ప్రముఖ కాలేజీలో సైన్స్ స్ట్రీమ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రశాంత్ కిషోర్.. 2005 నుంచి 2011 వరకూ ఐక్యరాజ్యసమితిలో పబ్లిక్ హెల్త్ ఎక్స్ పర్ట్ గా పనిచేశారు. ఆ తర్వాత రాజకీయ వ్యూహకర్తగా మారి.. తొలి ప్రచారం ప్రధాని నరేంద్రమోదీకే చేశారు. ప్రస్తుత ప్రధాని అయిన నరేంద్రమోదీకి గుజరాత్ లో 3వ సారి ముఖ్యమంత్రి పదవిని దక్కించుకునేందుకు రాజకీయ వ్యూహాలను రచించారు. 2014 లోక్ సభ ఎన్నికల్లో నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ సంపూర్ణ మెజారిటీని కైవసం చేసుకోవడంలో సిటిజెన్స్ ఫర్ అకౌంటబుల్ గవర్నెన్స్ అనే ఎన్నికల ప్రచారాన్ని పరిచయం చేశారు. 2011లోనే ఈ చీ+ సంస్థను స్థాపించగా.. 2014లో అది ప్రజల్లో గుర్తింపు పొందింది. చాయ్ పే చర్చ, 3డీ ర్యాలీ వంటి ఇన్నోవేటివ్ క్యాంపెయిన్స్ రన్ చేసి.. బీజేపీ విజయానికి రాజమార్గాన్ని వేశారనడంలో అతిశయోక్తి లేదు. ఆ తర్వాత 2015లో బిహార్ లో జీణ*ి౦=జీణ విజయానికి పనిచేశారు. 2017లో పంజాబ్ లో కాంగ్రెస్, 2019లో ఏపీలో వైసీపీ, 2020లో వెస్ట్ బెంగాల్ లో మమతా బెనర్జీలకు రాజకీయ వ్యూహకర్తగా పనిచేసి, పలు క్యాంపెయిన్లు రన్ చేసి.. వారికి విజయాలను అందించారు. కానీ.. జేడీయూలో వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న ప్రశాంత్ కిశోర్.. నితీష్ పై విమర్శలు చేసి 2022లో ఆ పార్టీలో బహిష్కరణకు గురయ్యారు. అప్పుడే ఆయన జన్ సురాజ్ పార్టీని స్థాపించారు. పార్టీని స్థాపించినప్పటి నుంచి బిహార్ లో ప్రజల మధ్యే ఉన్నారు ప్రశాంత్ కిశోర్. బిహార్ బద్లావ్ పేరుతో వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. బిహార్ రాజకీయ ముఖ చిత్రాన్ని, చరిత్రను మార్చేది తామేనని ప్రగల్బాలు పలికారు. రాజకీయ నేపథ్యం, ఎలాంటి క్రిమినల్ హిస్టరీ లేని వారిని ఎన్నికల్లో పరిచయం చేశారు. అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసి.. ఆ ఆదాయాన్ని రాష్ట్రం డెవలప్మెంట్ కోసం ఖర్చు చేస్తానని చెప్పారు. కానీ.. తన స్పీచ్ తో ఓటర్లను ఆకట్టుకోవడంలో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యారు.

## ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర రోడ్డు ప్రమాదం

భోపాల్: మధ్యప్రదేశ్ రాష్ట్రం రత్లాం సమీపంలోని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే పై శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్న కారు నియంత్రణ కోల్పోయి బ్రిడ్జి పైనుంచి కిందికి పడిపోయింది. ఈ భయానక ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారుల సమాచారం. ఢిల్లీ నుంచి గుజరాత్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఓవర్‌స్పీడ్ కారణంగా కారు రహదారి మధ్యలో ఉన్న గుంతను ఢీకొని అదుపుతప్పి లోయలో బలంగా పడినట్లు ప్రాథమిక సమాచారం. ఢీకొన్న ప్రభావం కారణంగా వాహనం పూర్తిగా దెబ్బతిన్నది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను బయటకు తీసి సమీప ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అంతేగాక, ప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కారు అదుపుతప్పిన విధానం, పడిపోయిన తీరు భయానకంగా ఉండటంతో వీడియోలు విస్తృతంగా వైరల్‌గా అయ్యాయి. కారు నెంబర్ %వీ3 జు*% 1388 గా పోలీసులు గుర్తించారు. బాధితులు అహ్మదాబాద్, ముంబై నివాసితులుగా పోలీసులు గుర్తించారు. వారిలో గులాం రసూల్ (70), ఖలీస్ చౌదరి, అబ్దుల్ గులాం చౌదరి, డానిష్ చౌదరి (15), దుర్గేష్ ప్రసాద్ (35) గా గుర్తించారు. ధ్వంసమైన కారు నుంచి మృతదేహాలను వెలికితీయడంలో స్థానికులు పోలీసులకు సహాయం చేశారు. మృతదేహాలను రత్లాంలోని డాక్టర్ లక్ష్మీ నారాయణ్ పాండే ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుమార్టం నిర్వహించారు.

## జమ్మూకశ్మీర్ లో కలకలం.. పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు !



కశ్మీర్: భారతదేశంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. మొన్న ఢిల్లీలో బాంబు బ్లాస్ట్ అయిన తర్వాత, భయం గుప్పిట్లో ప్రజలు బతుకుతున్నారు. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న పోలీసులు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నారు. అయితే ఇలాంటి నేపథ్యంలో జమ్మూకశ్మీర్ లో అర్ధరాత్రి పేలుడు కలకలం రేపింది. మొన్న ఢిల్లీలో బాంబు పేలుడు సంఘటన మరువక ముందే ఇప్పుడు జమ్మూకశ్మీర్ లో పేలుడు సంభవించింది. శ్రీనగర్ లోని నౌగామ్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే సీజ్ చేసిన అమ్మోనియం నైట్రేట్ బ్లాస్ట్ అయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇక పేలుడు దాటికి పలు వాహనాలు కూడా ధ్వంసం అయినట్లు వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ సంఘటనలో దాదాపు 8 మందికి తీవ్ర గాయాలు అయ్యాయని అంటున్నారు. ఇటీవల యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ లో ఈ స్టేషన్ కీలకంగా వ్యవహరించింది. కాగా ఇది ఉగ్రదాడి కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని అక్కడి పోలీసులు పేర్కొన్నారు. ఇక ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ వల్ల నష్టపోయాం.. లేకుంటే బీహార్‌లో 15 సీట్లు గెలిచేవాళ్ళం



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ ఊహించిందే జరిగింది. సర్వేలు అలాగే ఎగ్జిట్ ఫలితాలు కంటే ఎక్కువగానే ఎన్డీఏ కూటమి సీట్లను సాధించింది. 243 అసెంబ్లీ స్థానాలకు గాను 200 పైగా దక్కించుకొని చరిత్ర సృష్టించింది ఎన్డీఏ. అయితే ప్రతిసారి తెలంగాణ రాష్ట్రంలో ఏడు సీట్లు సాధించే ఎంఐఎం పార్టీ బీహార్ లో తన జోరు కొనసాగించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా ఐదు స్థానాలు దక్కించుకుంది ఎంఐఎం పార్టీ. జోకిహాట్, బహదుర్గంజ్, కొచ్చధామన్ , అమౌర్, బైసి స్థానాల్లో అసదుద్దీన్ ఓవైసీ పార్టీ విజయం సాధించింది. అభ్యర్థులందరికీ 20 వేలకు పైగా మెజారిటీ వచ్చింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీకి నాలుగు స్థానాలు దక్కగా ఈ సారి 29 స్థానాల్లో పోటీ చేసిన ఎంఐఎం పార్టీ ఐదు స్థానాలు దక్కించుకుంది. అయితే ఈ విజయంపై తాజాగా అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కారణంగా తాము నష్టపోయామని వెల్లడించారు. ముస్లిం ఓట్లను కాంగ్రెస్ పార్టీ చీల్చిందని పేర్కొన్నారు. లేకపోతే బీహార్ లో 15 సీట్లు సాధించే వాళ్ళమని ధీమా వ్యక్తం చేశారు ఓవైసీ.

## తొలి ఆరోగ్యహిత పర్యావరణ ప్రణాళిక

ప్రజల ఆరోగ్య సంరక్షణపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తూ పప్రథమంగా ఆరోగ్య హిత పర్యావరణ కార్యాచరణ ప్రణాళికను బ్రెజిల్ ప్రతిపాదించింది. పర్యావరణ పరిరక్షణ కోసం బ్రెజిల్‌లోని బెలెమ్‌లో జరుగుతున్న భాగస్వామ్య పక్షాల సదస్సు (కాప్ 30)లో ఈ మేరకు ప్రత్యేక నివేదికను ఆతిథ్యం దేశం సమర్పించింది. వాతావరణ మార్పుల వల్ల తలెత్తే ప్రభావాలకు వ్యతిరేకంగా ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలను బలోపేతం చేయడానికి నిర్దిష్ట చర్యలను బ్రెజిల్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆ ప్రణాళికలో ప్రతిపాదించింది. ముఖ్యంగా ఇటువంటి దాడులకు గురయ్యే తరగతులపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని ఉద్ఘాటించింది. వాతావరణం, ఆరోగ్య డేటాను పర్యవేక్షించడం, విపత్తులు ఎదురైనా వాటిని తట్టుకునేలా ఆర్యోగ రంగంలో మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం, దుర్బలమైన కమ్యూనిటీల పట్ల సంరక్షణ కొనసాగించడం ఈ మూడు అంశాలవారీగా ప్రణాళిక అమలు చేయాల్సి వుంటుందని ప్రతిపాదించింది. బ్రిటన్, ఈజిప్ట్, అజర్‌బైజాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లతో సహా పలు దేశాలతో కలిసి బ్రెజిల్ ఈ ప్రణాళికను రూపొందించిందని బ్రెజిల్ ఆరోగ్య మంత్రి అలెగ్జాండర్ పదిల్లా చెప్పారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు చేపట్టే ఈ ప్రణాళిక చాలా దేశాలకు తక్షణ మనుగడకు సంబంధించిన అంశమని మంత్రి కాప్ సదస్సులో స్పష్టం చేశారు.

## ఒక్కొక్కరి అకౌంట్లోకి రూ. 2 వేలు.. కేంద్రం కీలక ప్రకటన



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ అందింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పీఎం కిసాన్ నిధుల విడుదలకు తేదీ ఖరారు చేసింది. 2025, నవంబర్ 19న ప్రధాని నరేంద్ర మోదీ 21 విడత కింద.. ఈ డబ్బుల్ని విడుదల చేయనున్నారు. లబ్ధిదారులైన ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేల చొప్పున పడనున్నాయి. మొత్తం 9 కోట్ల మందికిపైగా లబ్ధిదారులు ఉన్నట్లు ప్రకటించింది. వాస్తవానికి ఈ డబ్బులు దీపావళి పండగ సమయంలోనే వస్తాయని అంతా భావించారు. దీపావళి పండక్కి ముందే రైతులకు కేంద్రం శుభవార్త అందిస్తుందని పలు ఆంగ్ల మీడియాల్లోనూ కథనాలు కూడా వచ్చాయి. కానీ అది జరగలేదు. మరింత ఆలస్యమైంది. ఎట్టకేలకు ఇప్పుడు తేదీ ఖరారు కావడంతో రైతులకు తీపికబురు అందిందని చెప్పొచ్చు. ఈ పథకం కింద డబ్బులు పొందాలంటే కచ్చితంగా లబ్ధిదారులు.. ఇ- కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. కేవైసీ పూర్తి చేసిన రైతులకు మాత్రమే డబ్బులు వస్తాయన్న మాట. లేకపోతే దాదాపుగా డబ్బులు పడవనే తెలుసుకోవాలి. ఇ- కేవైసీ పూర్తి చేసేందుకు చాలానే ఆప్షన్లు ఉంటాయి. కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా అయితే.. బయోమెట్రిక్ ఆధారిత కేవైసీ చేసుకోవచ్చు. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్‌లో.. ఓటీపీ ద్వారా కేవైసీ చేయొచ్చు. ఇక పీఎం కిసాన్ యాప్‌లో.. ఫేస్ అథెంటికేషన్ ద్వారా కేవైసీ పూర్తి చేయొచ్చు.

### బిహార్ ఫలితాన్ని గౌరవిస్తున్నాం.. మా పోరాటం ఆగదు

న్యూఢిల్లీ: బిహార్ ఎన్నికల్లో విపక్ష కూటమి ఘోరపరాజయంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఫలితాన్ని స్వీకరించిన ఆయన.. ప్రజాస్వామ్యం కోసం తమ పోరాటం మాత్రం కొనసాగుతూనే ఉంటుందన్నారు. 'బిహార్ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం. అయితే రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే శక్తులపై మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఈ ఫలితాన్ని లోతుగా పరిశీలించి, ఇలా ఎందుకు జరిగిందో తెలియజేస్తాం. మా కూటమికి ఓటేసిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. కాంగ్రెస్ కార్యకర్తలు డీలా పడాల్సిన అవసరం లేదు. మీరే మా గౌరవం, విజయం. మీ కష్టమే మా బలం. ప్రజలకు అవగాహన కల్పించడంలో ఏమాత్రం వెనక్కు తగ్గం. ప్రజల మధ్యనే ఉంటూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటాన్ని కొనసాగిస్తాం. ఇది సుదీర్ఘ పోరాటం.. పూర్తి పట్టుదల, ధైర్యం. నిజాయితీతో పోరాడతాం' అని ఖర్గే పేర్కొన్నారు.

## సంపాదకీయం


### బీహార్ ఎన్‌డిఎకే పట్టం!

బిహార్ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలపై ముఖ్య ప్రభావం చూపనున్నాయి. ఎన్డీయే స్పష్టమైన విజయంతో కూటమికి మరింత బలం చేకూరింది. జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపే సుదీర్ఘ రాజకీయ వారసత్వం గల ఈ రాష్ట్రంలో, 243 స్థానాల కోసం ఎన్నికలు జరిగాయి. నితీశ్ కుమార్ నాయకత్వంలో అభివృద్ధి, యువత, మహిళల ఓటర్ల మద్దతుతో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. ఎన్నడూ లేని విధంగా ఎన్డీయే కూటమి డబుల్ సెంచరీ సాధించడం అద్భుతమైన విషయం. బిహార్ ఎన్నికల్లో ఇంతటి విజయం సర్వేలతో సహా ఎవరూ ఊహించలేదు. ఎన్ని ఆరోపణలు వెల్లువెత్తినా ఓటర్లు అత్యధికంగా ఎన్డీయే వైపు మొగ్గు చూపడం విశేషం. భారతదేశంలోని అత్యంత రాజకీయ ప్రాధాన్యత కలిగిన రాష్ట్రాల్లో బిహార్ మీద అందరి దృష్టి నిలిచింది. జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపే సుదీర్ఘ రాజకీయ వారసత్వం గల ఈ రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. సుమారు 69 పార్టీలు పోటీచేసిన ఈ ఎన్నిక, దేశంలో అత్యంత పోటీతత్వంగా కూడినట్లుగా నిలిచింది. మహాగఠ్‌బంధన్ ప్రజా సంక్షేమాన్ని తన ఎజెండాలో ప్రధానంగా ఉంచినప్పటికీ, ఓటర్లకు అభివృద్ధి – ఆధారిత విధానం ఎక్కువ ఆకర్ష ణీయంగా ఉండిందని. ఫలితాలు సూచిస్తున్నాయి, భవి ష్యత్తులో బిహార్ 'అభివృద్ధి-కేంద్రీకృత' పాలన వైపుగా కొనసాగుతుంది. పైగా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా అభివృద్ధి కేంద్రిక వ్యూహాలు మరింత ప్రాధాన్యం పొందవచ్చు. ఏ రకంగా చూసినా ఇది ఎన్డీయే కూటమికి అపూర్వ విజయం అనే చెప్పాలి. ప్రశాంత్ కిశోర్ ప్రారంభించిన జన సురాజ్ ఉద్యమం కొత్త రాజకీయ వేదికగా నిలిచింది. అభివృద్ధి ఆధారిత ప్రజాధారిత పాలనకు ప్రతిపాదించిన ప్రయత్నాలు, ఎక్కువ సీట్లు దక్కకపోయినా ఓట్లను చీల్చడంలో ప్రభావం చూపాయి. ఇక అలాగే ఓటర్ జాబితా సవరించిన తర్వాత కొత్త ఓటర్లు, యువ ఓటర్లు, వలస తిరిగి వచ్చిన ఓటర్లు ఎక్కువగా పాల్గొన్నారు. ఈ కారణంగా 64.66% పోలింగ్ నమోదైంది. ఇది రాష్ట్రంలో అత్యధికం. ఎన్డీయే మేనిఫెస్టో ప్రధాన దృష్టి అభివృద్ధి, పరిశ్రమలు, టెక్నాలజీ ఆధారిత పాలన, ఉద్యోగాలు 1 కోటి ప్రభుత్వ ఉద్యోగాల హామీస్కిల్ డెవలప్‌మెంట్, మెగా స్కిల్ సెంటర్లు, యువతకు నైపుణ్యవంతులుగా తయారు చేయడం మహిళా సాధికారత, లఖపతి దీదీలు, మిషన్ క్రోర్‌పతి పథకాలు, రైతులు, వ్యవసాయ ఎగుమతుల పెంపు, పెట్టు బడుల ద్వారా మద్దతు ఆరోగ్యం, హాస్పిటల్స్, మౌలిక సదుపాయాలు, అవినీతి వ్యతిరేక విధానం, అభివృద్ధి ఆధారిత పారదర్శక పాలన పెట్టుబడులు, టెక్నాలజీ, ?50 లక్షల కోట్ల పెట్టుబడులు, పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నారు.

మహాగఠ్‌బంధన్ మేనిఫెస్టో ప్రధానంగా ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, ఉద్యోగాలపైనే ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం హామీ స్కిల్ డెవలప్‌మెంట్ విద్యా ర్థులకు ఉచిత సేవలు, కళాశాలలు మహిళా సాధికారత, మై-బెహిన్ యోజన, MAI-BETI పథకాలు రైతుల కోసం పంట మద్ధతు ధర హామీ, అన్ని పంటలకు?25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా, ఓపీఎస్ పునరుద్ధరణ, ఉచిత విద్యుత్, పెన్షన్లు అవినీతి వ్యతిరేక విధానం జీరో టాలరెన్స్ పెట్టుబడులు అండ్ టెక్నాలజీ, ప్రభుత్వ వ్యయ ఆధారిత సంక్షేమం, హౌసింగ్, రోడ్లు, సామాజిక సేవలు రెండు మేనిఫెస్టోలు ఉద్యోగాలు మహిళా సాధికారతపై దృష్టి పెట్టినా, ఆ రాష్ట్ర ఓటర్లు ఈ సారి అభివృద్ధి ఆధారిత విధానానికి ప్రాధాన్యం ఇచ్చారు. మహాగఠ్‌బంధన్‌లో కాంగ్రెస్ ఎక్కువ సీట్లు పొందడం వల్ల, ఫలితంగా MGB మొత్తం గెలుపు సాధించలేకపోయింది. కాంగ్రెస్ ఎక్కువ సీట్లు తీసుకోవడం వల్ల ఇతర కూటమి పార్టీల ప్రధానంగా ఆర్జేడీ కోసం సీట్లు తగ్గిపోయాయి. ఈ అసమతుల్యత కారణంగా, MGB ను విజయవంతం చేయడానికి అవసరమైన నెంబర్ చేరలేక, కూటమి పరాజయం ఎదుర్కొంది. నితీశ్ కుమార్ పాత్ర బిహార్ రాజకీయాల్లో కేవలం కుటుంబం- కుల ఆధారిత నాయకత్వంగా కాకుండా, సమగ్ర సామాజిక రాజకీయాలను ప్రతిబింబిస్తుంది. కులాన్ని ప్రధాన అంశంగా కాకుండా, మహిళల, యువత ఓట్లు ఆకర్షించారు. ఈ మూడు వర్గాలను సమన్వయంగా ప్రభావవంతంగా ఆకర్షించడంలో అతను విజయవంత మవడం వల్ల, అతని రాజకీయ శక్తి మరింత బలపడింది. బిహార్ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలపై ముఖ్య ప్రభావం చూపాయి. ఎన్డీయే స్పష్టమైన విజయంతో కేంద్రానికి బలం చేకూరింది. నితీశ్ కుమార్ నాయకత్వంలో అభివృద్ధి, యువత, మహిళల ఓటర్ల మద్దతుతో ఎన్డీయే- బీజేపీ కూటమి విజయం సాధించింది. మహాగఠ్‌బంధన్ ప్రజా సంక్షేమాన్ని ప్రధానంగా ఉంచినప్పటికీ, ఓటర్లకు అభివృద్ధి-ఆధారిత విధానం ఎక్కువ ఆకర్ష ణీయంగా ఉండిందని ఫలితాలు సూచిస్తున్నాయి. భవిష్యత్తులో బిహార్ 'అభివృద్ధి-కేంద్రీకృత' పాలన వైపుగా కొనసాగుతుంది. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా అభివృద్ధి కేంద్రిత వ్యూహాలు మరింత ప్రాధాన్యం పొందవచ్చు. 2025 బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన విజయం సాధించింది. గ్రామీణ పట్టణ ప్రాంతాల మద్దతు, యువత మహిళల ఓటు ఎన్డీయే విజయానికి కీలకంగా నిలిచాయి. రాబోయే ఐదేళ్లలో బిహార్ 'అభివృద్ధి-కేంద్రీకృత' పాలనవైపు వెళ్లనున్నట్లు సూచిస్తోంది. అత్యధిక ఓటింగ్ ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనం కాదు. డబుల్ ఇంజన్ సర్కార్ బిహార్ రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేసి, యువతకు ఉపాధి భరోసా ఇవ్వడం, వలసలను అరి కట్టడం, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, సర్వతోముఖ అభివృద్ధి సాధించాలి.

# మీడియా స్వేచ్ఛ ఎండమావేనా!

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 16 వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబర్ 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. భారత దేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిల్కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదురయ్యే సవాళ్లు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఇక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికలు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పురాకపోవడం విచారకరం. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్ధం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే, కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా. పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన




మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నిచడం కొనసాగు తున్నది. లొంగని వాటి ఆర్ధిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగిపోయింది. ఒకరి ప్రయోజ నాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డు పెట్టుకొని లాభాలు సంపాదిం చటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించ టంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్ధమే పరమార్ధంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్ను అమలు జరుపుతున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాకపోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపివేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డుకోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్దం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పధకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్సు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన,


రామ కిష్టయ్య సంగన భట్ల...

జవాబుదారీ తనంతో కూడిన దిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటం దాని లక్ష్యం. లక్ష్య సాధనకు ప్రెస్ కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలని ఆశిద్దాం.


# విభేదించినపుడు 'సహనం' యుక్తం


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

సహృదయుల్లో కనిపించే ప్రధాన సుగుణాల్లో సహనశీలత ఒకటి. అహింసకు ప్రతిరూపం సహన గుణమే. ఇతరుల సంస్కృతి, వారసత్వం, జీవనసరళి, వైవిధ్యత, ఆచారవ్యవహారాలు, భావప్రకటన స్వేచ్ఛలను గౌరవించడం, విభేధాలను సానుకూలతతో అంగీకరించడం, ప్రశంసించడం మన నిత్య జీవన విధానం కావాలి. విభేధాల్లో సహితం సామరస్యత ప్రదర్శించడమే అసలైన సహనశీలతగా అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా అనేక వైవిధ్యభరిత ఆచారవ్యవహారాలు, సంస్కృతులు, భాషలు, పద్దతులు, జాతులు, కళలు ఉన్నాయి. ఈ వైవిధ్యతలే మానవ జాతి ఎదుగుదలకు, అద్భుత ఆనందమయ అనుభవాలకు పునాదులు అవుతున్నాయి. భిన్నత్వంలో ఏకత్వ సాధన ద్వారా పరస్పర గౌరవం, సమాజాభివృద్ధి జరుగుతున్నాయి. ఇతరులు పాటించే ఆచారాలను, మత విశ్వాసాలను, కుల వారసత్వాలను గౌరవిస్తూ, సమన్వయ భావనలతో ముందుకు సాగడానికి సహనం అనే అద్భుత గుణం ఉపయుక్తం అవుతుంది. సహనశీల గుణం ద్వారా ఇతరుల మానవ హక్కులు, మౌళిక స్వేచ్ఛ పరిరక్షించబడతాయి. విశ్వ మానవాళి జీవన సరళి సహజంగానే వైవిధ్యభరితం, విలక్షణం. అయినప్పటికీ వారిని శాంతి సామరస్యాలతో కట్టి ఉంచేది దారమే సహన గుణ సంపద అని గమనించాలి. మానవ సమాజ ఏకీకరణకు, ప్రశాంత జీవన విధానాలు కొనసాగడానికి సహనం అనే గుణం ప్రధానమైనదని అంగీకరించిన ఐరాస 1995 ఏడాదిని "అంతర్జాతీయ సహన సంవత్సరం(ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ టాలరెన్స్)"గా పాటించడం, దానికి కొనసాగింపుగా 1996 నుంచి ప్రతి ఏట 16 నవంబర్ రోజున "అంతర్జాతీయ సహన దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ టాలరెన్స్)"గా పాటించడం ఆనవాయితీగా మారింది. సహన భావన మన సంస్కృతి, వారసత్వం, ఆచారాల్లో దాగి ఉంది. అంతర్జాతీయ సహన దినం వేదికగా సహనశీలత ప్రాధాన్యాన్ని వివరించడం, అహింసాయుత ఆలోచనలను తట్టిలేపడం, ఓపికను ప్రదర్శించడం, సామాజిక సామరస్యతను పాటించడం, ఇతరుల అభిప్రాయాలు/జీవన విధానాలను గౌరవించడం, ప్రపంచ మానవాళిలో సోదర భావాన్ని జాగృత పరచడం, మానవ హక్కులను పరిరక్షించడం, సహనశీలత కేంద్రంగా చర్చలు/విద్యార్థులకు పోటీలు/సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం లాంటి పలు ఆలోచనలను కార్యరూపంలోకి తేవచ్చు. నేటి ప్రపంచంలో ఏ మూలన చూసిన అశాంతి, సంఘర్షనలు, తీవ్రవాద ధోరిణులు, ఉగ్రవాద రక్తపాతాలు, మత ఘర్షనల మంటలు, కులాల కుమ్ములాటలు, మానవ హక్కుల హననాలు, యుద్ధాలు, సంస్కృతిక విభేదాలు, వేర్పాటువాద హింసలు, ప్రాంతీయ తత్వాలు కొనసాగుతూనే ఉన్నాయి. అసహనం రెక్కలు విచ్చుకొని పేట్రేగిపోతున్నది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ మానవాళి శాంతి, సమన్వయం, సౌభ్రాతృత్వ బాటలో నడవడానికి సహనమనే ఏకైక సాధనం మాత్రమే అవసరమని ఐరాస భావిస్తున్నది. సహనగుణాలను పెంచడానికి ప్రపంచ దేశాలు కృషి చేయాలని, విద్యలో భాగంగా చిన్నతనం నుంచే సహన బీజాలను చిన్నారుల మనోఫలకాలపై నాటాలని, సమ్మిళిత అభివృద్ధి, అవకాశాలకు పెద్ద పీట వేయాలని అంతర్జాతీయ సహన దినం బోధిస్తున్నది. ఇతరుల ఆచారాలను పాటించక పోయినా వారి భావనలను గౌరవిస్తూ అంగీకరించడమే ప్రపంచ శాంతి స్థాపనకు పెట్టుబడి అని మరిచిపోరాదు. అంగీకారం, సహనం, క్షమాగుణం, కరుణ, దయ, పరస్పర గౌరవాలు మానవ జీవితాన్ని సుసంపన్నం చేస్తాయని నమ్మడం మన కనీస కర్తవ్యం. అందరికీ జీవించే హక్కు సమానంగా ఉంది. పౌర సమాజం, వివిధ మానవ జాతులు తమ వైవిధ్యభరిత జీవన విధానాలను శాంతియుతంగా కొనసాగించడానికి ప్రతి ఒక్కరిలో సహనగుణం మెల్కొనాలి. విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం, సమన్వయ భావనలను ప్రదర్శించడం, అందరూ ఒక్కటే అన్న ఆలోచనలకు పట్టాభిషేకాలు చేయడం, వివక్షను తరిమేయడం, ఇతరుల భావాలను గౌరవిస్తూ అంగీకరించడం, సంకుచిత ఆలోచనలను పాతరేయడం లాంటి సహజీవన పాఠాలను నేటి డిజిటల్ యుగపు నరులు వంటపట్టించుకొని రేపటి ఆనందమయ శాంతియుత సమాజ క్షేత్రంలో సహన బీజాలను నేడే నాటాలని ప్రపంచ పౌర సమాజం గుర్తుంచుకొని, ఆ భవ్యమైన - దివ్యమైన దారిలో నడవడానికి సంకోచించవద్దు. సహనానికి సంకెళ్లు వేస్తే హింసాగ్ని ప్రజ్వరిల్లుతుంది. అసహనం అంటరానిదని, పరస్పర గౌరవ భావనలను అలవాటు చేసుకోవాలని ఐరాస ఆశిస్తున్నది.

# శ్రీబాగ్ ఒడంబడిక నేపథ్యం..

రాయలసీమ ప్రయోజనాల పరిరక్షణకు 1937 నవంబర్ 16 వతేదీ జరిగిన శ్రీబాగ్ ఒడంబడిక నివురు గప్పిన నిప్పులా రాజుకుంటూనే ఉంది. ఎనిమిది దశాబ్దాలు దాటినా, మానని గాయంలాగా ఇప్పటికీ కెలుకుతోంది. గత కొన్ని ఏళ్లుగా నవంబర్ మాసం అలజడి రేగుతోంది. ఈ ఏడు సైతం సీమలో ఎవరికి వారు పలు ప్రజా సంఘాలు నవంబర్ 16 వతేదీ శ్రీబాగ్ ఒడంబడిక అమలు చేయాలని డిమాండ్ చేసేందుకు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులు యువత పలు పట్టణాల్లో ప్రచారంలో భాగంగా పోస్టర్లు కర పత్రాలు ఉపయోగిస్తున్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై కోస్తా ఆంధ్ర, రాయలసీమ నాయకుల మధ్య ఏర్పడిన అపోహలను, విభేదాలను తొలగించే ఉద్దేశంతోఉమ్మడి మద్రాసులో 1937లో నవంబరు 16న ఎనిమిది మంది సభ్యుల సమక్షంలో జరిగిన ఒప్పందమే శ్రీబాగ్ ఒడంబడిక. దీనినే పెద్ద మనుషుల ఒప్పందం అని కూడా అంటారు. దీని ముఖ్య ఉద్దేశం రాయలసీమ అభివృద్ధి, ప్రయోజనాలు. మద్రాసులో కాశీనాధుని నాగేశ్వరరావుగారి శ్రీబాగ్ మహలు లో 1937 నవంబరు 19న సమావేశమై (సర్కారాంధ్ర, రాయలసీమ) సామరస్య సాధనగా పెద్ద మనుషుల ఒప్పందం ( శ్రీబాగ్ ఒడంబడిక ) సాధించారు. ఆస్థల గౌరవార్ధం ఆ ఒడంబడికను శ్రీబాగ్ ఒడంబడికగా పిలవడం జరిగింది. ఈ ఒప్పందం వీరిమధ్య సదవగాహనను పెంపొందించి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో కోస్తా, రాయలసీమ నాయకుల మధ్య విభేదాలు ఉండేవి. 1926లో ఏర్పాటైన ఆంధ్ర విశ్వవిద్యాలయమును ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనే విషయంతో ఈ విభేదాలు మొదలయ్యాయి. అప్పటి మద్రాసు ముఖ్యమంత్రి డా. సుబ్బారాయన్ తీసుకున్న నిర్ణయాలు ఇందుకు ఇతోధికంగా తోడ్పడ్డాయి. ఆ తరువాత, 1913నుండి, 1935 వరకు జరుగుతూ వచ్చిన ఆంధ్ర మహా సభ సమావేశాలలో, ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలోను ఇవి బయటపడుతూ ఉండేవి. 1917లో నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభ సమావేశాలలో ప్రత్యేకాంధ్ర తీర్మానాన్ని ఓడించడానికి రాయలసీమ, నెల్లూరు ప్రతినిధులు తీవ్రంగా ప్రయత్నించారు. 1924లో విజయవాడలో జరిగిన ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో అధ్యక్ష పదవికి పోటీచేసిన రాయలసీమకు చెందిన నాయకుడు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావును ఆంధ్ర నాయకులు ఓడించారు. ఆనాటి రాయలసీమ రాజకీయ నాయకత్వంలో తమిళుల ప్రాబల్యం అధికంగా ఉండటం, వారు సహజంగానే ప్రత్యేకాంధ్రకు వ్యతిరేకంగా ఉండటం ఈ విభేదాలకు ఒక ప్రధాన కారణం. కేశవ పిళ్ళై, ఏకాంబర అయ్యర్ వీరిలో ప్రముఖులు. 1934 లో రాయలసీమ పరిరక్షణ పేరుతో జస్టిస్ సి. యల్. నరసింహా రెడ్డి కె. సుబ్రహ్మణ్యం చొరవతో రాయలసీమ మహాసభ ఏర్పాటు చేశారు. 1934 జనవరిలో మద్రాసులో తొలి సభ జరిగింది. కడపకు చెందిన నెమలి పట్టాభిరామా రావు సభకు అధ్యక్షత వహించగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సెంట్ మెంట్ ను వ్యతిరేకించే ... కాంగ్రెస్ నేత యస్. సత్య మూర్తి సభను ప్రారంభించారు. తిరిగి 1935 సెప్టెంబర్ లో రెండవ సభ కడపలో జరిగింది. 1937 లో జరిగిన ఎన్నికల్లో జస్టిస్ నరసింహా రెడ్డి సుబ్రహ్మణ్యం ఓడి పోయారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినది. 1937 ఎన్నికల తర్వాత ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు అధ్యక్షులుగా భోగ రాజు పట్టాభి సీతారామయ్య ఎన్నికైనారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం తీవ్రతరం చేశారు. అయితే రాయలసీమ ప్రాంత నేతల సహకారం లేనిదే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించడం సాధ్యం కాదని కోస్తా కాంగ్రెస్ నేతలు గుర్తించారు. 1937 అక్టోబర్ లో విజయవాడలో ఆంధ్ర మహాసభ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు రాయలసీమకు చెందిన కడప కోటి రెడ్డి అధ్యక్షత వహించగా హలా హర్వి సీతారామ రెడ్డి ప్రారంభించారు. ఇరువురు కూడా రాయల సీమ నుండి శాసనసభ్యులుగా వున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు సహకరించాలంటే రాయలసీమ ప్రయోజనాలకు రక్షణ ఇవ్వ వలసినదిగా ఇద్దరూ కోరారు. ఈ మహాసభలో జరిగిన చర్చలు పరస్పరం భావాలు ఇచ్చి పుచ్చుకున్నందున శ్రీబాగ్ ఒడంబడిక కుదరడానికి పునాది రాయి పడింది. నాయకులు విభేదాలను తొలగించుకోవాలన్న నిశ్చయానికి వచ్చారు. మంత్రివర్గం ఏర్పాటు, నీటిపారుదల, రాజధాని మొదలైన విషయాలలో రాయలసీమకు రక్షణలు అవసరమన్న భావనను రాయలసీమ నాయకులు వ్యక్తపరచగా, ఈ విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, హాలహర్వి సీతారామరెడ్డి, కడప కోటిరెడ్డి, కొండా వెంకట ప్పయ్య, టి. ఎన్.రామకృష్ణారెడ్డి, మహబూబ్ ఆలీ బేగ్, దేశిరాజు హనుమంత రావు, కల్లూరు సుబ్బారావు, దేశపాండ్య సుబ్బారావు, వరదాచారి,రాయలసీమకు రక్షణలు అవసరమన్న భావనను రాయలసీమ నాయకులు వ్యక్తపరచగా, ఈ విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, హాలహర్వి సీతారామరెడ్డి, కడప కోటిరెడ్డి, కొండా వెంకట ప్పయ్య, టి. ఎన్.రామకృష్ణారెడ్డి, మహబూబ్ ఆలీ బేగ్, దేశిరాజు హనుమంత రావు, కల్లూరు సుబ్బారావు, దేశపా పప్పూరి రామాచారి, సుబ్బరామి రెడ్డి, ముళ్ళపూడి పల్లంరాజు తదితర సంఘ సభ్యులంతా 1937 నవంబర్ 16న మద్రాసులో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు నివాసమైన శ్రీబాగ్‌లో సమావేశమై, ఒక ఒప్పందానికి వచ్చారు. ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఆ ఇంటి పేరుమీదనే ఈ చారిత్రాత్మక ఒప్పందానికి శ్రీబాగ్ ఒడంబడిక అని పేరు వచ్చింది. రాష్ట్ర రాజధాని మద్రాసుగానీ, రాయలసీమలో ఏదో ఒక పట్టణం అయివుండాలి. శాసనసభలో రాయల సీమకు సరియైన ప్రాతినిధ్యము ఉండాలి. సరి సమాన సంఖ్యలో మంత్రు లుండాలి. ఆర్థిక వెనుక బాటు తనం మూలాన వెంటనే తుంగభద్ర, హగరి ప్రాజక్టులు చేపట్టాలి. రాష్ట్ర ఆదాయాన్ని సమానంగా పంచాలి. ఆంధ్ర యూనివర్సిటీ రెండు కేంద్రాలు ఏర్పాటు చేయడం. ఒకటి – వైజాగ్‌లో రెండవది అనంతపురంలో నెలకొల్పడం. రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాలో వ్యవసాయ రంగంలో ఆర్థికాభివృద్ధి కోస్తా ప్రాంతంతో సమానంగా సాధించేందుకు తుంగభద్ర కృష్ణ, పెన్నా నదులపై నిర్మించే పెద్ద ప్రాజెక్టుల ప్రయోజ నాలు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. చట్ట సభల్లో రిజర్వేషన్ స్థానాలు మినహా జనరల్ స్థానాలు జిల్లా స్థాయిలో సమానంగా వుండాలి. రాజధాని హైకోర్టు వేర్వేరు ప్రాంతాల్లో వుండాలి. ముందు ఛాయిస్ రాయలసీమకు ఇవ్వాలి. సదరు తీర్మానాలు సభలో ప్రవేశ పెట్టడం, ఏకగ్రీవంగా ఆమోదంపొందడం జరిగింది.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఏకతా కోసం కృషి చేద్దాం

### – గుజరాత్ ఎంపీ డాక్టర్ ఫార్మర్ యాశ్వంత్ సింగ్ పిలుపు



నాగర్ కర్నూల్, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం దేశంలో ఉన్న 560 కి పైగా స్వతంత్ర రాజ్యాలను తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సామంత రాజులను భారతదేశంలో విలీనం చేసి భారతదేశం ఐక్యతను పటిష్టపరిచారని, అదే స్ఫూర్తితో మనమంతా కూడా భారత దేశంలో ఏకతాను సాధించేందుకు కృషి చేద్దామని గుజరాత్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఫార్మర్ యశ్వంత్ సింగ్ యువతకు పిలుపునిచ్చారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, అనంతరం భారతదేశ ఐక్యతను చాటి చెప్పిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను యావత్ భారత దేశంలో సంవత్సరం పొడవునా నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించి అక్టోబర్ 26న ప్రారంభించారని తెలిపారు. నేటి యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశం ఐక్యతను చాటి చెప్పేందుకు చేసిన కృషిని వివరించేందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను భారత యువజన క్రీడామంత్రిత్త్వశాఖ ద్వారా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత భారత ఐక్యతను కొనసాగిస్తూ 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ ఆర్థిక సంపన్న దేశంగా తీర్చిదిద్దేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అందులో మనమంతా కూడా భాగస్వాములై ఐక్య భారతదేశం ఆత్మ నిర్భర దీక్షిత్ భారత్ గా మార్చేందుకు మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ అభివృద్ధికే బీహార్ ప్రజలు పట్టం కట్టారని, వారసత్వ రాజకీయాలకు, జంగిల్ రాజ్యానికి తాము వ్యతిరేకమని అభివృద్ధికి మద్దతిస్తామంటూ తీర్పు ఇచ్చారని, ఇకమీదట రాబోయే ఏ ఎన్నికల్లో కూడా ప్రజలు ఇదే తీర్పును ఇస్తారనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి ఫలాలు నాగర్కర్నూల్ జిల్లాలో కూడా కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారులైన 167కే, జడ్చర్ల కోదాడ తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మన్ననూర్ శ్రీశైలం కారిడార్ జాతీయ రహదారి పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి నిధులు మంజూరు చేసిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. డోర్నకల్ గద్వాల రైల్వే లైన్ సర్వే తుది దశకు వచ్చిందని త్వరలోనే ఇట్టి పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి నిధులు మంజూరు చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో వ్యవసాయం తోపాటు అనుబంధ రంగాలను అభివృద్ధిపరిచి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి దన్,ధాన్య కృషి యోజన పథకం అమలు కోసం ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్ గద్వాల నారాయణపేట జిల్లాలను ఎంపిక చేసిందని జిల్లాలో ప్రతి సంవత్సరం 240 కోట్లు చొప్పున నిధులు ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ పథకం అమలు కోసం జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిందని ఇట్టి పనులను పర్యవేక్షించి, రైతులకు ప్రభుత్వ ఫలాలు అందించే కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు కేంద్ర ప్రభుత్వ స్థాయి ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించి పర్యవేక్షించే బాధ్యతను అప్పగించారని తెలిపారు. రాబోయే రోజుల్లో పశ్చిమబెంగాల్ తెలంగాణ రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా సంస్థగతంగా బలోపేతం చేసేందుకు జాతీయ నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజగుల నాగేంద్రం గౌడ్, నాయకులు పోల్ దాస్ రాము, ప్రమోద్ కుమార్ , చందు, పదిర భీమేష్ , సూరంపల్లి సుధాకర్ కొమ్ముల సత్యనారాయణ ,వెంకటేష్ ,శివ, సూరిబాబు, బాలస్వామి, అలా రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకల నేపథ్యంలో జిల్లాస్థాయి ఐక్యత పాదయాత్ర విజయవంతం

- ♦ దేశ ఐక్యతను ప్రతిబింబించేలా కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువతరం ముందుకు సాగాలి,
- ♦ ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్,
- ♦ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్,
- ♦ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ నవంబర్ 15(వుదయం ప్రతినిధి): స్వాతంత్ర్య సమరయోధుడు భారత తొలి ఉప ప్రధానిగా, హెూమ్ మంత్రిగా దేశ స్వాతంత్ర్యానంతరం స్వదేశీ సంస్థాలను భారత యూనియన్‌లో విలీనం చేసిన ఉక్కు మనిషి, బర్డోలీ వీరుడు, ఇండియన్ బిస్మార్క్‌గా పేరు పొందిన వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ మహనీయుని ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని గుజరాత్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జిల్లా యువతకు పిలుపునిచ్చారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ ఏ జయంతిని సందర్భంగా ఐక్యత మార్చ్ ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ, మేరా యువభారత్, జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యూనిటీ మార్చ్ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుజరాత్ ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రచురణలో చేసి ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం గుండా గాంధీ పార్క్ వరకు ఈ పాదయాత్ర సాగింది. జిల్లాస్థాయి పాదయాత్ర కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. వందే మాతరం, 'జైహింద్' నినాదాలతో నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రం మార్మోగింది. ఈ సందర్భంగా గుజరాత్ రాజ్యసభ సభ్యులు, దేశ స్థాయి నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు కేటాయించిన 150 యూనిటీ మార్చ్ పాదయాత్ర ముఖ్యఅతిథి డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్ విద్యార్థులు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ. నేడు త్రివేణి సంగమం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామని, 150 వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు, గిరిజన ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా 150 జయంతి ఉత్సవాలు, వందేమాతర గీతం 150 ఏళ్ల పూర్తి చేసుకున్న రచన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నట్లు ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం యువతలో దేశభక్తి పెంపొందించేందుకు 'ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్' భాగంగా ఐక్యత మార్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దేశ సమైక్యత వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారత పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. తాను సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మించిన స్థానం గుజరాత్ రాష్ట్రం నుంచి రావడం జరిగిందని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు కృషి చేశారని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల హృదయాలను ఏకం చేయాలని ఆలోచనతో దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దూర దృష్టితో ఆలోచన చేసి ఇండియన్ సర్వీసెస్ అధికార వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్లనే నేడు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు దేశ సమైక్యత అభివృద్ధికి నాంది పలుకుతున్నారని అధికారులకు స్వేచ్ఛ అందించి, ప్రజలకు నిష్పక్షపాతంగా వ్యవహరించేలా నిర్వహించేందుకు ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకు వచ్చిన వ్యవస్థ అని ఆయన గుర్తు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. 536 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతావనిని నిర్మించిన మహనీయుడు అని, హైదరాబాద్ సంస్థానం విలీనంలో కూడా ఆయన పాత్ర అమూల్యం అని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో విరజిల్లుతుందని కలెక్టర్ తెలిపారు.సర్దార్ పటేల్ సేవలు దేశ ఏకతకు ఆదర్శం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి దేశ సేవలో ముందుండాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.స్వాతంత్ర సమరయోధులు మహనీయుల ఆశయాలకు అనుగుణంగా యువతరం, విద్యార్థులు ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు అనేక రకాల పోరాటాలను నిర్వహించిన వ్యక్తి అని, అలాంటి మహనీయునికి గుజరాత్ రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఏక్తా విగ్రహాన్ని ఇటీవలే తాను సందర్శించానని అద్భుతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీకి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.మహనీయుల స్ఫూర్తితోనే యువత ముందుకు వచ్చేలా తమ ఆలోచనలను ఆశయాలను ఆచరణలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. విద్యార్థులు యువతతో దేశ ఐక్యత సమగ్రత మరియు భద్రతను కాపాడటానికి కృషి చేస్తానని రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యూత్ అధికారి కోట నాయక్, జిల్లా యువజన సర్వీసుల అధికారి సీతారాం నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డిఎంహెచ్వో రవి నాయక్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, వివిధ శాఖల అధికారులు , ఇతర ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ

### –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### –ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం – ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని, మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు. దైనందిన జీవితలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. అంతకుముందు ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్ లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు. సమాచార శాఖ సాంస్కృతిక సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా. గణేష్, డా. సీతారాం, డా. వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి


### –ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర



ఖమ్మం, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా డెయిరీ రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా డెయిరీ మెరుగ్గా నిర్వహించేందుకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్ లుగా ఎంబీఏ అభ్యర్థులను ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించేందుకు వీలుగా అడ్మిన్ బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. భవిష్యత్తులో 5 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 10 వేల పశువులు పంపిణీ చేసే నేపథ్యంలో దానికి అనుగుణంగా పాల కొనుగోలు, విక్రయం వంటి పనులను పర్యవేక్షించేందుకు కట్టుదిట్టమైన మేనేజ్మెంట్ సిద్ధం చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపిడిఓలు జాగ్రత్తలు పాటించాలని, మనం సబ్సిడీ క్రింద అందించే పశువుల యూనిట్లు, ఇతర పరికరాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకునేందుకు, దుర్వినియోగంకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని,ప్రస్తుతం పశువుల యూనిట్ల పంపిణీ ప్రతి మండల పరిధిలో 50 మంది లబ్ధిదారుల చొప్పున ముందుగా ఎంపిక చేయాలని, పాల వ్యాపారంలో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో అందించే వాహనాలు, సోలార్ షెడ్స్ పశువుల యూనిట్ లబ్ధిదారుల సంఖ్య సమానంగా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం సైతం క్లస్టర్ వారీగా నిర్వహించాలని అన్నారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశువుల కోసం పశువుల షెడ్డు నిర్మించేలా చూడాలని, పశువుల షెడ్డు మీద సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయాలని, దీనికి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం అనుసంధానం చేయాలని, దీనిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసే లబ్ధిదారులకు అందించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, మధిర నియోజకవర్గం ఎంపీడీఓలు, ఏపీఎంలు, డీపీఎంలు, డెయిరీ ఏపీఓ., అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులను గౌరవిద్దాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్, నవంబర్ 15 (వుదయం జిల్లా ప్రతినిధి) : వయోవృద్ధులను గౌరవిద్దాం – వారి అనుభవాల్ని స్వీకరిద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు వయోవృద్ధుల వాకతాన్ (ర్యాలీ) నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఈనెల 12 నుండి 19వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుండి భారత దేశ సంస్కృతిలో వయోవృద్ధులను గౌరవించడం మన సంస్కృతి అని,వారి పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదగా ఉండేవారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కూడా అలాగే వయోవృద్ధులను గౌరవించి వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. సమాజంలో వయోవృద్ధుల ప్రాముఖ్యత చాలా గొప్పదని, వారు దిశా నిర్దేశకులని తెలిపారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మన కుటుంబంలో ఉన్న వయోవృద్ధులను అనగా గ్రాండ్ పేరెంట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారితో మర్యాదగా ఉండాలని, వారి అనుభవం పిల్లలకు చాలా స్ఫూర్తినిస్తుందని అన్నారు. ప్రస్తుతము వయోవృద్ధుల సమస్యలు మరియు పిల్లలు కొడుకులు కోడళ్ళు సరిగ్గా చూసుకోవట్లేదని, వారిని ఇబ్బందులకు గురి చేస్తూ కొట్టడం తిట్టడం ఆస్తులు లాక్కోవడం ఇలాంటి సమస్యలు మా దృష్టికి చాలా వస్తున్నాయని. వారి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టామని, తల్లిదండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం ప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటూ వారికి భరోసా కల్పిస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.రాజమణి మాట్లాడుతూ, వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొడుకులు కోడళ్ళు, కూతుళ్లకి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి బాధ్యతల్ని గుర్తింప చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లా మొత్తంగా వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టము మరియు టోల్ ఫ్రీ నెంబర్ 14567 గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి గారు, డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, డీఈవో రంగయ్య నాయుడు, సి డి పి ఓ లు విద్య మధురిమ, దెబోరా సూపర్వైజర్లు, డిసిపిఓ ఉమా , సఖి అడ్మిన్ శ్రీలత జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది FRO , జిల్లా వయోవృద్ధుల కమిటీ మెంబర్స్ మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపల్ వీర ఉపేందర్ గారు, టీచర్స్, సిబ్బంది మరియు దాదాపు 150 మంది విద్యార్థులు, జిల్లాలోని పలు ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకులు,

వయోవృద్ధుల అసోసియేషన్ మెంబర్స్, వయోవృద్ధులు మొత్తం 250 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# స్వయంభు ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న గద్వాల సీఐ టి.శ్రీనివాసులు



గద్వాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): గద్వాల పట్టణంలోని నది అగ్రహారం రొడ్డులో వెలసిన శ్రీశ్రీశ్రీ స్వయంభు ఆంజనేయ స్వామి భజన కార్యక్రమం శుక్రవారం మొదలై శనివారం రోజుతో ముగింపు అలాగే ఆంజనేయ స్వామికి అభిషేకం పల్లకి సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటి సభ్యులు ఈ సందర్భంగా స్వామి వారి అభిషేక కార్యక్రమంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ పాల్గొని స్వామి వారని దర్శించుకున్నారు అనంతరం ఆలయ అర్చకులు గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ ను సన్మానించి తీర్థ,ప్రసాదాలు అందేజేశారు

# ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించిన ఎమ్మెల్యే గద్వాల




నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండల పరిధిలోని రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం తరఫున నష్టపరిహారంగా ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూములు కోల్పోతే రైతులకు నలుగురికి 15,14,667 రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం తరఫున లబ్ధిదారులకు చెక్కులను అందించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ లోయర్ జూరాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో కృష్ణమ్మ వరదలతో ముంపుకు గురైన రేకులపల్లి గ్రామం సమీపంలోని జెన్ కో దగ్గర 67 ఎకరాల వరకు రైతులు తమ భూములను కోల్పోవడం జరిగింది దాదాపుగా 46 మంది రైతులు తమ భూములను త్యాగం చేసి జెన్ కో లో విద్యుత్ ఉత్పత్తికి సహకరించినందుకే నేడు ప్రజలకు నాణ్య మైన కరెంటు సరఫరా కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు భూమిని ఎంతో పెద్ద మనసుతో ఆనాడు భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది కావున జెన్ కో అధికారులతో పలుమార్లు కలిసి మాట్లాడి భూమిని కోల్పోయిన రైతులను ఆదుకోవాలని వారికి ఏదో రూపంలో ప్రభుత్వం వారికి నష్ట పరిహారం అందించాలని కోరడం జరిగింది ఈ మేరకు ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతుకు ప్రతి ఎకరానికి ఏడు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది ఏడు లక్షల రూపాయలు కూడా తక్కువని ప్రస్తుత భూమి విలువ ధర 30, 40 లక్షల రూపాయలు విక్రమం అవుతుంది. మీ త్యాగం ఎన్నటికీ ఎప్పటికీ మరువలేనని కొనియాడారు నేడు మూడో విడతలో భాగంలో రేకుల పల్లి గ్రామానికి చెందిన రైతులకు నలుగురికి అక్షరాల 15 లక్షల 14 వేల 667 రూపాయలు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించడం జరిగింది మీ త్యాగం వల్లనే నేడు విద్యుత్, సాగునీటి సరఫరా అవుతుందని కావున గద్వాల నియోజకవర్గ ప్రజల తరఫున మీకు ధన్యవాదాలని రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్ నాయకులు హనుమంతు రెడ్డి, గంట రమేష్ స్వామి నాగేంద్ర యాదవ్, లక్ష్మన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే



గద్వాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) శనివారం రోజు అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. రైతులు పండించే వడ్లు మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు. రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీరు లేక ఉప్పు నీరు తాగుతున్న కేసిరెడ్డిపల్లి ప్రజలు



మధిర, నవంబర్15 (వుదయం ప్రతినిధి)ఎర్రుపాలెం శివారు కేసిరెడ్డిపాలెం గ్రామంలో ఇంటింటి పరిశీలనలో తాగునీటి సమస్యలు భయంకర స్థాయిలో ఉన్నట్లు బయటపడింది. ఇనగాలి,రాజుదేవర్లపాడు,కట్లేరు మధ్య మిషన్ భగీరథ పైప్‌లైన్ జాయింట్ ఏడాదికి పైగా పాడై ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడం వల్ల ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, కచవరం, కొత్తపాలెం, కొత్తగోపారం, రామపురం, రెమిడిచర్ల సహా పలు గ్రామాలు తీవ్రమైన తాగునీటి దుర్భిక్షంతో అల్లాడుతున్నాయి.గ్రామస్థులు వేదన వ్యక్తం చేస్తూ తాగునీరు కోసం నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వరకు వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి క్యాన్లలో నీరు మోసుకుని రావాల్సిన పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిని ఆసరాగా చేసుకుని తాగునీరు వ్యాపారం చేసే కొందరు ఇష్టానుసారంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేసిరెడ్డిపల్లి గ్రామం అత్యంత దయనీయ స్థితిలో ఉంది.గ్రామంలో మూగ జీవాలు కూడా తాగడానికి ఇష్టపడని ఉప్పునీరు, ఫ్లోరైడ్ నీరు ప్రజలకు అందుతుంది.ఈ కలుషిత నీరు తాగడం వల్ల గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలు చర్మవ్యాధులు,కీళ్ల నొప్పులు,అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్తులు రోజురోజుకు భయంతో,ఆందోళనతో జీవిస్తున్నారు.అధికారులు మాత్రం సంవత్సరకాలంగా ఈ సమస్యను పట్టించుకోకుండా చేతులు జోలికే పెట్టలేని పరిస్థితి.వెంటనే స్పందించి మిషన్ భగీరథ పైపులైన్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి తాగునీటి సమస్య నుండి ప్రజలను తప్పించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు గ్రామాలకి వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ప్రజలు స్పష్టమైన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించే హక్కు తమకు ఉందని గ్రామవాసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ బాధలను వెల్లడించారు.

# పచ్చని చెట్లు,ప్రగతికి మెట్లు :తహసీల్దార్ రాంబాబు



మధిర, నవంబర్15 (వుదయం ప్రతినిధి)శనివారం ఉదయం 11.00 గంటలకు షేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మధిర నందు కళాశాలవైస్ ప్రిన్సిపాల్ శ్రీ లత అధ్యక్షతన జరిగిన సుస్థిర అభివృద్ధి కొరకు మొక్కల పెంపకం ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిధి రాంబాబు తహసీల్దార్ మధిర మాట్లాడుతూ ఢిల్లీ లాంటి నగరాలలో కాలుష్యం వలన ప్రజలు ఆక్సిజన్ తో ఇబ్బంది పడి ఆక్సిజన్ హబ్ వెళ్ళాలిసివస్తున్నది అందుకే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి గ్రీన్ మధిర చేద్దామని తెలిపారు. మరో ముఖ్య అతిధి రమేష్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మధిర టౌన్ మాట్లాడుతూ గ్లోబల్ వామింగ్ లో ఉన్న ఇబ్బందులు తొలిగించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, ప్లాస్టిక్ ను నిరోదించాలని కోరారు.మాధవరపు నాగేశ్వరావు రిటైర్డ్ ఎంపీడీఓ మాట్లాడుతూ చెట్లను నాటడం వలన పర్యావరమే కాకుండా వివిధ రకాల ఉపయోగాలు ఉన్నాయని పండ్లు, నీటిని అరికట్టడం,వైద్యానికి ఉపయోగం ఉన్నదని తెలిపారు. షేర్ సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి మాట్లాడుతూ గ్రీన్ మధిరను చేయుటకు నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంటర్నెట్ ఎక్స్చేంజి, న్యూఢిల్లీ వారి సౌజన్యంతో మొక్కలు నాటడం వాటిని సంరక్షణ మరియు అవగాహనా, హైస్కూల్ స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతి ప్రదానం చేయుట కొరకు మధిర పట్టణ సామాజిక సేవకులు, పత్రిక ప్రతినిధులు అధికారులు,పట్టణ ప్రజలు పాల్గొని అభివృద్ధి చెందుతున్న మన మధిరను గ్రీన్ మధిరగా మార్చుదామని కోరారు. విజయకుమార్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ వర్షం సకాలంలో పడాలంటేమొక్కలు ఆధారం అని వర్షపు నీటిని భూమి కోత కాకుండా మొక్కలు కాపాడతాయని తెలిపారు తదనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు షేర్ సిబ్బంది హనుమంతరావు,రామి రెడ్డి, గోపాలస్వామి, శ్రీకాంత్ పాల్గొని మొక్కలు నాటారు.

## ఘనంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



దమ్మపేట నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ , మార్కెటింగ్ , కో ఆప్షన్ & టెక్స్టైల్స్ శాఖల మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా శనివారం అశ్వారావుపేట నియోజకవర్గంలోని వేడుకలు ఘనంగా నిర్వహించాన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం నాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవ చేయటం జరిగింది ఈ సందర్భంగా...ధాన్యం కొనుగోలులో రైతులకు ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా పంట కొనుగోలు చేస్తామని తెలియజేయడమైనది అంతరం రైతులతో కలిసి తుమ్మల పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభకాంశాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్ద రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో అవగాహన సమావేశంజిల్లా కలెక్టర్

గద్వాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)శనివారం కలెక్టర్ కార్యాలయంలోలోని సమావేశ మందిరంలో మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ ధికారులతో వరి, మొక్కజొన్న పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యల పట్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు నాణ్యత లేదని తిప్పి పంపే పరిస్థితి ఏర్పడకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సీసీఐ నిబంధనల ప్రకారం తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని, రంగు మారిన పత్తి, తేమశాతం 8 నుండి 12 శాతం ఉండేలా చూసుకున్న పిదప





పత్తి కొనుగోలు కేంద్రాలకు పంపించే విధంగా చూడాలన్నారు. నాణ్యతలేని పత్తిని సిసిఐ వారు తిరస్కరించడం వల్ల రైతులు అసౌకర్యానికి గురి అవుతున్నారని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం వర్షాలు కూడా తగ్గుముఖం పట్టినంతన వచ్చే రెండు నెలలు రైతులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తగా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇప్పటికే మానపాడు, కృతూర్లవద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మొక్కజొన్న సేకరించడం జరుగుతుందని, మరో రెండు కొనుగోలు కేంద్రాలు రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు మొక్కజొన్న మద్దతు ధర క్వింటాలకు 2,400 అందించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం 14 శాతం తేమ ఉండేటట్లు చూడాలని సూచించారు. ప్రస్తుతం వరి కొనుగోలు సాఫీగా నిర్వహించడం జరుగుతుందన్నారు పత్తి, ధాన్యం సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదన్నారు ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ సహాయ సంచాలకులు సంగీత లక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ బాషా, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మార్క్ ఫీడ్ డియం చంద్రమౌళి, వ్యవసాయ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ జగ్గు నాయక్, సీసీఐ ప్రతినిధి రాహుల్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు

# కలెక్టరేట్లో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలు



నాగర్ కర్నూల్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా విద్యా పరంగా అభివృద్ధి చెందాలి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ఎంతో విలువలున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గిరిజనుల అందరి పైనే ఉంటుందని, బిర్సా ముండా ఆశయాలు ఆదర్శాలను ముందుకు తీసుకో పోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.శనివారం ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా గుజరాత్ లోని దేడియాపాడ నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించి, ప్రసంగించారు.ప్రధాని ప్రసంగ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన ఆదివాసి నాయకులు మహిళలు విద్యార్థులు తదితరులు ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు. అంతకు ముందు కలెక్టర్, అధికారులు గిరిజన సంఘాల నాయకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, గిరిజనులు, బంజారాల ప్రాముఖ్యతను చాటే సాంస్కృతిక, సాంప్రదాయ కట్టుబాట్లు, ఆచారాలను కాపాడుకుంటూనే హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నవంబర్ 15 నాడు బిర్సా ముండా జయంతిని 'జన్ జాతీయ గౌరవ్ దివస్'గా ప్రకటిస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. విస్మృత పోరాట యోధుణ్ణి స్మరించుకోవడం, ఆదివాసీల్లో పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బిర్సా ముండా అని కలెక్టర్ తెలిపారు. నాటి బెంగాల్ ప్రావిన్స్లోని బిహార్ (నేటి జార్ఖండ్) లో ఆదివాసీల రాజ్యాన్ని తేవటానికి సమరశంఖం పూరించాడు. ఆయన తన ఆదివాసీ ప్రజలకు 'రాణి రాజ్యానికి అంతం పలుకుదాం–మన రాజ్యాన్ని స్థాపిద్దాం' అనే నినాదం ఇచ్చాడు అని తెలిపారు. ఈ నినాదం ప్రజలను తిరుగుబాటు వైపుకు నడిపించిందన్నారు.ముండా తెగకు చెందిన సుగుణ, కార్మిహాలు దంపతులకు 1875 నవంబర్ 15న ఛోటానాగపూర్ సమీప చెల్కడ ప్రాంతంలోని బాబా గ్రామంలో ఆయన జన్మించాడు. ప్రాథమిక విద్యను కొద్దికాలం అభ్యసించిన తర్వాత ఒక జర్మన్ మిషనరీ స్కూల్లో చేరాడు. es పాఠశాలలో చేరాలంటే క్రైస్తవుడై ఉండాలన్న నిబంధన ఉండడం వల్ల ఆయన మత మార్పిడి చేసుకున్నాడు. అయితే కొన్నేళ్లలోనే స్కూల్ నుంచి బయటికి వచ్చి క్రైస్తవాన్ని త్యజించి తన సొంత ఆదివాసీ ఆచారాలనే ఆచరించడం ప్రారంభించాడు. ఆదివాసీలందరినీ స్థానిక విశ్వాసాలనే అనుసరించమని బోధించాడు. తాను తన జాతీయులను ఉద్ధరించడానికి అవతరించినట్లు ప్రకటించాడు. ఆయన బోధనలు ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేశాయని చెప్పారు.ముండా ప్రజలు ఆయన్ని దేవునిగా భావించి 'భగవాన్' అని పిలవడం ప్రారంభించారు. అయితే బిర్సా ముండాను అనుసరించనివారు ఊచకోతకు గురవుతారనే గాలివార్త ప్రచారంలోకి రావడంతో ఆయన్ని బ్రిటిష్వాళ్లు ఛోటానాగపూర్ ప్రాంతంలో 1895 ఆగస్టులో అరెస్ట్ చేసి రెండేళ్లకు పైగా జైల్లో ఉంచారు. దీంతో ఆయన విడుదల కోరుతూ జాతీయోద్యమకారులు పెద్దఎత్తున బ్రిటిషర్లపై ఒత్తిడి తెచ్చారు. ప్రభుత్వం ఎట్టకేలకు 1897 నవంబర్లో బిర్సాని విడుదల చేసిందని కలెక్టర్ చెప్పారు.ఆ రోజుల్లో బ్రిటిష్వాళ్లు, వాళ్ల తాబేదార్లు ఆదివాసీల సాగు భూములపై పన్నులు విధిస్తూ... వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారీ భూములుగా చాలా మంది మార్చేవారు. దీంతో అస్సాంలోని తేయాకు తోటల్లో కూలి పనుల కోసం వలస వెళ్లేవారు. దీన్ని గమనించిన బిర్సా ముండా వన జీవులందరినీ సమావేశపరిచి, బ్రిటిష్వాళ్లకు కప్పాలు కట్టవద్దనీ, వాళ్లను తరిమి కొట్టాలనీ పిలుపునిచ్చాడు.అలాంటి మహనీయుల ఆశయాలను గిరిజనులు ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ఈ తరం యువతపై ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా బిర్సా ముండా జీవిత గాధను సవివరంగా వివరించారు.నాగర్ కర్నూలు జిల్లాలోని గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల ను ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి తీసుకువచ్చారు బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వివిధ గిరిజన పాఠశాలలకు చెందిన విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా నిర్వహించిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షణగా నిలిచాయి.

## నారాయణ హై స్కూల్లో నెహ్రూ జయంతి వేడుకలు



కోదాడ నవంబర్ 15(వుదయం)కోదాడ పట్టణంలోని స్థానిక శ్రీనివాస నగర్ నారాయణ హై స్కూల్లో భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ప్రిన్సిపాల్ నల్లమోతు హరిత. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని చాటిచెప్పిన మహానుభావుడు జయంతి బాలల దినోత్సవం గా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా విద్యాపరమైన గిఫ్టులు అందించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో వీరారెడ్డి అకడమిక్ డీన్ రమణయ్య, సెగ్మెంట్ హెడ్స్ సలీమా మీనా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

నారాయణపేట నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు. జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతము ఎఫ్ ఆర్ ఎస్ గురించి పదో తరగతి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులకు సంబంధించినటువంటి సిలబస్ ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల లో మధ్యాహ్న భోజనమును పరిశీలించారు.

# వయోవృద్ధుల వారోత్సవాల ర్యాలీ




గద్వాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యాలయం ప్రాంగణంలో వృద్ధుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పౌరులకు ఉత్సాహాన్నిస్తూ క్యారమ్స్, చెస్ పాటల పోటీలు నిర్వహించగా వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు వయోవృద్ధుల సంక్షేమానికి అందరూ కలిసి పని చేయాలనే సందేశంతో పాటు, సీనియర్ సిటిజన్ల ఆరోగ్యం, శ్రేయస్సు, సామాజిక భాగస్వామ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ర్యాలీ కూడా నిర్వహించినట్లు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం. లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రధర్, సభ్యులు బాలకృష్ణ రావు, బాలస్వామి తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించిన కలెక్టర్



నాగర్ కర్నూల్ నవంబర్ 15(వుదయం ప్రతినిధి)కలెక్టరేట్ సిబ్బంది, కలెక్టరేట్కు సందర్శనకు వచ్చే సందర్శకులకు రుచికరమైన, పరిశుభ్రత పాటించి నాణ్యమైన భోజనాన్ని అందించి, వారి మన్ననలు పొంది వ్యాపారాన్ని మరింతగా అభివృద్ధి పరుచుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు.జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు.క్యాంటీన్లో సమోసా, కాఫీ ని కలెక్టర్ స్వీకరించి,రుచి చూశారు.క్యాంటీన్ పరిసరాలను భోజనం కూరగాయల నాణ్యత ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించారు. కాంటీన్ ఎలా నడుస్తుందని, ఎంత మంది వస్తున్నారని క్యాంటీన్ నిర్వాహకులు అర్చన ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ అభివృద్ధికి ఇంకా ఏమిఅయినా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ లో జరిగే ప్రతి కార్యక్రమానికి మీ క్యాంటీన్ నుండే టీ, స్నాక్స్ సరఫరా చేస్తున్నారు కదా అని అడిగారు. బయటి హోటల్స్ కంటే రుచికరంగా భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు.ప్రతిరోజు రుచికరంగా, శుచికర వాతావరణంలో వంటలను వండి క్యాంటీన్ కి వచ్చే వారికి రుచిగా ఆస్వాదించేలా ఆహార పదార్థాలను అందించి, సిబ్బంది, కలెక్టరేట్ సందర్శకుల మన్ననలు పొంది క్యాంటీన్ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. సోమవారం నుండి చికెన్ బిర్యాని, చికెన్ కర్రీ ఇతర రుచికరమైన వంటలు అందుబాటులోకి తెస్తున్నట్లు క్యాంటీన్ నిర్వహకురాలు అర్చన కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, డిఆర్డిఏ డిపిఎం కృష్ణ, ఏపీఎం చారి తదితరులు ఉన్నారు.

# రాయపర్తిలో ముదిరాజ్ గోడపత్రిక ఆవిష్కరణ



రాయపర్తి నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలను గోడ పత్రికను తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. శనివారం మండల కేంద్రంలో గోడపత్రిక ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ముదిరాజ్ జెండా ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా తెలంగాణ ముదిరాజ్ లు బి సి డి లో ఉన్న ముదిరాజులను బీసీఏలోకి మార్చాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. గౌడ కులస్తులకు నేతన్నలకు 50 సంవత్సరాల వృద్ధాప్య పింఛన్ లను ఇస్తున్న ప్రభుత్వాలు మత్స్యకారులకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని కోరారు. తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్లు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని మత్స్యకారులకు ఎంత చేప పిల్లలకు బదులు సొసైటీలకు రైతు భరోసా డబ్బు కేటాయించి వారిని ఆర్థికంగా అభివృద్ధి పరచాలని వారు ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కనుకుట్ల లక్ష్మీనారాయణ మండల ఉపాధ్యక్షులు కనుకుట్ల యాకయ్య ముదిరాజ్

# బాధిత కుటుంబాలను పరామర్శ

**- ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): మండల కేంద్రంలో చిన్నల ఉప్పలయ్య తల్లి, ఆకారపు కమలమ్మ, వెండే వెంకన్న ల కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్'ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ముద్రబోయిన సుధాకర్,చందు రామ్,ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ అక్బర్, చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, చందు మల్లేష్, గుడ్ల గురునాథం, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, కుంట రాంబాబు, నారగోని సామ్ ప్రసాద్, కాసబోయిన సంబరాజ్, భోజ్య నాయక్, మైస వెంకటేశం, ఎండీ యకూబ్, గారే విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు



అన్నపురెడ్డిపల్లి,నవంబర్ 15: ( వృదయం ప్రతినిధి): ఆదివాసి గిరిజన పోరాటయోధుడు బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం ప్రకటించిన జనజాతి గౌరవ దివస్ కార్యక్రమం వేడుకలు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. అన్నపురెడ్డిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కావూరి సీత మహాలక్ష్మి, ఆధ్వర్యంలో శనివారం భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు ర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... భగవాన్ బిర్సా ముండా భూస్వాములు, పెట్టుబడి దారీ వ్యవస్థ పై అలుపెరుగని పోరాటం చేశారని, ఆదివాసుల సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడం కోసం నిరంతరం కృషి చేశారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బిర్స ముండా చిత్రపటానికి నివాళు లు మర్రిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ డి బాలాజీ ఆధ్వర్యంలో బిర్స ముండా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిపి సెక్రెటరీ మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య కోసం, ఆదివాసీల స్వయం పాలన కోసం పోరాడుతూ బ్రిటీషు వారి నిర్బంధం లో జైలులో విషాహారం ద్వారా 24 సంవత్సరాల వయస్సులో వీరమరణం పొందారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుంజా వెంకటేష్ దొర, స్కూల్ హెచ్ఎం కాక రమాదేవి, ఇనవనూరి రమాదేవి, మెచ్చు నరసమ్మ టీచర్లు,కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కలెక్టరేట్లో.. లిసె న్ టు చిల్డ్రన్ పై అవగాహన సదస్సు



మహబూబ్ నగర్ నవంబర్ 15 (వృదయం ప్రతినిధి) జిల్లాలో ఈ నెల 20 న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారం తో ప్రయోగాత్మకంగా లిసెన్ టు చిల్డ్రన్ అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సమావేశ మందిరం లో జిల్లా అధికారులకు,మండల విద్యా శాఖ అధికారులు,మండల ప్రత్యేక అధికారులకు టీచర్ లు,మహిళా, శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ లు,సి.డి.పి. ఓ.లు,పంచాయతీ కార్యదర్శులు,కార్మిక శాఖ అధికారులకు లిసెన్ టు చిల్డ్రన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలలకు హక్కులు ఉంటాయని,బాలలు నుండి వినడం ద్వారా వారి అభిప్రాయాలను, ఎదురయ్యే సమస్యలను గుర్తించి క్రోడీకరించి, విశ్లేషణ చేసి మహిళా,శిశు,సంక్షేమ శాఖ,పోలీస్,వైద్య ఆరోగ్య శాఖ ,విద్యా శాఖ,పంచాయతీ ,ఇతర శాఖల సమన్వయంతో వాటిని పరిష్కరించి బాలల హక్కుల రక్షణ, వేధింపుల నుండి రక్షణ,అన్ని విధాలుగా వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 17 మండలాల్లో,మూడు మున్సిపాలిటీల్లో 20 చోట్ల ఈ నెల 20 న లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం ను నిర్వహించుటకు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ,పంచాయతీ శాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి మండలం,మున్సిపాలిటీలో 60 మంది పిల్లలను వయస్సు ఆధారంగా 12 నుండి 15 సంవత్సరం మధ్య వయస్సు కలిగిన బాలురు 15 మంది ఒక గ్రూప్,బాలికలు 15 మంది ఒక గ్రూప్,16 నుండి 18 సంవత్సరం వయస్సు కలిగిన బాలురు 15 మంది ఒక గ్రూప్,బాలికలు 15 మంది ఒక గ్రూప్ మొత్తం 4 గ్రూపు లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రూప్ కు టీచర్ లు ముగ్గురు సంధాన కర్తలుగా వ్యవహరిస్తారని,పంచాయతీ కార్యదర్శులు,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులూ,మండలం లోని అధికారులు,ఇతర శాఖలు కూడా పాల్గొంటారని తెలిపారు. గ్రూపులో బడి లో లేని పిల్లలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లలు,అనాథలు,వలస పిల్లలు అన్ని రకాల పిల్లలతో ఏర్పాటు చేయాలని సూచించారు. సంధాన కర్తలు వారికి స్నేహ పూర్వకంగా కార్యక్రమం ఉద్దేశం వివరించి వారికి ప్రశ్నల రూపంలో ఇచ్చి వారి నుండి అభిప్రాయాలు,సూచనలు,సమస్యలు వినాలని తెలిపారు. ఇందులో మహిళా శిశు ,సంక్షేమ,శాఖ,విద్యా శాఖ,పంచాయతీ శాఖలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమంపై యూనిసెఫ్ కన్సల్టెంట్ డా.ఫిలిప్స్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కాదని,దృక్పథం అని అన్నారు పిల్లలు కూడా వ్యక్తులేనని,వారి అభిప్రాయాలు స్వీకరించే ప్రక్రియ, పిల్లలు ఇచ్చే సమాచారం అమూల్యమైనది అన్నారు. పిల్లలు చెపితే వింటున్నాం వారి అనుభవాలు,సంధానకర్తల టి పంచుకుంటారు. కార్యక్రమం ఏ విధంగా నిర్వహించాలి వారితో ఎలా స్నేహ పూర్వక వాతావరణం లో వారి నుండి ఏ విధంగా అభిప్రాయాలు,సూచనలు,మంచి,చెడు పరిస్థితులు,ఏమి కోరుకుంటున్నారు తదితర విషయాలు వారి నుండీ ఎలా స్వీకరించాలి అవగాహన కలిగించారు. మహబూబ్ నగర్ లో జిల్లాలో ఈ కార్యక్రమం తర్వాత పిల్లల కేంద్రిత పరిపాలన కు నాంది పలుకుతుంది అన్నారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి నిఖిల తదితరులు పాల్గొన్నారు

# శివరామ క్షేత్ర ఆలయ మెయింటెనెన్స్ కమిటీ ఎన్నిక

**ఆలయ నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేశ్వర్ రావు.**



ఖానాపురం, నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శివరామ క్షేత్ర ఆలయ మెయింటెనెన్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శివరామ క్షేత్ర ఆలయ నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షుడు నడిపెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. శివరామ క్షేత్రం ఆలయం మెయింటెనెన్స్ కమిటీ అధ్యక్షుడు కోదాటి వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి పల్లెపాటి పెద్ద సంపత్ రావు, కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి వసంతారావు, పోల్సాని సంపత్ రావు, కోదాటి విద్యాసాగర్ రావు, కత్తుల సంపత్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు..



రాయపర్తి నవంబర్ 15(వృదయం ప్రతినిధి): బాలల దినోత్సవం పురస్కరించుకొని కాట్రపల్లి సెయింట్ మేరీ హై స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల మేనేజ్మెంట్ కే వెంకట్ రెడ్డి, పి రవిన రాజ్, వి రమేష్, ఆర్ సుధాకర్ లు, కరస్పాండెంట్ శిబూపాల్ మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి వెన్నుముక లాంటి వారిని రేపటి భావి భారత పౌరులని అందరూ సన్మార్గం లో నడిచి దేశ భవిష్యత్తుకు తోడ్పడాలన్నారు. అలాగే విద్యార్థులను గైడ్ చేసిన టీచర్లను టీచర్లుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఓ ప్రవీణ్ దినేష్ ప్రధానోపాధ్యాయులు కే సోమన్న ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ



ఖానాపురం, నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మొలకల సాయిలు ఇటీవలే అనారోగ్యంతో మృతి చందగా మృతుని కుటుంబాని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి ఉమ్మడి జిల్లా మాజి ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ మృతుని కుటుంబానికి పంపించిన 50 కేజీల బియ్యాన్ని అందజేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె యాకూబ్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాస ప్రవీణ్, వేల్పుల లింగయ్య, సుదగాని మురళి, చీమల సత్యం, సోమారపు రవి, బత్తిని శాంతికుమార్, చెడిపాక వెంకన్న, వినోద్, సాంబయ్య, అశోక్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సాధన తోనే ఉత్తమ ఫలితాలు.



గద్వాల నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు శనివారం గద్వాలలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని, నిరంతరం సాధన చేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక అన్నారు పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందుకెళ్ళినప్పుడే విజయం లభిస్తుందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత స్థానాలకు చేరుకొని సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును పొందాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్, వంటగదిని తనిఖీ చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు

# రాగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కల నెరవేరుతుంది

**-ఆదర్శ గ్రామంలోని ఐదు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తి.**
**-అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ప్రత్యేక చొరవ.**
**-ఫైనల్ బిల్లు ప్రొసీడింగును లబ్ధిదారునికి అందజేసిన ఎంపీడీవో అద్వైత.**



ఖానాపురం, నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): మండలంలోని ఆదర్శ గ్రామమైన రాగంపేట గ్రామంలోని ఐదు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు ఎంపీడీవో వనపర్తి అద్వైత తెలిపారు. ఆదర్శ గ్రామమైన రాగంపేట గ్రామంలోని ఇందిరమ్మ పథకంలో నూతనంగా నిర్మించుకున్న ఇండ్లను శనివారం ఎంపీడీవో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల ఫైనల్ బిల్ లక్ష రూపాయల ప్రొసీడింగ్ ను ఇంటి యజమానురాలు కుందనపెల్లి మాధవిసంపత్ కు ఎంపీడీవో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆదర్శ గ్రామంలోని మొత్తం 61 మంది ఇండ్లు కావాలని దరఖాస్తు చేసుకోగా 61 ఇండ్లు మంజూరు కాగా 16 మంది ముందుకు వచ్చి ఇండ్లను నిర్మించుకుంటున్నారని తెలుపుతూ, 16 ఇందిరమ్మ ఇండ్లలో ఐదు ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, నాలుగు ఇండ్ల నిర్మాణాలు స్లాబ్ వేశారని తెలుపుతూ, మిగిలినవి ఏడు ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలుపుతూ, పూర్తయిన 5 ఇండ్లలో లబ్ధిదారులు మంచి రోజులు పోతున్నాయని ఉద్దేశంతో పాలు పొంగించుకున్నట్లు తెలుపుతూ, అధికారికంగా ఇంకా ప్రారంభించలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులను ప్రతిరోజు మానిటరింగ్ చేస్తున్న హౌసింగ్, ఏఈని, పంచాయతీ కార్యదర్శిని ఎంపీడీవో అభినందించారు. ఇదే స్ఫూర్తితో మండలంలోని 20 గ్రామపంచాయతీల పరిధిలోని మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి అయ్యే విధంగా ప్రతిరోజు ఆయా గ్రామాల కార్యదర్శిలు హౌసింగ్ అధికారులు లబ్ధిదారులను ప్రతిరోజు మానిటరింగ్ చేస

# అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



అన్నపురెడ్డిపల్లి నవంబర్ 15: (వృదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ , మార్కెటింగ్ , కో ఆపరేటర్ %డ% టెక్స్టైల్స్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పుట్టినరోజు సందర్భంగా శనివారం అన్నపురెడ్డిపల్లి మండలంలో వేడుకలు నిర్వహించాన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, అన్నపురెడ్డిపల్లి మండలం ప్రధాన సెంటర్లో పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచే కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు బానోతు భీముడు మండల అధ్యక్షులు యాద వెంకన్న కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా పుల్లయ్య రంజాన్, వెంకన్న, దారా ప్రదీప్ కృష్ణ, దోసపాటి శంకర్రావు, పుల్లారావు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రాజీమార్గమే రాజా మార్గం

**-ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ చైర్మన్**
**-డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ టి రమాకాంత్**



నాగర్ కర్నూల్ నవంబర్ 15 (వృదయం ప్రతినిధి) రాజీ మార్గమే రాజా మార్గమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ టి రమాకాంత్ అన్నారు రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం నాడు స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి రమాకాంత్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ హాజరై మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది అని అన్నారు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ,కుటుంబ కేసులు, మోటారు వాహన యాక్సిడెంట్ కేసులు ,భూ వివాద కేసులు ,బ్యాంకు కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు ఈ స్పెషల్ లోక్ అదాలత్ లో 200 పెండింగ్ కేసులు పరిష్కారమయ్యాయి అన్నారు నసీమ సుల్తాన – స్పెషల్ సెషన్స్ జడ్జ్ పోక్సో కోర్ట్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలకు సమయం మరియు డబ్బు ఆదా అవుతాయి అని అన్నారు. అదేవిధంగా స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైర్ డిపార్ట్మెంట్ వారితో పాఠశాల విద్యార్థినిలకు ఫైర్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థినిలకు ప్రత్యక్షంగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన కృత్యాలను చేసి చూపించారు. అదేవిధంగా జడ్పి హై స్కూల్ గర్ల్స్ నాగర్ కర్నూల్ పాఠశాల విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్, వాలీబాల్, చెస్ బోర్డ్ ,సానిటరీ పాడ్స్, అదేవిధంగా 100 అయిదు రూపాయల కాయిన్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి కి అందించడం జరిగింది .వీటిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కాంత్ రావు డొనేట్ చేయడం జరిగింది. వచ్చేనెల 13 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రమాకాంత్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శృతిదూత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, ఎన్ శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్,రవి కాంత్ రావు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పీ, శ్రీనివాసులు డిఎస్పి, ఆర్టీసీ మేనేజర్ యాదయ్య ,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కృష్ణమూర్తి ,నాగర్ కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేష్, టీచర్లు ,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాల నివారణ చట్టంపై అవగాహన



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 15(వృదయం ప్రతినిధి): మేడిపల్లి ఆశ్రమ పాఠశాలలో శనివారం బాల్యవివాహాల నివారణ చట్టంపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ బాల్యవివాహాలు తీవ్రమైన సామాజిక సమస్య అని, చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. చట్ట ప్రకారం బాల్యవివాహాలు నేరమని, వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు వివరించారు. అలాగే చిన్నారులు ఏదేని ప్రమాదంలో ఉన్నప్పుడు లేదా సహాయం అవసరం ఉన్నప్పుడు సంప్రదించేందుకు 1098 చిన్నారుల సహాయ టోల్ ఫ్రీ నంబర్ పై పూర్తి సమాచారం అందించారు. ఏవైనా సమస్యలు, వేధింపులు లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే 1098 కు కాల్ చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సందేహాలను తీర్చారు. విద్య, భద్రత, ఆరోగ్యం వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. చిన్నారుల హక్కుల పరిరక్షణలో సమాజం మొత్తం కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిడిపిఓ రాధిక, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్



# కుప్పకూలిన క్రిప్టో మార్కెట్..


క్రిప్టో కరెన్సీ గురించి తెలిసే ఉంటుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారుల్ని విశేషంగా ఆకట్టుకుంది. దీనిని భౌతికంగా అందుబాటులో లేని వర్చువల్ లేదా డిజిటల్ కరెన్సీగా చెప్పొచ్చు.ఇది పూర్తిగా ఎలక్ట్రానిక్ రూపంలోనే అందుబాటులో ఉంటుంది. సెంట్రల్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వాలు వంటి వాటి నియంత్రణలో కూడా ఉండదు. ఇది ఇంకా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది. ఈ బిట్ కాయిన్ ధర గత కొన్నేళ్లలో విపరీతంగా పెరిగింది. భారత కరెన్సీలో చూస్తే గత నెలలోనే (అక్టోబర్ 6న) ఇది రూ. 1.10 కోట్లు కూడా దాటింది. అక్కడి నుంచి ఇప్పుడు భారీగా పతనం అవుతోంది. ఇవాళ శుక్రవారం రోజు కూడా ధర ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారు నష్టపోతున్నారని చెప్పొచ్చు. తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో బిట్ కాయిన్ ధర ఇవాళ 4 శాతానికిపైగా పడిపోయి లక్ష డాలర్ల దిగువకు చేరింది. ప్రస్తుతం వార్త రాసే సమయంలో (నవంబర్ 14 రాత్రి 8.30 గంటలకు) ఇది 95 వేల డాలర్ల స్థాయిలో కదలాడుతోంది. భారత కరెన్సీలో చూస్తే ఇది ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో రూ. 4 లక్షలకు పైగా తగ్గి రూ. 84 లక్షల స్థాయిలో ఉంది. అక్టోబర్ 6న గరిష్టాల దగ్గర్నుంచి చూస్తే ఇది ఏకంగా రూ. 25 లక్షలకు పైగా పడిపోయింది. మే నెల తర్వాత బిట్ కాయిన్‌కు ఇదే కనిష్ట ధర. అంటే 6 నెలల కనిష్టానికి పడిపోయిందని చెప్పొచ్చు. ఇక క్రిప్టో మార్కెట్లో చూస్తే అక్టోబర్ ప్రారంభం నుంచి ఏకంగా రూ. 450 బిలియన్ డాలర్లకుపైగా (రూ. 40 లక్షల కోట్ల వరకు) ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతకుముందు అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి గెలిచిన తర్వాత బిట్ కాయిన్ ధర విపరీతంగా పెరిగింది. స్పాట్ బిట్ కాయిన్ ఈటీఎఫ్ ల నుంచి 278 మిలియన్ డాలర్ల నిధులు బయటికి పోవడం క్రిప్టో మార్కెట్‌పై ఒత్తిడి పెంచడంతో బిట్ కాయిన్ ధర భారీగా తగ్గుముఖం పట్టింది. ప్రాఫిట్ బుకింగ్‌కు పాల్పడటం కూడా ధర భారీగా తగ్గేందుకు కారణమైంది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి మరో ప్రధాన కారణంగా నిలిచింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్.. వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు తగ్గుముఖం పట్టాయి. రేట్ల తగ్గింపునకు మరికొంత కాలం పట్టొచ్చని ఫెడ్ అధికారులు కామెంట్స్ చేశారు. దీంతో బిట్ కాయిన్ ధర భారీగా తగ్గింది. యూఎస్ ఈక్విటీ మార్కెట్లలో అస్థిరత సహా కీలక ఆర్థిక నివేదికలు ఆలస్యం కావడం వల్ల కూడా.. పెట్టుబడిదారులు ఎక్కువ రిస్క్ ఉండే ఆస్తుల నుంచి తమ నిధుల్ని ఉపసంహరించుకుంటున్నారు.

## రూ.76,248 కోట్లకు టీఎమ్‌పీవీఎల్ లాభం



టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ ఏకీకృత ఖాతాల ప్రకారం సెప్టెంబరు త్రైమాసికంలో రూ.76,248 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. బ్రిటిష్ అనుబంధ సంస్థ జేఎల్‌ఆర్‌పై సైబర్ దాడి కారణంగా కార్యకలాపాలు ఆగడం ప్రధాన కారణం. 2024–25 ఇదే మూడు నెలల్లో లాభం రూ.3,521 కోట్లుగా ఉంది. ఈసారి జేఎల్‌ఆర్ కార్యకలాపాల నిలిపివేత వల్ల రూ.82,600 కోట్ల లాభం వచ్చిందని ఎక్స్ఛేంజీలకిచ్చిన సమాచారంలో కంపెనీ తెలిపింది. వాణిజ్య వాహనాల వ్యాపార విభజన, బదిలీ వల్ల వచ్చిన లాభం కూడా ఇందులో ఉంది. కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ.83,656 కోట్ల నుంచి రూ.72,349 కోట్లకు తగ్గింది. తగ్గిన జేఎల్‌ఆర్ ఆదాయం : జేఎల్‌ఆర్ ఆదాయం 24.3% తగ్గి 4.9 బిలియన్ పౌండ్ల (దాదాపు రూ.57,200 కోట్ల)కు చేరుకుంది. సైబర్ దాడితో జేఎల్‌ఆర్ ఆర్థిక అంశాలపై ప్రభావం పడింది. ఎబిట్ మార్జిన్ –8.6 శాతంగా నమోదైంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో టాటా ప్యాసింజరు వాహన వ్యాపార ఆదాయం 15.6% వృద్ధితో రూ.13,500 కోట్లకు చేరుకుంది. ప్యాసింజరు వాహనాలు (పీవీ), విద్యుత్‌వాహనాల(ఈవీ) అమ్మకాలు 10.8% పెరిగి 1,44,500 యూనిట్లకు చేరాయి. సైబర్ దాడుల వల్ల జేఎల్‌ఆర్ వినియోగదార్ల సమాచారం లీక్ అయ్యే అవకాశంపై ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చినట్లు టాటా మోటార్స్ గ్రూప్ సీఎఫ్‌ఓ పీబీ బాలాజీ తెలిపారు. ఈఏడాది ఆగస్టులో సైబర్ దాడులు జరగడంతో జేఎల్‌ఆర్ ప్లాంట్లలో తయారీ నిలిపేసిన సంగతి తెలిసిందే.

## వైద్య ప్రమాణాలను మెరుగుపర్చండి



అన్ని దవాఖానలు, బీమా సంస్థలు వైద్య ప్రమాణాలను మెరుగుపర్చాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. దేశంలోని ప్రముఖ దవాఖానలు, ప్రధాన బీమా సంస్థల ప్రతినిధుల తోపాటు, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, భారతీయ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్‌తో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అధ్యక్షతన గురువారం ఓ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య క్లెయిమ్‌ల ఎక్స్చేంజ్‌ను వేగవంతం చేయడం, నగదురహిత క్లెయిమ్‌ల ప్రక్రియ సజావుగా సాగేలా చూడటంతోపాటు, కామన్ ఎంపానెల్‌మెంట్ నిబంధనల్ని పాటిస్తూ ప్రామాణిక వైద్యచికిత్స ప్రోటోకాల్స్‌ను రూపొందించాలని ఆయా రిప్రజెంటేటివ్‌లకు నాగరాజు సూచించినట్టు శుక్రవారం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వైద్య రంగంలో పెరుగుతున్న ఖర్చులు, ప్రీమియం ధరలపైనా చర్చ జరిగింది. ఈ క్రమంలోనే ఆరోగ్య సంరక్షణ సేవలు అందరికీ అందుబాటు ధరల్లో లభించేందుకు కృషి చేయాలని ఫైనాన్స్ మినిస్ట్రీ కోరింది. ఆరోగ్య బీమా పాలసీదారులకు పారదర్శక, ప్రభావవంతమైన సేవలు అందించాలని బీమా సంస్థలకు నాగరాజు సూచించారు. దవాఖానలు, బీమా సంస్థలు పరస్పర సహకారంతో పనిచేయాలని కూడా కోరారు.

## యాపిల్‌ను వీడనున్న టిమ్ కుక్..



ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ, ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్ ను టిమ్ కుక్ త్వరలోనే వీడే అవకాశం కనిపిస్తోంది. టిమ్ కుక్ ఈ నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన యాపిల్ సీఈవో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలుస్తోంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? అన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా ఎవరు రానున్నారు..? అన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో సీఈవో రేసులో సంస్థలో పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జాన్ ప్రస్తుతం యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టిమ్ కుక్ తర్వాత ఆ అత్యున్నత పదవిని చేపట్టబోయే వ్యక్తి జాన్ టర్నస్‌గా ప్రచారం జరుగుతోంది. జాన్ దాదాపు 24 సంవత్సరాలుగా యాపిల్‌లో ఉంటూ.. కీలక పదవులను చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. యాపిల్ సీఈవోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిక్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే. 2011లో టిమ్ కుక్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేశారు. ఆయన నాయకత్వంలో కంపెనీ తన ఉత్పత్తి శ్రేణిని భారీగా విస్తరించింది. టిమ్ కుక్ యాపిల్ ఆపరేషనల్ మాస్టర్ మైండ్ అయితే.. జాన్ టర్నస్ హార్డ్‌వేర్ ఆర్కిటెక్ట్. టర్నస్ 2001 లో యాపిల్‌లో చేరారు. ఆయనకు టిమ్ కుక్ దగ్గర మంచి పేరు ఉంది. అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశం గురించి టిమ్ కుక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

## జీరో కమీషన్ మోడల్ తీసుకొచ్చిన ఫ్లిప్‌కార్ట్



దేశీయ ఈ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కీలక ప్రకటన చేసింది. రూ. 1,000 కంటే తక్కువ ఖరీదైన అన్ని ఉత్పత్తులపై జీరో కమిషన్ మోడల్ అందిస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది.ఫ్లిప్‌కార్ట్‌తో పాటుదాని అనుబంధ కంపెనీ షాప్సీ ప్లాట్‌ఫామ్‌కు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. షాప్సీ ప్లాట్‌ఫామ్‌లో ఏ ఉత్పత్తి కొనుగోలు చేసినా జీరో కమిషన్ అమలవుతుందని పేర్కొంది. దీనివల్ల తమ కస్టమర్లకు సరసమైన ధరలో ఉత్పత్తులను అందించాలని భావిస్తున్నామని, అంతే కాకుండా ఈ అప్‌డేట్ చేసిన స్ట్రక్చర్ కారణంగా వ్యాపార నిర్వహణ ఖర్చులు 30 శాతం మేర తగ్గుతాయని ఫ్లిప్‌కార్ట్ అభిప్రాయపడింది. దేశీయ ఎంఎస్ ఎంఈ రంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం దేశ జీడీపీలో దాదాపు 30 శాతం ఈ రంగం వాటాయే ఉంది. స్థానికంగా వృద్ధి చెందుతున్న బ్రాండ్లు మరింత నమ్మకంతో డిజిటల్ ఎకానమీలోకి అడుగు పెట్టేందుకు ఈ విధానం ఊతమిస్తుంది. కస్టమర్లకు చౌక ధరలకే ఉత్పత్తులు లభిస్తాయని ఫ్లిప్‌కార్ట్ సీనియర్ వైస్–ప్రెసిడెంట్ సాకేత్ చౌదరీ పేర్కొన్నారు.

## డిజిటల్ డేటాకు మరింత రక్షణ.. డీపీడీపీ నిబంధనలు నోటిఫై చేసిన కేంద్రం



ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సమాచారమే అత్యంత కీలకం. ఒకరి వ్యక్తిగత వివరాలు తెలిస్తే చాలు సైబర్ మోసగాళ్లు బురిడి కొట్టించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారు. పూర్తిగా డేటాపై ఆధారపడి జీవిస్తున్న ప్రపంచంలో వ్యక్తుల సమాచారానికి ప్రాధాన్యత ఇస్తూ కేంద్రప్రభుత్వం 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ (డీపీడీపీ)'ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి శుక్రవారం ప్రభుత్వం నిబంధనలను విడుదల చేసింది. ఈ చట్టం చాలా కఠినంగా ఉండనుంది. వ్యక్తిగత సమాచారం లీక్ చేసిన కంపెనీలకు ఏకంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. తాజాగా నోటిఫై చేసిన నిబంధనల ప్రకారం, దేశంలో 2 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఈ–కామర్స్ కంపెనీలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, 50 లక్షలకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు తమ యూజర్లు మూడేళ్లుగా లాగ్–ఇన్ అవ్వకపోవడం లేదా సేవలను ఉపయోగించకపోతే వారి వ్యక్తిగత డేటాను తొలగించాలని ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. వారి వ్యక్తిగత డేటా తొలగిస్తున్నట్టుగా కంపెనీలు తమ యూజర్లకు 48 గంటల ముందు సమాచారమివ్వాలి. కంపెనీలు తాము ఏ డేటాను, ఎందుకు సేకరిస్తారనే విషయాన్ని యూజర్లకు స్పష్టంగా తెలియజేయాలి. స్పష్టమైన అనుమతిని పొందాలి. యూజర్లు ఎప్పుడైనా తమ అనుమతిని ఉపసంహరించుకునే వీలుంటుంది. ఈ అంశంపై ఫిర్యాదు చేయాలనుకుంటే నలుగురు సభ్యులతో న్యూఢిల్లీ కేంద్రంగా ఆన్‌లైన్ ద్వారా పనిచేసే డేటా ప్రొటెక్షన్ బోర్డ్ (డీపీబీ)కి ఫిర్యాదు చేయవచ్చు. చట్ట ప్రకారం అవసరమైతే తప్ప, కంపెనీలు ఇకపై అవసరం లేనప్పుడు వ్యక్తిగత డేటాను తొలగించాలి. ఒకవేళ డేటా ఉల్లంఘన జరిగితే, కంపెనీలు యూజర్లకు, డీపీబీకి 72 గంటల్లోపు తెలియజేయాలి. డేటా లీక్ గురించి, దాని ప్రభావంపై వివరణ ఇవ్వాలి. యూజర్లు సురక్షితంగా ఉండటానికి తీసుకోవలసిన చర్యలను వివరించాలి.

## మ్యాక్స్‌వెల్ కు బిగ్ షాక్.. పంజాబ్ కింగ్స్ సంచలన నిర్ణయం!



ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ స్టార్ ఆటగాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను రిటైన్ చేయకుండా విడుదల చేసి అభిమానులను ఆశ్చర్యపరిచింది. మ్యాక్స్‌వెల్‌తో పాటు ఆరోన్ హార్డీ, కుల్‌దీప్ సేన్, విష్ణు వినోద్‌లను కూడా జట్టు వదిలించుకుంది.ఒకప్పుడు తన విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్లను బెంబేలెత్తించిన మ్యాక్సీ గత కొన్ని సీజన్లలో ఆకట్టుకోలేకపోయాడు. ఈ నిర్ణయం జట్టు వ్యూహంలో మార్పులకు సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు. 2025 ఐపీఎల్ సీజన్‌లో మ్యాక్స్‌వెల్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనార్హం. 7 మ్యాచ్‌లలో కేవలం 47 పరుగులు మాత్రమే చేయగలిగాడు, ఇది అతని పేలవ ఫామ్‌ను సూచిస్తుంది. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లలో చెలరేగిన మ్యాక్సీ ఇటీవలి కాలంలో స్థిరత్వం కోల్పోయాడు. ఈ నేపథ్యంలో, పంజాబ్ కింగ్స్ అతనిని భారంగా భావించినట్లు సమాచారం.మ్యాక్స్‌వెల్ విడుదల ఐపీఎల్ వేలంలో కొత్త డైనమిక్స్‌ను తీసుకురానుంది. అతని అనుభవం, ఆల్‌రౌండ్ సామర్థ్యాలు ఇతర జట్లను ఆకర్షించే అవకాశం ఉంది. అయితే, అతను మళ్లీ ఫామ్‌లోకి రాగలడా అనే ప్రశ్న అభిమానులను వెంటాడుతోంది. ఈ నిర్ణయం మ్యాక్స్‌వెల్ కెరీర్‌లో కీలక మలుపుగా మారవచ్చని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.పంజాబ్ కింగ్స్ ఈ సంచలన నిర్ణయంతో జట్టులో యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత సీజన్లలో ప్లే ఆఫ్స్‌కు చేరుకోలేకపోయిన పంజాబ్, ఈసారి బలమైన జట్టును నిర్మించేందుకు సన్నద్ధమవుతోంది. మ్యాక్స్‌వెల్ లాంటి సీనియర్ ఆటగాడిని వదిలించుకోవడం రిస్క్ అయినప్పటికీ, ఇది జట్టు భవిష్యత్తు వ్యూహంలో భాగమని ఫ్రాంచైజీ వర్గాలు సూచిస్తున్నాయి.

## భారత పేసర్ బుమ్రా బౌలింగ్‌పై డేల్ స్టెయిన్ ప్రశంసలు



భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపై దక్షిణాఫ్రికా దిగ్గజ బౌలర్ డేల్ స్టెయిన్ ప్రశంసల వర్షం కురిపించాడు. భారత్–దక్షిణాఫ్రికా తొలి టెస్టులో బుమ్రా (5/27) ప్రదర్శన అద్భుతమని, ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై ఎలా బౌలింగ్ చేయాలో అతడు చేసి చూపించాడని కొనియాడాడు. బుమ్రా బౌలింగ్ శైలి ఈ పిచ్‌పై రాణించాలనుకునే బౌలర్లందరికీ ఒక 'బ్లూప్రింట్' లాంటిదని అభిప్రాయపడ్డాడు. బుమ్రా ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా కేవలం 159 పరుగులకే కుప్పకూలిన విషయం తెలిసిందే.జియోస్టార్ 'క్రికెట్ లైవ్' కార్యక్రమంలో స్టెయిన్ మాట్లాడుతూ బుమ్రా కేవలం వికెట్లు తీయడం వల్లే కాదు, అతడు బంతులు వేసిన విధానాన్ని గమనిస్తే అదే సరైన పద్ధతి అని అర్థమవుతుంది. షార్ట్ పిచ్ బంతులు వేయకుండా, హాఫ్ వాలీలు విసరకుండా, వికెట్లను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేశాడు. దక్షిణాఫ్రికా బౌలర్లు కూడా ఇదే ప్రణాళికను అనుసరిస్తే ఫలితం ఉంటుంది అని విశ్లేషించాడు.బుమ్రా పేరు వింటేనే బ్యాటర్లలో ఒక రకమైన భయం ఉంటుంది. అతడి స్పెల్‌ను ఎలాగైనా ఎదుర్కొని, వికెట్ ఇవ్వకూడదని ప్రయత్నిస్తారు. కానీ అతడు ప్రతి స్పెల్‌లో కీలక వికెట్లు తీసి ఇతర బౌలర్లకు అండగా నిలుస్తాడు. కేవలం బంతి వేసే విధానమే కాదు, అతడి పేరుకే వికెట్లు పడతాయి అని స్టెయిన్ పేర్కొన్నాడు.మరో పేసర్ మహ్మద్ సిరాజ్ పైనా స్టెయిన్ ప్రశంసలు కురిపించాడు.సిరాజ్ ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటాడు. కెప్టెన్ బంతి ఇచ్చిన ప్రతిసారీ తన పూర్తి సామర్థ్యంతో బౌలింగ్ చేస్తాడు. ఈ మ్యాచ్‌లో ఒక ఎండ్ నుంచి సహకారం లభించకపోయినా, మరో ఎండ్‌కు మారి రివర్స్ స్వింగ్‌తో రెండు వికెట్లు తీశాడు. అతడి పోరాట పటిమ, గుండె ధైర్యమే అతడిని ప్రత్యేకంగా నిలుపుతాయి అని స్టెయిన్ వివరించాడు.

## రెండో టెస్టుకూ రబడ డౌటే



భారత పర్యటన ఆరంభ పోరులోనే దక్షిణాఫ్రికాకు పెద్ద షాక్ తగిలింది. ట్రైనింగ్ సెషన్‌లో గాయపడిన ప్రధాన పేసర్ కగిసో రబడ తొలి టెస్టుకు దూరమయ్యాడు.పక్కటెముకల గాయంతో అందుబాటులో లేని స్పీడ్‌స్టర్ రెండో మ్యాచ్‌లోనూ ఆడడం సందేహమే అనిపిస్తోంది. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న రబడ కోలుకునేందుకు సమయం పట్టనుంది. దాంతో.. గువాహటి మ్యాచ్‌లోపు ఈ పేస్ గన్ ఫిట్‌నెస్ సాధించాలని సఫారీ టీమ్ గట్టిగా కోరుకుంటోంది. ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్న మొదటి టెస్టుకు దూరమైన రబడ ఆరోగ్యం గురించి టీమ్ మేనేజర్ మాట్లాడాడు. 'మంగళవారం తొలి శిక్షణ శిబిరంలో రబడ గాయపడ్డాడు. బుధవారం ఉదయం అతడికి స్కానింగ్ పరీక్షలు జరిపాం. గురువారం రబడకు ఫిట్‌నెస్ టెస్టు జరిపాం. కానీ, అతడు సౌకర్యంగా కనిపించలేదు. కాబట్టే మొదటి టెస్టుకు అతడిని తీసుకోలేదు. ప్రస్తుతం రబడను వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. మా జట్టుకు ప్రధాన అస్త్రమైన అతడు రెండో టెస్టులోపు కోలుకుంటాడని ఆశిస్తున్నా' అని సఫారీ టీమ్ మేనేజర్ వెల్లడించాడు.

## అదరగొట్టిన ఇషా.. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పతకం కైవసం



భారత షూటర్, తెలంగాణకు చెందిన ఇషా సింగ్ గురి అదిరింది. వరల్డ్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో తొలిసారిగా వ్యక్తిగత విభాగంలో పతకాన్ని గెలిచింది. ఈజిప్ట్‌లో జరుగుతున్న టోర్నీలో ఇషా మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో బ్రాంజ్ మెడల్ సాధించింది. ఫైనల్‌లో 30 పాయింట్స్ తో మూడో స్థానం నిలిచింది. కొరియాకు చెందిన జియిన్ యాంగ్(40) గోల్డ్ మెడల్, చైనా షూటర్ క్వియాన్‌జున్ యావో(38) సిల్వర్ మెడల్ సాధించారు. మరోవైపు పారిస్ ఒలింపిక్స్ డబుల్ మెడలిస్ట్ మను బాకర్ పతకం గెలవలేకపోయింది. 23 స్కోరుతో 5వ స్థానంతో సరిపెట్టింది. ఇషాకు వరల్డ్ చాంపియన్‌షిప్‌లో వ్యక్తిగత విభాగంలో ఇదే తొలి మెడల్ అయినప్పటికీ టీమ్ ఈవెంట్‌లో మాత్రం ఇప్పటికే ఆమె ఖాతాలో రెండు బంగారు పతకాలు ఉన్నాయి. 2023 ఎడిషన్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్, మహిళల టీమ్ ఈవెంట్లలో ఆమె గోల్డ్ మెడల్ సాధించింది.

## వైభవ్ సూర్యవంశీ ఊచకోత



ఆసియాకప్ రైజింగ్ స్టార్స్ 2025లో యంగ్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ .. యూఏఈ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 32 బంతుల్లోనే శతక్కొట్టాడు.ఏడాపెడా ఫోర్లు, సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించాడు. ఆసియా రైజింగ్ స్టార్స్ 2025లో భాగంగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లోనే అతడు ఈ ఫీట్ సాధించాడు. మొత్తంగా 42 బంతుల్లో 144 రన్స్ స్కోరు చేశాడు. ఇందులో 15 సిక్స్‌లు, 11 ఫోర్లు ఉన్నాయి. వైభవ్ విధ్వంసంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోరు చేసింది. 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 297 పరుగులు చేసింది. ఇదివరకు ఐపీఎల్‌లో విధ్వంసం సృష్టించిన వైభవ్.. ఇతర టోర్నీల్లోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ జితేశ్ శర్మ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ప్రియాన్ష్ ఆర్యతో కలిసి బ్యాటింగ్ ప్రారంభించిన వైభవ్.. పెను విధ్వంసం సృష్టించాడు. ఓ పక్క మిగతా బ్యాటర్లు ఔట్ అవుతున్నా.. అతడు మాత్రం ఆగలేదు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. ఆయాన్ ఖాన్ వేసిన మూడో ఓవర్‌లో వరుసగా 4, 6, 6 బాదేసిన 14 ఏళ్ల వైభవ్.. ఆ తర్వాత జవదుల్లా బౌలింగ్‌లో మూడు ఫోర్లు, ఓ సిక్స్ రాబట్టాడు. రోహిద్ ఖాన్ వేసిన ఆరో ఓవర్‌లో రెండు బౌండరీలు కొట్టి.. 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. హాఫ్ సెంచరీ తర్వాత కూడా వైభవ్ జోరు కొనసాగించాడు. ఫరాజుద్దీన్ బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4 కొట్టాడు. ఆ తర్వాతి ఓవర్‌లో హ్యాట్రిక్ సిక్స్‌లు బాది.. 98 పరుగులకు చేరుకున్నాడు. ముహమ్మద్ అర్ఫాన్ వేసిన పదో ఓవర్‌లో మరో ఫోర్ కొట్టి.. 32 బంతుల్లో మూడంకెల మార్కు చేరుకున్నాడు. ఆ తర్వాత కూడా జోరు కొనసాగించిన అతడు.. చివరకు 12.3 ఓవర్ల వద్ద మూడో వికెట్‌గా ఔట్ అయ్యాడు. అప్పటికి భారత్ స్కోరు 195/3 కావడం గమనార్హం. మొత్తంగా ఈ మ్యాచ్‌లో అతడు 42 బంతుల్లో 144 పరుగులు స్కోరు చేశాడు. కెప్టెన్ జితేశ్ శర్మ సైతం మెరుపులు మెరిపించాడు.

# చక్కని ఆరోగ్యం

## దంతాల సంరక్షణ ఇలా...

జగిత్యాల నవంబర్ 14 (శ్రీనివాస్ వుదయం ప్రతినిధి) నోరు మంచిదయితే ఊరు మంచిదయితుందో లేదో కానీ మన నోరు శుభ్రంగా ఉంటే మాత్రం ఆరోగ్యం ఖచ్చితంగా ఉంటుంది అందుకే దంతాల విషయంలో చాలా కేర్ తీసుకోవాల్సి ఉంటుంది బ్రషింగ్ శ్రద్ధగా సరైన పద్ధతిలో చేయాలి ఆదరా బాధరగా చేయకూడదు అన్ని వర్గాల ప్రజల్లో ప్రజా దంత వైద్యునిగా పేరొందిన జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్య శాల డెంటల్ సర్జన్ ఇంప్లాంటా లజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్ దంత వ్యాధులపై సందేహాలు సమాధానాలు ఇలా వివరించారు

***మొదట్లోనే గుర్తించాలి***..పంటినొప్పి చిగుళ్ల లోంచి రక్తం రావడం సమస్య లను లైట్ గా తీసుకోవద్దు ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా దంత వైద్యుడిని సంప్రదించాలి మనం నోరారా నవ్వాలన్నా ఆహారం సరిగా నములాలన్నా ఆఖరికి స్పష్టంగా మాట్లాడాలన్నా దంతాలు ఆరోగ్యంగా ఉండాలి

***పిప్పి పన్ను***... పైకి కనిపించకుండా పిప్పి పన్ను పెట్టె భాధ మామూలు గా ఉండదు పిప్పి పన్ను అనేది ఒక రకమైన చిగుళ్ల వ్యాధి మెల్ల మెల్లగా అన్ని దంతాల మీద ప్రభావం చూపిస్తుంది పళ్ళు ఊడిపోయే 90 శాతం మంది లో ఇదే కారణం అవుతుంది ఉదయం సాయంత్రం బ్రష్ చేసుకోక పోతే నోట్లో ఉండే బ్యాక్టీరియా తయారవుతుంది ధీంతోనే పిప్పి పన్నులు తయారవుతాయి మొదటి దశలో గుర్తిస్తే సిమెంట్ ఫిల్ చేస్తే సరిపోతుంది ఆలస్యం చేస్తే తొలగించాల్సి వస్తుంది

***జింజివైటిస్*** ...చిగుర్ల చివరలు ఎర్రగా అయి కొద్దిగా వాపు కనిపిస్తుంది భాధ పెట్టె నొప్పి ఉండదు ఈ స్టేజి లో డాక్టర్ ను కలిస్తే ఇబ్బంది పెద్దగా కాకుండా చూసుకోవచ్చు.

***ఫిరియో డాంట్రైటీస్***....ఈ దశలో చిగుళ్ల నుంచి రక్తం ఎక్కువ కనిపిస్తుంది పళ్ళ మధ్య సందులు వస్తాయి చిగురు వాసి నొప్పిగా ఉంటుంది పళ్ళు బాగా వదులు అవుతాయి ఆహారం నములడం కష్టంగా ఉంటుంది అంటే సమస్య పంటి బేస్ వరకు పాకిందని అర్థం

మొదటి స్టేజి లోనే చికిత్స తీసుకుంటే సమస్య ను అరికట్టవచ్చు.

***డెంటల్ ఇంప్లాంట్స్***...డెంటల్ ఇంప్లాంట్స్ అంటే పక్క పళ్ళను వేటినీ ముట్టుకోవాల్సిన అవసరం లేకుండా పన్ను ఊడిన చోటనే కొత్త గా కృత్తిమ దంతాన్ని అమర్చే సమర్థ విధానం ఇందులో దంతం ఊడిన ప్రదేశం లో ఎముక లోకి ఒక మర సీల వంటి ఇంప్లాంట్ ను బిగించి అది స్థిరంగా కుదురుకున్న తరువాత దాని మీద దంతాన్ని అమర్చడం చూడడానికి ఇది అచ్చం ఒరిజినల్ పన్ను లాగే ఉంటుంది ఒక సారి ఇంప్లాంట్ అమరిస్తే తీసి పెట్టికోవడం వంటి ఇబ్బందులు ఏమీ ఉండవు అందుకే ఇంప్లాంట్ ప్రక్రియ కు ఆదరణ పెరిగింది.

***సీనియర్ సిటిజెన్స్ కు జాగ్రత్తలు***...వృద్ధాప్యం వచ్చిన తరువాత దంతాల






సమస్యలు పట్టించుకోక పోవడంతోనే పళ్ళు ఊడిపోతాయి విటమిన్ డి లోపం వల్ల కూడా దంతాలు చిగుళ్ళు దెబ్బ తింటాయి బ్లడ్ క్యాన్సర్ బోన్ క్యా న్సర్ లను కూడా దంతాల సమస్య తోనే ముందుగా తెలుసు కుంటే చికిత్స పొందే వీలుంటుంది వదు లైన దంతా లను కూడా గట్టిగా చేసుకునే చికిత్స ఉంది గుట్కా పాన్ పొగాకు ఉత్పత్తు లను మానివేస్తే నోటి క్యా న్సర్ రాకుండా చూసుకోవాలి ఆల్కహాల్ తో పాటు తీసుకునే శీతల పానీయాలు జంక్ ఫుడ్ కూడా ప్రమాదమేనని డాక్టర్ హరి విక్రమ్ వివ రించారు.

## రెగ్యులర్‌గా కాఫీ తాగొచ్చా?



కాఫీని ఇష్టపడని వారు ఎవ రుంటారు. చాలా మందికి కాఫీ అంటే చాలా ఇష్టం.. ప్రతి రోజూ ఎంతో ఇష్టంగా కాఫీ తాగుతుం టారు. మరీ ముఖ్యం గా కొంత మందికి ఉదయం లేచిన వెంటనే కప్పు కాఫీ తాగనిదే అసలు ఆ రోజే గడవనట్లు ఉంటుంది అంటుం టారు. ఇంకొంత మంది మధ్యాహ్నం తాగుతుం టారు. అయితే అసలు కాఫీ ఏ టైమ్ లో తాగాలి. కాఫీ అంటే చాలా మందికి ఇష్టం. కొందరు రోజులో ఒకసారి కాఫీ తాగితే, మరికొందరు కనీసం రోజులో రెండు లేదా మూడు సార్లు ఎంతో ఇష్టంగా కాఫీ తాగుతుం టారు. అయితే తాజాగా కాఫీ గురించి వైద్యులు షాకింగ్ విషయాలు వెల్లడించారు. కాఫీ లో కెఫిన్ ఎక్కువగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే ఇది మన శరీ రంలోకి వెళ్లడానికి దాదాపు 20 నిమిషాలు పడుతుందంట. అలాగే కాఫీ తాగడం వలన చురుకుదనం పెరగడమే కాకుండా అనేక ప్రయోజనాలు ఉన్నయాంట. అయితే కొంత మంది చాలా ఇష్టంగా మధ్యాహ్నం కాఫీ తాగుతుంటారు. అయితే ఇది ఆరోగ్యా నికి మంచిదే అంటున్నారు వైద్యులు. ఎందుకంటే. చాలా మందికి తిన్న తర్వాత ఎక్కువగా నిద్ర వస్తుంటుంది. కాఫీతో ద్రాక్ష పండు, నారింజ వంటి సిట్రస్ పండ్లను కల పవద్దు. అలా చేయడం వల్ల శరీరంలో ఆమ్లత్వం పెరుగు తుంది. ఇది జీర్ణ సమస్యలను కూడా కలిగిస్తుంది. అలాగే మీరు ఎప్పుడైనా ఎర్ర మాంసం తింటే, పొరపాటున కాఫీ తాగకూడదు. దీనివల్ల మాంసం జీర్ణం కావడం ఆలస్యం అవు తుంది. ఎర్ర మాంసం ఐరన్ శోషణలో కూడా సమస్యలు వస్తాయి. కాఫీ తాగడం వల్ల మైండ్ ఫ్రెష్‌గా ఉంటుంది. అంతే కాకుండా దాని వలన మూడ్ సెట్ అవుతుంది. మూడ్ ఆఫ్‌కు కాఫీ మంచి ఔషధంగా పని చేస్తుంది. చాలా మంది డల్‌గా ఉంటూ ఉంటారు. ఆ సమయంలో చిన్న కప్పు కాఫీ తాగినా కూడా మూడ్ సెట్ అవుతుంది. అంతే కాకుండా అది చాలా ఉత్సాహంగా ఉంటుందంట. కాఫీ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. దాదాపు ప్రతి ఇంట్లో కాఫీ లేకుండా ఒక్క రోజు కూడా గడవదు. చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.

## ఈ గింజలు నానబెట్టి నీళ్లు తాగుతున్నారా?

మెంతి గింజలను సుగంధ ద్రవ్యాల మాదిరి వంటల్లోనూ ఉపయోగిస్తారు. అందుకే ప్రతి ఇంటి వంగ గదిలో ఇవి ఉంటాయి. మెంతులు ఆహార రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. మహిళల ముఖ్యంగా మెంతి గింజలు నానబెట్టిన నీళ్లు పలు ఆరోగ్య సమస్యల నివారణకు భలేగా ఉప యోగపడతాయి. మెంతుల్లోని ఫైటోఈస్ట్రోజెన్ భాగాలు మహిళల హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. మెంతి గింజలు క్రమరహిత పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ కి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మెంతులు రుతుక్రమంలో వచ్చే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తాయి. మెంతులు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి తలనొప్పి, కడుపునొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తాయి.



మెంతులు పాలిచ్చే మహిళలు తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. మెంతులు కడుపు నిండిన అనుభూతిని కలిగించడంలో సహాయపడతాయి. జీవక్రియను పెంచుతాయి. తద్వారా బరువు నియంత్రణలో సహాయపడతాయి. మెంతుల్లోని యాంటీఆక్సిడెంట్లు చర్మ కాంతిని పెంచుతాయి. మొటిమలను తగ్గిస్తాయి. జుట్టు రాలడం, చుండ్రును తగ్గిస్తాయి. మెంతి గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తంలో చక్కెరను సమతుల్యం చేయడానికి సహాయపడతాయి. ఇది పిసిఎస్ఒ లో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మెంతుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఆమ్లత్వం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.

## బీపీ ఉన్న వారు అల్లం టీ తాగవచ్చా?



టీ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా టీ తాగు తుంటారు. ఇక శీతాకాలం వస్తే చాలు , ఎక్కువ మంది అల్లం టీ తాగడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. అయితే అల్లం టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది చలికాలంలో వచ్చే దగ్గు, జులుబు, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది. టీ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. ఇక శీతాకాలం వస్తే చాలు , ఎక్కువ మంది అల్లం టీ తాగడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. అయితే అల్లం టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది చలికాలంలో వచ్చే దగ్గు, జులుబు, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది. అందుకే చాలా మంది దీనిని ఎక్కువ తాగుతారు. అయితే కొందరిలో ఒక పెద్ద డౌట్ ఉంటుంది. అది ఏమిటంటే? బీపీ ఉన్న వారు అల్లం టీ తాగవచ్చునా? లేదా ఇది తాగడం వలన ఏవైనా సమస్యలు తలెత్తు తాయా? ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక రక్తపోటు సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో వీరు అల్లం టీ తాగే విషయంలో కాస్త గందరగోళానికి గురి అవుతుంటారు. కొంద రేమో అల్లం టీ తాగడానికి ఇంట్రెస్ట్ చూపితే, మరికొంత మంది మాత్రం అల్లం టీకి చాలా దూరం ఉంటారు. మరి అసలు అధిక రక్తపోటుతో బాధపడే వారు అల్లం టీ తాగవచ్చా? దీని గురించి ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారంటే? నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ఓ అధ్యయనం చేసింది. దానిలో అల్లం టీ ఆరోగ్యానికి చాలా మంచిదని వెల్లడైనట్లు సమాచారం. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ 18 సంవత్సరాలు పైబడిన5వేల మందిని తీసుకొని అందులో అల్లం, టీ తాగని వారిని, అల్లం టీ తాగావారిపై కొన్ని రోజుల పాటు పరీక్షలు చేయగా అందులో అల్లం టీ తాగే వారికే మంచి ఫలితం లభించిందంట. అల్లం టీ తాగని వారితో పోలీస్తే , అల్లం టీ తాగేవా రిలో అధిక రక్తపోటు దాదాపు 8.4% తగ్గినట్లు వారు తెలిపారు. అందువలన అధిక రక్తపోటు సమస్యతో బాధపడే వారు అల్లం టీ తాగడం ఆరోగ్యానికి మంచిదంట. కానీ దీనిని అతిగా తీసుకోకూడదు అని చెబుతు న్నారు ఆరోగ్య నిపుణులు. అయితే అల్లం టీ ప్రత్యేకంగా తాగాల్సిన పని లేదు, అల్లాన్ని కొద్ది మొత్తంలో ఏ రూపంలో తీసుకున్నా అది శరీరానికి మేలు చేస్తుందంట. అల్లం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వ్యాధి నిరోధక సమ్మేళనాలు ఇందులో ఎక్కువగా ఉంటాయి.

## 60 ఏళ్లలోనూ యవ్వనంగా కనిపించాలా?

దానిమ్మ తినడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. చాలా మంది దానిమ్మ జ్యూస్ కూడా తాగడానికి ఇష్టపడతారు. అంతేకాకుండా ఇది మన చర్మానికి కూడా చాలా ప్రయోజనక రంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులోని పోషకాలు వృద్ధాప్యాన్ని నివారించడంలో సహాయ పడ తాయి. కాబట్టి చక్కని చర్మ కాంతి కోసం దానిమ్మ తప్పనిస రిగా తీసుకోవాలి. దానిమ్మ తినడం ఆరో గ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. చాలా మంది దానిమ్మ జ్యూస్ కూడా తాగడానికి ఇష్టపడతారు. అంతేకాకుండా ఇది మన చర్మానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులోని పోషకాలు వృద్ధాప్యాన్ని నివా రించడంలో సహాయపడ తాయి. కాబట్టి చక్కని చర్మ



కాంతి కోసం దానిమ్మ తప్పనిసరిగా తీసుకోవాలి. దానిమ్మలో పాలీఫెనాల్స్, ప్యూనికాలాజిన్లు ఉంటాయి. ఈ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు కాలుష్యం, సూర్యకాంతి వల్ల కలిగే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. రాడికల్స్ కణాలను దెబ్బతీయడం ద్వారా అకాల వృద్ధాప్యానికి కారణమవుతాయి. దానిమ్మపండు ముడతలు, ఫైన్ లైన్లను నియంత్రించడంలో సహాయపడుతుంది. నష్టాన్ని నివారిస్తుంది. దానిమ్మపండులో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి చర్మ స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి అవసరమైన కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. దానిమ్మలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో ప్రోటీన్, ఫోలేట్, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. దానిమ్మలో అధిక ఐరన్ శాతం ఉండటం వల్ల, రక్తహీనతతో బాధపడేవారికి ఇది చాలా ప్రయోజనక రంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దానిమ్మ చర్మానికి మాత్రమే కాకుండా గుండె, మెదడు, జీర్ణవ్యవస్థకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. దానిమ్మ చర్మ కణాలను లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. సహజ తేమను నిర్వహి స్తుంది. చర్మం పొడిబారకుండా నిరోధిస్తుంది. ఇది శరీరం నుంచి విషాన్ని తొలగించడం ద్వారా మొటిమలు, నీరసాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## చలి కాలంలో జామ తినొచ్చా!

పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో అందరికీ తెలిసిందే. ప్రతి పండు మన ఆరోగ్యానికి ఎంతో కొంత ఖచ్చితంగా మేలు చేస్తుంది. అందుకే చాలామంది తమ రోజును పండ్లతో ప్రారంభిస్తారు. దాదాపు అన్ని పండ్లు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనాలను అందిస్తాయి. ఇందులో ముఖ్యమైన పండ్లలో జామ ఒకటి.. పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో అందరికీ తెలిసిందే. ప్రతి పండు మన ఆరోగ్యానికి ఎంతో కొంత ఖచ్చితంగా మేలు చేస్తుంది. అందుకే చాలామంది తమ రోజును పండ్లతో ప్రారంభిస్తారు. దాదాపు అన్ని పండ్లు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనాలను అంది స్తాయి. ఇందులో ముఖ్యమైన పండ్లలో జామ ఒకటి. జామ రుచికి భలేగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి, ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఎ, బి6, ఫోలేట్ పుష్కలంగా ఉంటా యి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. జామలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది శీతాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇది జలుబు, దగ్గు వంటి ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి కూడా మిమ్మల్ని రక్షిస్తుంది. జామలో ఉండే పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. జామలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఎంపిక. జామలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం కలిగించి ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది.






# సినిమా




## వంద కోట్ల డెబ్యూ.. ఎక్కడికి వెళ్లిపోయాడు?



తొలి సినిమాతోనే వంద కోట్ల వసూళ్లు రాబట్టడం అన్నది ఎంత పెద్ద బ్యాగ్రౌండ్ ఉన్న హీరోకైనా చాలా పెద్ద టార్గెట్టే. 'ఉప్పెన' సినిమాతో ఈ సెన్సేషనల్ ఫీట్ సాధించాడు వైష్ణవ్ తేజ్. ఆ సినిమా సక్సెస్ క్రెడిట్లో హీరోకు మేజర్ షేర్ ఇవ్వలేం కానీ.. డెబ్యూలోనే తన పేరు మీద వంద కోట్ల సినిమా ఉండడం మాత్రం తనకు పెద్ద ప్లస్ అనడంలో సందేహం లేదు. కానీ 'ఉప్పెన'తో వచ్చిన హైప్‌ను అతను సరిగా ఉపయోగించుకోలేకపోయాడు. వైష్ణవ్ రెండో చిత్రం 'కొండపొలం' దారుణమైన ఫలితాన్నందుకుంది. మూడో చిత్రం 'రంగ రంగ వైభవంగా', నాలుగో మూవీ 'ఆదికేశవ' ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అయ్యాయి. తొలి సినిమాతో వచ్చిన పేరు, మార్కెట్ మొత్తాన్ని తర్వాతి మూడు సినిమాలు తుడిచిపెట్టేసి వైష్ణవ్‌ను నేల మీదికి తెచ్చేశాయి.

దీంతో తర్వాత ఎలాంటి సినిమా చేయాలనే విషయంలో అయోమయంలో పడిపోయాడీ మెగా కుర్రాడు. 'ఆది కేశవ' రిలీజై రెండేళ్లు కావస్తోంది. ఇప్పటిదాకా తన తర్వాతి సినిమాను వైష్ణవ్ ప్రకటించలేదు. అసలు ఈ రెండేళ్లలో తన కొత్త సినిమా గురించి ఏ కబురూ వినిపించకపోవడం ఆశ్చర్యకరం. మరీ ఇంత గ్యాప్ తీసుకుంటే ప్రేక్షకులు హీరోను మరిచిపోయే అవకాశముంది. కొత్త సినిమాకు బజ్ క్రియేట్ చేయడం కూడా కష్టమే. ఈ రెండేళ్లలో ఒక్క కథను కూడా ఓకే చేసి ముందుకు తీసుకెళ్లకపోయాడంటే వైష్ణవ్ అంత జాగ్రత్త పడుతున్నాడా.. లేక తన దగ్గరికి కథలు రావడం లేదా అన్నది ప్రశ్నార్థకం. ఐతే లేటెస్ట్‌గా వినిపిస్తున్న కబురేంటంటే.. అతను విక్రమ్ కుమార్ నుంచి నరేషన్ విన్నాడట. ఈ ప్రాజెక్టును సీరియస్‌గా పరిగణిస్తున్నాడట. విక్రమ్‌కు కూడా కెరీర్లో బాగా గ్యాప్ వచ్చింది. హలో, గ్యాంగ్ లీడర్, థాంక్యూ ఫ్లాపులతో అతను వెనుకబడిపోయాడు.

## దర్శకత్వంపై దృష్టి సారించిన రానా..




రామానాయుడు పెద్ద మనవడు రానా మొత్తానికీ తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. రామానాయుడు తన పెద్ద కొడుకు సురేశ్ బాబు ఇద్దరు పిల్లల్లో పెద్దవాడైన రానా ను దర్శకుడిని, చిన్న వాడైన అభిరామ్ ను హీరోను చేయాలని అనుకున్నారు. ఎందుకంటే తన కొడుకులిద్దరిలో సురేశ్ నిర్మాత కాగా వెంకటేశ్ హీరో. ఇద్దరూ ఎప్పుడూ మెగా ఫోన్ పట్టాలని అనుకోలేదు. అయితే రామానాయుడుకు మాత్రం చివరి వరకూ ఒక్క సినిమా అయినా డైరెక్ట్ చేయాలనే కోరిక ఉండేది. కానీ దానిని తీర్చుకోకుండానే ఆయన కన్నుమూశారు.రానా ను డైరెక్టర్ గా చూడాలని రామానాయుడు అనుకోవడానికి కారణం లేకపోలేదు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు.తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులుకున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి మాట్లాడుతూ..... వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు.

## స్టూడెంట్స్ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చిన శర్వానంద్



యంగ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం ఒక మంచి విజయం కోసమా ఎదురుచూస్తున్నాడు. శర్వా ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. డిసెంబర్ లో బైకర్ తో మెప్పించడానికి సిద్ధమైన శర్వా..సంక్రాంతికి నారీ నారీ నడుమ మురారీ సినిమాతో రానున్నాడు. ఇక బైకర్ సినిమా రిలీజ్ కు దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన శర్వా.. కాలేజ్ లను విజిట్ చేస్తూ స్టూడెంట్స్ తో మమేకమై సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తాజాగా గచ్చిబౌలిలోని రిజోనెన్స్ కాలేజ్ ఫెస్ట్ కి ముఖ్య అతిధిగా విచ్చేశాడు. శర్వా రాకతో స్టూడెంట్స్ మరింత సందడి చేశారు. ఇక ఈ ఫెస్ట్ లో బైకర్ గురించిన విశేషాలను శర్వా స్టూడెంట్స్ తో పంచుకున్నాడు. అంతేకాకుండా స్టూడెంట్స్ మోటివేషనల్ స్పీచ్ కూడా ఇచ్చాడు. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా లేచి నిలబడాలని, తమ జీవితంలో నువ్వు ఏం చేయాలో.. ఏం చేయకూడదో ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని.. నిన్ను నువ్వు నమ్మితే సక్సెస్ అదే వస్తుందని తెలిపాడు.' నేను కొన్ని విషయాలు మీతో పంచుకోవాలనుకుంటున్నాను. నా లైఫ్ లో నేను చాలాసార్లు పడ్డాను, ఓడిపోయాను, మోసపోయాను. కానీ, పడిన ప్రతిసారి లైఫ్ లో ఒకటి నేర్చుకున్నాను. మన కథ మనమే రాసుకోవాలి.. నువ్వేం చేయాలో.. ఏం చేయకూడదో ఒకరు చెప్పాల్సిన అవసరం లేదు. బుక్ నీది.. పెన్ను నీది.. స్టోరీ నీది.. ఇష్టం వచ్చినట్లు రాసుకోండి. ఈ మధ్యనే నేను నాలుగు విషయాలు నేర్చుకున్నాను. అవి మీకు చెప్తాను. నిన్ను నువ్వు నమ్ము... ఎప్పుడు గివ్ అప్ ఇవ్వకు.. నువ్వే నీకు హీరో.. ప్రేమతో జీవించు.. అంటూ స్టూడెంట్స్ చేత ప్రమాణం చేయించాడు. ప్రస్తుతం శర్వా స్పీచ్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## ఇప్పటికైనా స్త్రీలను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను



టాలీవుడ్ యంగ్ హీరోయిన్ అను ఇమాన్యుయేల్ ఒకప్పుడు కమర్షియల్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అయినప్పటికీ పెద్దగా అవకాశాలు రాకపోవడంతో కొద్ది కాలంపాటు సినిమాలకు దూరం అయింది.ఇటీవల మళ్లీ 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంతో రీఎంట్రీ ఇచ్చింది. ఇందులో రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించగా.. ఆమె స్నేహితురాలిలాగా అను నటించి తన నటనతో ప్రశంసలు పొందింది. లేడీ ఓరియెంటెడ్ సినిమా గా వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' చాలామంది అమ్మాయిలను ఇన్‌స్పైర్ చేస్తోంది. అలాగే కొందమంది మహిళలను కన్నీరు పెట్టేలా చేస్తూ.. ఎలాంటి కష్టం వచ్చినా ఎదుర్కొనే ధైర్యం నింపు తోం ది. అను ఇమాన్యుయేల్‌కు ఈ సినిమా కలిసొచ్చిందని చెప్పొచ్చు. మంచి పాజి టివ్ టాక్‌తో పాటు అమ్మడు చేసిన పాత్ర అందరికీ కనెక్ట్ అవుతోంది. ఇది లా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అను పలు ఆసక్తికర కామెం ట్స్ చేసింది. ఒకొంతమంది స్త్రీలు ఇష్టంతోనే ఇంట్లో ఉండిపోయి, తమ పిల్లలను కుటుంబాలను చూసుకుంటారు..అది తప్పు కాదు!! ఉద్యోగం చేయాలి, తమకంటూ గుర్తింపు పొందాలనుకున్నప్పుడు తమ ఇష్టానికి విరుద్ధంగా ఉండిపోతేనే అది తప్పు అవుతుం ది. మా సినిమా లో కూడా ఇలాంటివే చూపించాము. అమ్మాయిలకు నచ్చినట్లు ఉండొచ్చు. అంతేకానీ ఒకరు చెప్పుచేతల్లో కాదు. వారికి నచ్చిన జీవితాన్ని గడిపే వారు సమాజంలో చాలా తక్కువ మంది ఉన్నారు. ఇంట్లో వాళ్ళు, చేసుకున్న భర్తనో వారిని కంట్రోల్ చేస్తున్నారు. కానీ అది ముమ్మాటివి తప్పు. మగవారికి ఉన్నట్లే ఆడవాళ్లకు ఇష్టాలు, గోల్స్ ఉంటాయని గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను'' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుండగా.. ఈ కామెంట్స్ గురించి తెలుసుకున్న నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

## ధృవ్ విక్రమ్ పేరుతో భారీ మోసం జాగ్రత్తగా ఉండాలి




సోషల్ మీడియా వచ్చినప్పటి నుంచి భారీ మోసాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత చాలా వరకు మన ప్రమేయం లేకుండా మనకు సంబంధించిన ఎన్నో విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇలాంటి ఇబ్బందులు సెలబ్రిటీలకు ఎక్కువగా ఎదురవుతున్నాయి. వారి ఫొటోలను ఏఐ ద్వారా ఎడిట్ చేసి నెట్టింట వైరల్ చేస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి సమస్యల్లో చిరంజీవీ, తమన్నా, రష్మిక మందన్నా వంటి ఎంతోమంది స్టార్ సెలబ్రిటీలు కోర్టుకు ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తాజాగా, మరో యంగ్ హీరోకు ఇలాం టి చేదు అనుభవం ఎదురైంది. కోలీవుడ్ స్టార్ హీరో తనయుడు ధృవ్ విక్రమ్ పేరుతో పలువురు భారీ మోసాలకు పాల్పడుతున్నారు. అలాగే అమాయకపు ప్రజల నుంచి డబ్బులు కూడా లాగేస్తున్నారు. ఈ విషయంపై ధృవ్ విక్రమ్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఉనా ప్రమేయం లేకుండా ఫేక్ సోషల్ మీడియా అకౌంట్ క్రియేట్ చేసి నా ఫొటోలను అలాగే ఏఐ జనరేటర్ వాయిస్ ఉపయోగిస్తూ తప్పుడు కథనాలు ప్రచారం చేస్తు న్నారు. డబ్బులు వసూలు చేస్తున్నారు. మీడియా, ప్రెస్, ఫ్రెండ్స్ అలాగే అభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు కేవలం ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ మాత్రమే ఉంది. అది కూడా ధృవ విక్రమ్ పేరుతో ఉంటుంది. అంతేకానీ ఫేస్ బుక్, ట్విట్టర్, స్నాప్ చాట్ వంటి ఇతర ఎలాంటి సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లేవు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలి. ఇలాంటిమోసాల నుంచి ప్రతిఒక్కరూ జాగ్ర త్త పడాల్సిందే. అంతేకాకుండా ఏదైనా కొత్తగా సోషల్ మీడియా అకౌంట్ ఓపెన్ చేస్తే ఆ విషయాన్ని స్వయంగా నేనే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అధికారికంగా వెల్లడిస్తాను''అని అభిమానులను అలర్ట్ చేశారు.

## హీరోయిన్స్‌కు స్ట్రాంగ్



ఆండ్రియా జర్మియా లేటెస్ట్ తమిళ డార్క్ కామెడీ థ్రిల్లర్ 'మాస్క్'. కవిన్ హీరోగా నటించిన ఈ చిత్రానికి వికర్ణన్ అశోక్ దర్శకత్వం వహిస్తుండగా..ది షో మస్ట్ గో ఆన్, బ్లాక్ మద్రాస్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై నిర్మించనున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఈనెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్నది. దీంతో ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూస్‌లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆండ్రియా తను నటించిన 'వడ చెన్నై' చిత్రంపై షాకింగ్ కామెంట్స్ చేసింది. 'వడచెన్నైలో చంద్రగా నటించిన తర్వాత.. నాకు విమర్శకుల నుంచి ప్రశంసలు కూడా అందాయి. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే ఈ మూవీ తర్వాత నాకు ఎలాంటి సినిమా ఆఫర్లు రాలేదు. అయితే చాలా మంది నటులు తమ సినిమాల్లో బలమైన, శక్తివంతమైన మహిళా పాత్రలు ఉండటాన్ని అసౌకర్యంగా ఫీల్ అవుతారు. అందుకే ఆ సినిమా పాత్రలు వస్తే హీరోలకు నచ్చదు తర్వాత నాకు వేరే ఆఫర్లు రాలేదు. ఇది నేను తమిళ సినిమాలో స్పష్టంగా గమనించిన విషయం' అంటూ విచారం వ్యక్తం చేసింది.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ



మహబూబ్ నగర్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోనిప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను శనివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. కళాశాలలో అందుతున్న ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అంతే కాకుండా కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను సేకరించారు. కళాశాల లో చెత్త చెదారం గమనించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళాశాల పరిశుభ్రత లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో చెత్త తొలగించి విరిగిన చెట్టు కొమ్మలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## మారుతికి న్యాయం చేయాలని ఎస్పీని కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



నారాయణపేట నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) తన తండ్రి అయిన భక్తుల సౌరప్పకు తినడానికి తిండి ఇవ్వకుండా చిత్రహింసలకు గురిచేసి చంపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోని మాజీ కౌన్సిలర్ మారుతికి న్యాయం చేయాలని నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం ఎస్పీ డాక్టర్ వినీత్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. మారుతి ఇంట్లో జీవనం సాగిస్తున్న భక్తుల సౌరప్ప ను బౌన్సర్లు బలవంతంగా తీసుకువెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి చంపివేశారని దీనిపైన చట్టపరంగా న్యాయ విచారణ చేసి మారుతికి న్యాయం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎస్పీని కలిసిన వారిలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు బి వెంకటయ్య ముదిరాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు ముదిరాజ్,మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఏ కాంత్ కుమార్, పేరపళ్ళ మాజీ సర్పంచ్ శంకర్, గోపాల్, కుంటి మారి అశోక్ ముదిరాజ్, బి.మారుతి, నర్సింహ, చంద్రశేఖర్ ముదిరాజ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో నేడు అంతరాయం

కోదాడ నవంబర్ 15(వుదయం) నేడు కోదాడ అవుట్డోర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె. వి కోదాడ టౌన్ 2 ఫీడర్ కు అత్యవసర మరమత్తుల కారణంగా లైన్ మీద ఉన్న చెట్లను తొలగించుట కోసం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని నయా నగర్, మెయిన్ రోడ్, భవాని నగర్, మాత నగర్. విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏ ఈ నరసింహ నాయక్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## బీసీ ఆక్రోశ సభ జయప్రదం చేయండి:

డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ నకిరేకల్



నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): కామారెడ్డి లో జరిగే బీసీ ఆక్రొశా సభను జయప్రదం చేయాలనీ రాష్ట్రములో ఉన్న బీసీలను కోరి కామారెడ్డికి బయలు దేరిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ సంఘం నేతలు. డాక్టర్ ఆలేటి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు బీసీ లను మోసం చేసారని మెడలు వంచి మన హక్కులు కాపాడుకోవాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు రైతులకు ఇబ్బందులు

ధన్వాడ నవంబర్ 15( వుదయం ప్రతినిధి) ధన్వాడ మండల కేంద్ర పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు వారి ధాన్యాన్ని అమ్మడానికి ఇబ్బందులకు గురవుతున్నారని రైతులు విలేకరులసమావేశంలో తెలిపారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో కల్లాల నుండి ధాన్యము కొనుగోలుచేసేవారని తూకాలుకల్లాలలో చేసి నేరుగా గోదాములకు తరలించేవారని మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వరి కొనుగోలు చేయడానికి రైతులకు ఇబ్బందుల గురి చేస్తున్నారని కలాల నుండి మరియు ఒక చోటుకు తరలించడానికి రైతులకు రెండింతల పనులవుతున్నావని అందుకోసం ప్రభుత్వం వరి కొనుగోలులో ఇబ్బందులు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు.

# పుస్తకాలను శ్రద్ధగా చదివి జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలి



నాగర్ కర్నూల్ నవంబర్ 15(వుదయం ప్రతినిధి)ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సందర్శించి పుస్తకాలను చదవే అలవాట్లు అలవర్చుకొని తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు శ్రద్ధగా చదివి జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వై శ్యాంసుందర్ సంస్థ చైర్మెన్ గంగాపురం రాజేందర్ లుసూచించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను సంస్థ చైర్మెన్ గంగాపురం రాజేందర్ కార్యదర్శి వై శ్యాంసుందర్ లు ప్రారంభించారు..ఈ సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాలకు వచ్చి తమకు కావాల్సిన పుస్తకాలను తీసుకొని చదివి తమ లక్ష్యాలను సాధించాలని సూచిం చారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోవాలనే సూక్తిని వివరించారు. చరవాణిలో వచ్చే మీడియా యొక్క వ్యసనాలను వీడి ప్రతిరోజు తము ఎన్నుకున్న పుస్తకాన్ని శ్రద్ధగా చదివి జీవిత లక్ష్యాలను చేరుకోవాలని వివరించారు. తన భవిష్యత్తును తనే నిర్ణయించుకోవాలని సూచిం చారు. నిరుద్యోగులకు కావలసిన వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను తెప్పించి అందుబాటులో ఉంచామని వారికి కావాల్సిన వసతులను కల్పించినట్లువారు తెలిపారు. విద్యార్థులకు కావలసిన పుస్తకాలను సైతం అందుబాటులో ఉంచామని గ్రంథాలయాలలో కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

గ్రంథాలయాలలో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయం ఇంచార్జి ఆర్ పరమేశ్వరి, గ్రంథ పాలకురాలు ఎండి జిలాని బేగం, ఉద్యోగులు అరుంధతి, కర్నె వెంకటేష్, తాజ్ ద్దీన్, గ్రంథాలయ పాఠకులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా శనేశ్వర స్వామి వ్రతాలు....



నాగర్ కర్నూల్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)మానవునికి జన్మరిత్యా గోచార రీత్యా అష్టమ, అర్ధాష్టమ,ఏలినాటి శని గ్రహ ప్రభావం నివారణ నిమిత్తం శనేశ్వర స్వామి వ్రతాలు నిర్వహించడంతో గ్రహశాంతి ప్రాప్తిస్తుందని అన్నారు.బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల నందీశ్వర శనేశ్వర ఆలయంలో కార్తీక చివరి శనివారం నాడు 306 మంది దంపతులతో శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణల మధ్య శనేశ్వర స్వామి వ్రతాలు కన్నుల పండుగగా జరగాయని ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వేద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శనీశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన శనేశ్వర స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. శనీశ్వర స్వామి అనుగ్రహం పొందుటకు స్వామివారికి తిలతల అభిషేక పూజలు చేశారు. స్వామివారి సంపూర్ణ అనుగ్రహం పొందుటకు,తృప్తి చెందుటకు శనీశ్వర స్వామి వ్రతాలు నిర్వహిస్తారని అన్నారు. వేదమూర్తులైన బ్రాహ్మణులు శనేశ్వర స్వామి వ్రతాలు వేద మంత్ర చరణల మధ్య నిర్వహించి స్వామివారి యొక్క కథలను వినిపించారు. అనంతరం వేద ఆశీర్వచనం తీసుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. బ్రహ్మ సూత్రం గల పరమశివుని భక్తులు దర్శించుకున్నారు.ఆలయ ఆవరణలో దేవాలయం, గ్రామస్తులు నిర్వహించిన కార్తిక వనభోజనంలో వేలాదిగా పాల్గొన్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు నీటి వసతి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, అడ్వకేట్ వీరశేఖర్, ప్రభాకర చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమటం ఉమామహేశ్వర్, శాంతి కుమార్, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి, గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా



నాగర్ కర్నూల్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)మొట్టమొదటి సారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో 2014 నవంబర్ 21 న ప్రపంచమత్స్యకారుల దినోత్సవం అవిర్భవించిందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నూకం వెంకటేష్ అన్నారు.తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్,ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు డాక్టర్ బండ ప్రకాష్ ఆదేశాల మేరకు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ప్రాంగణంలో జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వాల్ పోస్టర్ మరియు కరపత్రాలు ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నూకం వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన సంఘం "తెలంగాణ ముదిరాజ్ మహాసభ" అని అన్నారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు.గత 68 సంవత్సరాలకు భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి కొన్నయినా సాధించాల్సింది ఎంతో ఉందని ఆయన అన్నారు.అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండాను బలంగా ముందుకు తీసుకొనిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రతి గ్రామంలో పట్టణంలో జిల్లా కేంద్రం, రాష్ట్ర కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగరవేయడం మరియు ర్యాలీలు సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు మరియు ప్రపంచ మత్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. కోకాపేటలో ముదిరాజ్ భవనం కోసం 300 కోట్ల విలువైన 5 ఎకరాల స్థలం మరియు 5 కోట్ల రూపాయలు మండలం, జిల్లా కేంద్రాల్లో, నియోజక వర్గ స్థాయిలో ముదిరాజ్ భవనాల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయింపు, సిద్దిపేటలో ఏసి ఫంక్షన్ హాల్ కట్టించడం జరిగిందని తెలిపారు. ముదిరాజ్ లను బిసి-డి నుండి బిసి-ఏ కు మార్చే ప్రక్రియలో భాగంగా గత రాష్ట్ర ప్రభుత్వం బి.సి.కమీషన్ సుప్రీంకోర్టుకు సానుకూల నోటు పంపించడం జరిగిందని బి.సి. కమిషన్ ద్వారా బిసి.ఏ మార్చే కార్యక్రమాన్ని పూర్తి చేయమని,ఆదేశాలు పొందడం జరిగిందని అన్నారు.మత్స్యకారులకు 1000 కోట్ల బడ్జెట్ 75శాతం సబ్సిడితో వివిధ పథకాలకు అందించడం జరిగిందని తెలిపారు. మహిళా మత్స్య కార్మికులకు రివాల్వింగ్ ఫండ్ 7కోట్ల50లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన అభయహస్తం హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా 42శాతం విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని పెరిగే రిజర్వేషన్లలో ముదిరాజులకు మా జనాభాకు తగ్గట్లు మా మాట ఇవ్వాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ముదిరాజ్ అభివృద్ధి కోసం మీరు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు కాని దానికి 50 కోట్లు మాత్రమే కేటాయించారని మా సంఖ్య పరంగా కూడా ఆలోచించి 1000 కోట్ల నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రవోలు మహేష్, ముదిరాజ్ మహాసభ యూత్ జిల్లా అధ్యక్షులు చందు ముదిరాజ్, మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు ఆవుల ఈశ్వర్,కొండారెడ్డిపల్లి వెంకటయ్య, క్యాసారపు వెంకటయ్య, బాల్ చందర్, కోడుపర్తి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, జిల్లెల్ల మత్స సహకార సంఘం అధ్యక్షులు జంగయ్య, నాయకులు లక్ష్మణ్, తవిటి నరసింహ, ఎర్రమోని శివ, చెన్నకేశవులు గోపి, సాయి, గణేష్, నాగ,బాలు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కేటాయింపు బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరి కలెక్టర్



మహబూబ్ నగర్ నవంబర్ 15 (వు దయం ప్రతినిధి) జిల్లాలో ఖరీఫ్ 2025-26లో పాల్గొనుటకు రైస్ మిల్లర్స్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మిల్లింగ్ కెపాసిటీలో 10 శాతం బ్యాంక్ గ్యారంటీ తో పాటు అగ్రిమెంట్ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మిల్లర్లకు సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో92 రైస్ మిల్లుల జాబితా కు గాను 3 నెలలుగా కేవలం 42. రైస్ మిల్లర్ లు మాత్రమే నామ మాత్రం బ్యాంక్ గ్యారంటీ సమర్పించారని అధికారులు వివరించారు.మిల్లింగ్ కెపాసిటీలో 10 శాతం బ్యాంక్ గ్యారంటీ అంద చేయాలని సమావేశాల ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని.తెలిపారు బ్యాంక్ గ్యారంటీ సమర్పించిన వారికి అందుకు ధాన్యము కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. మిగత మిల్లర్స్ తప్పనిసరిగా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మిల్లింగ్ కెపాసిటీలో పది శాతం బ్యాంక్ గ్యారంటీ తప్పకుండ ఇవ్వాలని మిల్లర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశించారు .బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని మిల్లులకు ఎలాంటి పరిస్థితిలో ధాన్యం కేటాయింపు జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూమధుసూదన్ నాయక్ , జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ లు, జిల్లా రైస్ మిల్లుల అధ్యక్షులు అశోక్, జిల్లాలోని రైస్ మిల్లర్స్ సమావేశం లో పాల్గొన్నారు.

## జిల్లాలో చదువుల పండుగ కార్యక్రమాన్ని కొనసాగించాలి జిల్లా కలెక్టర్



నారాయణపేటనవంబర్ 15 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లాలో చదువుల పండగ కార్యక్రమం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టర్ ఛాంబర్ లో విద్యాశాఖ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థుల మార్కులు తల్లిదండ్రులకు తెలిసేలా చేయడానికి ఎస్ఎంఎస్ ద్వారా ప్రతిభ తెలిసేలా సాఫ్ట్వేర్ డెవలప్ చేయాలన్నారు. ప్రతి విద్యార్థి అపర్ సంఖ్య పెంచాలన్నారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ప్రత్యేక పిటిఎం ఏర్పాటు చేయాలన్నారు. ఎస్ఎస్సి తర్వాత విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎక్కడ చదువుతారో అధికారులు రికార్డు చేయాలన్నారు. సోలార్ ప్లాంట్ పై ప్రజలకు అవగాహన కల్పించి దాని కొరకే ప్రజలను ఎడ్యుకేట్ చేయాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టడానికి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.అలాగే ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థుల పరిక్షాలకి సంబంధించిన మార్క్స్, హాజరు తదితర వివరాలు పేరెంట్స్ ఎప్పటికప్పుడు తెలుసుకునే ఉదంగత్ అప్ ను డెవలప్ చేసి పేరెంట్స్ కి అందుబాటులో తెచ్చి చూసుకునే విదంగా అవగాహన టీచర్స్ హెడ్మాస్టర్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకునే విధంగా చూడాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైని కలెక్టర్ ప్రణయ్, ఆర్డీఓ రాంచందర్, డిప్యూటీ కలెక్టర్ ట్రైని శ్రీరామ్ ప్రణీత్, ఫణిరాజ్ డిప్యూటీ కలెక్టర్ ట్రైని, డిపిఓ సుధాకర్ రెడ్డి, రాజేష్ కుమార్, యాద్దయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



మహబూబ్ నగర్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)ఈనెల 21న జరగనున్న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవానికి సంబంధించిన వాలోపోస్టర్ ను శనివారం ముదిరాజ్ మహాసభ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ మాట్లాడుతూ పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా, ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచమత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21, 2014 నాడు ఆవిర్భవించిందనీ పేర్కొన్నారు.ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వంమత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన చెప్పారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందనీ అనటంలో ఎటువంటిసందేహం లేదనీ వారన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన జవ్వాది ఆనందరావు



మధిర నవంబర్ 15, (వుదయం ప్రతినిధి) మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు నక్కులూరి స్వప్న 19500, వి వెంకటేశ్వర్లు 17500 మధిర రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జవ్వాజి ఆనందరావు చెక్కులు పంపిణీ చేసి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకి వైద్య ఖర్చులకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో పేద ప్రజలకు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన తెలిపినారు. చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి,మండల నాయకులు ఆవల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్,బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని చెక్కులు పంపిణీ చేసినారు.

# వైభవంగా పాలెంలో కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ లక్ష్మి అలెర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని కార్తిక చివరి శనివారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజ చార్యులు తెలిపారు.కార్తీక శనివారం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్వామి అమ్మ వార్లను దర్శించుకుని, శ్రీ వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు.శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న,పూజించిన, విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం శివాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. స్వామి వారి వ్రతం చేయడంతో భక్తులకు సంకల్పించిన కోరికలు త్వరగా నెరవేరుతాయి అని అన్నారు.కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని అర్చకులు చెప్పారు.ప్రతి శనివారం విచ్చేసినటువంటి భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజనవసతి కల్పిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈకార్యక్రమంలో అర్చకులు జయంత్, శుక్లా, చక్రపాణి, బాలాజీ అన్న సత్రం సభ్యులు డాక్టర్ పి.గోపాల్,గాడి సురేందర్,కృష్ణ గౌడు, గోపాలస్వామి,శేఖర్, జగదీష్ కుమార్ ,ఆలయసిబ్బంది బాబయ్య ,శివ కుమార్ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 19న హైదరాబాద్ లో జరిగే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ



సూర్యాపేట నవంబర్ 15(వుదయం ప్రతినిధి ): సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ సందర్భంగా కామ్రేడ్ సిపి రెడ్డి గారు రాసిన " ఏరిన రచనలు "అనే పుస్తకా ఆవిష్కరణ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయాలని స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు పోస్టర్ ఆవిష్కరణ చేయడంజరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూకామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి గారు భారత విప్లవోద్యమంలో చేసిన కృషి గొప్పదని,ఈ దేశ చరిత్రలో విప్లవోద్యమాన్ని బలోపేతం చేయటంలో చెరగని ముద్ర వేశారని అన్నారు.ఈ వ్యవస్థ మార్పు కోసం భారత విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేయడానికి ప్రపంచంలో వివిధ దేశాల పోరాట చరిత్రలను అధ్యయనం చేసి,రచనలు చేసి ప్రతిఘటన పోరాట రూపశిల్పిగా,మార్క్సిస్టు లేనినిస్టు సిద్ధాంతకర్తగా పేరు ప్రఖ్యాతలు పొందాడన్నారు. భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయటానికి కామ్రేడ్ సి పి రెడ్డి తన కాలమంతా కృషి చేశాడు. ఆయన నుండి మనం నేర్చుకోవాలి.ఆయన ప్రబోధించిన లోతైన సిద్ధాంత అవగాహనను ఆయన సహనోపేతమైన ఆచరణ మనం నేర్చుకోవాలి.కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన పోరాట రూపశిల్పి,గొప్ప విజ్ఞానవేత్త,మార్క్సిస్టు- లేనినిస్టు సిద్ధాంతకర్త ప్రజల్ని ఆకట్టుకునే మంచి రచయిత,ఉద్యమ నిర్మాత,దేశమంతా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మహా విప్లవోద్యమ నేత సిద్ధాంతం,ఆచరణ,క్యాడర్, లీడర్ అన్ని మేళవించుకున్న గొప్ప మేధావి కామ్రేడ్ పుల్లారెడ్డి అని అన్నారు.దేశంలో (ఎం-ఎల్) పార్టీలను ఐక్యం చేయడానికి ఎనలేని కృషి చేస్తూ అమరత్వం చెందాడని,ఆయన ఆశయాల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కర్యక్రమం లో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య,జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్,దేశోజు మధు,సామ నర్సిరెడ్డి,దాసరి శ్రీనివాస్, కామల్ల శీను, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 1869 ఎకరాల కంటే ఎక్కువ నష్టం జరిగితే కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహిస్తుందా..



ఖానాపురం, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): మొంథా తుఫాను ప్రభావంతో మండల వ్యాప్తంగా 1869 ఎకరాల కంటే ఎక్కువ పంట నష్టం జరిగితే మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తారని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ప్రశ్నించారు. మండల కేంద్రంలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్ ఇంటి వద్ద పార్టీ ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో మండల వ్యాప్తంగా సుమారు 18 మంచి 20 వేల ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు కుమ్మక్కై1869 ఎకరాలలో మాత్రమే పంటలకు నష్టం వాటిల్లినట్లు నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపడం సిగ్గుచేయడం అన్నారు. నాయకులు అధికారులు సర్వే చేసిన 1869 ఎకరాలను ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో డిస్ప్లే చేస్తే అసలు విషయం బయట పడుతుందని వారు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పంట నష్టపరిహారం ఎక్కువ మొత్తంలో తీసుకున్నది ప్రస్తుతం మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులేనని వారు ఆరోపించారు. తుఫాను ప్రభావంతో మండల వ్యాప్తంగా పంటలు నష్టపోతే కనీసం మండలంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పంటలను పరిశీలించిన దాఖలు లేవని వారు ఏగ్ దేవ చేశారు. గతంలో తుఫాను ప్రభావంతో పంటలకు నష్టం సంభవిస్తే తక్షణమే ఉదయం 6 గంటలకు కెల్లా క్షేత్రస్థాయిలో అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ బృందంతో కలిసి పంటను పరిశీలించి నష్టపోయిన రైతులు ఓదార్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే పెద్దది తెలుపుతూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణ సాయం కింద నష్టపోయిన రైతులకు ఎకరాకు 10వేలు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీదన్నారు. నర్సంపేట డివిజన్ పరిధిలోని సొసైటీల ఆధ్వర్యంలో నడిచే 150 కొనుగోలు కేంద్రాలను నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ నాయకులకు కమిషన్ల మీద ఇచ్చిన మాట వాస్తవం కాదని వారు అన్నారు. సొసైటీ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే కమిషన్ సొసైటీ పరిధిలో ఉండడుతుందో రైతులకు మేలు జరుగుతుందని గత ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను సొసైటీలకు, ఏ నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా మన నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలను సొసైటీలకు కాకుండా కాంగ్రెస్ ఏజెంట్లకు నాయకులకు ఎమ్మెల్యే అప్పజెప్పడంపై ఎంత కమిషన్ సొసైటీలకు రాకుండా ఎమ్మెల్యే దండుకుంటున్నాని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వల్లపు శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఉడుగుల రాజుయాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ సదర్ లాల్, నాయకులు గుగులోతు బాలునాయక్, జాటోత్ బాలునాయక్, రెడ్డి నాగార్జున్ రెడ్డి, ఆబోతు అశోక్ యాదవ్, పోతరాజు కరుణాకర్, భూక్య వెంకన్న, కాసా ప్రవీణ్, మేకల కుమారస్వామి, సొంటి లక్ష్మణ్, భూషబోయిన రాజుయాదవ్, ఎస్కే మౌలానా, గుడిపూడి నాగేశ్వర్ రావు, గుగులోతు సుమన్ నాయక్, మెట్టిపెల్లి యాకయ్య, ముద్దంగుల రవి తదితరులు పాల్గొన్నారు.

# "టైగర్ అభీ జిందా హై"

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ముందు పాట్నాలోని జనతాదళ్ (యునైటెడ్) కార్యాలయం వెలుపల వెలసిన ఓ భారీ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. "టైగర్ అభీ జిందా హై" (పులి ఇంకా బతికే ఉంది) అన్నదే దాని సారాంశం. శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రారంభమై, ఫలితాల సరళి వెలువడుతున్న కొద్దీ ఆ నినాదం కేవలం ప్రచారం కోసం కాదని, బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చెక్కుచెదరని శక్తికి నిదర్శనమని స్పష్టమవుతోంది. ఎన్నికల సంఘం వెల్లడిస్తున్న ట్రెండ్స్ ప్రకారం, ఎన్డీఏ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోతోంది. మొత్తం 243 స్థానాలున్న అసెంబ్లీలో, మ్యాజిక్ ఫిగర్ 122 కాగా, ఎన్డీఏ మధ్యాహ్నం 2:30 గంటల సమయానికే 200కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది. ఈ భారీ ఆధిక్యం కేవలం కూటమి లెక్కలనే కాకుండా, బీహార్‌లో ఎన్డీఏకు నితీశ్ కుమారే అసలైన గుర్తింపు అనే వాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది.




**'జంగిల్ రాజ్' నుంచి సుపరిపాలన వైపు..**

1951లో పాట్నా జిల్లాలోని భక్తియార్‌పూర్‌లో ఓ సాధారణ కుటుంబంలో నితీశ్ కుమార్ జన్మించారు. ఆయన తండ్రి కవిరాజ్ రామ్ లఖన్ సింగ్ ఆయుర్వేద వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు. బిహార్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ప్రస్తుతం ఎన్ఐటీ పాట్నా) నుంచి ఇంజినీరింగ్ పట్టా పొందిన ఆయన, జేపీ ఉద్యమం స్ఫూర్తితో సోషలిస్టు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రిగా పలు శాఖలు నిర్వహించి, చివరకు బిహార్ ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారు. నితీశ్ పాలన గురించి చెప్పాలంటే, 2005కు ముందు రాష్ట్రాన్ని పట్టిపీడించిన 'జంగిల్ రాజ్'ను ప్రస్తావించాల్సిందే. లాలూ ప్రసాద్ యాదవ్ పాలనలో (1990–2005) బీహార్ అరాచకానికి, కుల ఘర్షణలకు, రాజకీయ నేరాలకు కేంద్రంగా మారింది. "భూరాబల్ సాఫ్ కరో" (భూమిహార్, రాజ్‌పుత్, బ్రాహ్మణ, లాలా అనే నాలుగు అగ్ర కులాలను తుడిచిపెట్టండి) వంటి నినాదాలు ఆ కాలంలోనే పుట్టుకొచ్చాయి. అలాంటి భయానక వాతావరణం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, శాంతిభద్రతలను నెలకొల్పిన ఘనత నితీశ్‌కే దక్కుతుందని విశ్లేషకులు చెబుతారు.

**విమర్శలను తట్టుకుని..**

"శారీరకంగా అలసిపోయారు, మానసికంగా రిటైర్ అయ్యారు" అంటూ జన్ సూరజ్ పార్టీ నేత ప్రశాంత్ కిశోర్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వంటి వారు నితీశ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన బీజేపీకి కేవలం ఒక 'మాస్క్'గా మిగిలిపోయారని ఆరోపించారు. అయితే ఈ ఎన్నికల ఫలితాలు ఆ విమర్శలను పటాపంచలు చేశాయి. మహిళలు రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనడం (తొలి దశలో 69%, రెండో దశలో 74%), ఈబీసీ/మహాదళితుల వంటి బలమైన సామాజిక వర్గాలు ఆయన వెంటే నిలవడం నితీశ్ గెలుపులో కీలక పాత్ర పోషించాయి. 2016లో సంపూర్ణ మద్యపాన నిషేధం, మహిళా విద్యకు ప్రోత్సాహం, రహదారుల నిర్మాణం, గ్రామీణ సేవలు, సంక్షేమ పథకాలు వంటివి ఆయన పాలనకు బలాన్నిచ్చాయి. తన రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. బీజేపీతో పొత్తు, ఆ తర్వాత విడిపోవడం, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం రెండు సీట్లకే పరిమితమవడం వంటివి ఆయనకు ఎదురుదెబ్బలే. అయినా తన రాజకీయ చాతుర్యంతో మళ్లీ నిలదొక్కుకుని రికార్డు స్థాయిలో 9వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో జేడీ(యూ) కన్నా బీజేపీ ఎక్కువ స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇది కూటమిలో బీజేపీ 'పెద్దన్న' పాత్ర పోషిస్తోందనడానికి సంకేతం. అయినప్పటికీ, బిహార్‌లో ఎన్డీఏ విజయానికి నితీశ్ కుమారే చోదకశక్తి అని, ఆ కూటమికి ఆయనే మస్కట్ అని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

# మహిళలే 'కింగ్ మేకర్స్'

ఎంతో ఉత్కంఠ మధ్య కొనసాగుతున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా దూసుకుపోతోంది. ప్రస్తుత ట్రెండ్స్ ఫలితాల్లోకి మారితే, నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఎన్డీయే అధికారికంగా సీఎం అభ్యర్థిగా ఆయన పేరు ప్రకటించనప్పటికీ, నాయకులు ఆయనే సీఎం అని గట్టిగా నమ్ముతున్నారు. అయితే ఎన్డీయే విజయభేరి వెనుక రహస్యం ఏంటి అనేది చర్చనీయాంశంగా మారింది. నవంబర్ 14న జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల లెక్కింపులో నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ మెజారిటీ మార్కును దాటింది, ఎగ్జిట్ పోల్స్ అంచనాలకనుగుణంగా నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజలు మొగ్గు చూపారు. కాంగ్రెస్–ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్‌కు ఘోర పరాభవం తప్పలేదు. బిహార్ సీఎంకోసం తేజస్వి కలలు కల్లలయ్యాయ.



**రికార్డ్ ఓటింగ్**

బిహార్ ఈసారి ఓటింగ్ రికార్డులను బద్దలు కొట్టింది. ఈ సారి నమోదైన రికార్డ్‌ఓటింగ్‌ను ఎన్డీయే విజయానికి మార్గం సుగమం చేసింది. 60 శాతం అధిక పోలింగ్ శాతం ఉంది. చిన్న పోలింగ్ కేంద్రాలు, సవరించిన ఎన్నికల జాబితా యాక్సెస్ ఓటింగ్ శాతాన్ని పెంచిందంటున్నారు అధికారులు. అలాగే ముఖ్యంగా బలమైన స్థానిక సంబంధాలు ఉన్న అభ్యర్థుల ఎంపిక కూడా అధిక ఓటింగ్‌కు కారణమని భావిస్తున్నారు.

**మహిళా సంక్షేమం, యువకులు**

మహిళలు యువ ఓటర్ల బలమైన భాగస్వామ్యం కీలక ఫలితాలను నిర్ణయించడంలో కీలకమైనదని, ఇదే రాబోయేప్రభుత్వ విధాన ప్రాధాన్యతలను రూపొందిస్తుందని విశ్లేషకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా 'దశజారీ' ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గర్ యోజన పథకం ప్రకటించిన తర్వాత మహిళలు భారీ సంఖ్యలో ఓటు వేశారు. వివిధ ప్రాంతాలలో పురుషుల కంటే మహిళల ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. పురుషుల కంటే 5 లక్షల మంది మహిళలు ఓటు వేయడంరికార్డు స్థాయిలో ఓటింగ్‌కు దారితీసింది.

మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.4 కోట్ల మహిళలకు రూ. 10,000 నగదు, ఉచిత సైకిల్ పథకం, పంచాయతీల్లో 50శాతం రిజర్వేషన్, ప్రభుత్వ ఉద్యోగాల్లో 35శాతం రిజర్వేషన్, ఉచిత విద్యుత్ లాంటి వాటితోపాటు, మహిళా సంక్షేమ పథకాల కింద రూ.2 లక్షల సాయం లాంటి హామీలు భారీ ప్రభావాన్ని చూపాయని అంచనా. అలాగే కుల సమీకరణాల్లో ఎన్డీయే ఆధిపత్యాన్ని చాటుకుంది. అగ్ర కులాలలో 10శాతం కుష్వాహాలలో 4శాతంకంటే ఎక్కువ, పాశ్వాన్లలో 5శాతం కంటే ఎక్కువ, ముసాహర్లలో 3శాతం కంటే ఎక్కువ,మల్లాలలో 2.6శాతం వంటి విభిన్న వర్గాల మద్దతును కూడగట్టింది.

**ఎస్ఐఆర్ వివాదం**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితాలపై గందరగోళం, సామూహిక తొలగింపు ఆరోపణలు ఉన్నప్పటికీ, చాలా ప్రాంతాలలో రికార్డు స్థాయిలో పోలింగ్ శాతం, సజావుగా జరిగిన ఓటింగ్ ఈ ప్రభావ పెద్దగా లేదని తెలిపింది. అలాగు కేంద్రం బిహార్‌కు కేటాయించిన 1.62 లక్షల కోట్ల అభివృద్ధి ప్యాకేజీలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, మౌలిక సదుపాయాల మెరుగుదల లాంటివాటిని బాగా ప్రచారంలో పెట్టుకోవడంతో ఇది బాగా కలిసి వచ్చింది.

**'మోదీ హనుమాన్' చిరాగ్**

చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని రామ్ విలాస్ పార్టీ 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద సంచలనంగా చెప్పవచ్చు. 2020లో కేవలం ఒక సీటు మాత్రమే గెలుచుకుని ఒకప్పుడు రద్దైన ఆపార్టీ, అనూహ్యంగా ఈఎన్నికల్లో పుంజుకుంది. ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం 22 సీట్లలో ఆధిక్యంలో ఉంది.

**మోదీ మ్యాజిక్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చార్మ్, చాణక్యం అప్రతిహతంగా కొనసాగుతోంది. అసాధారణమైన 2024 లోక్‌సభ ఎన్నికలు మొదలు హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలను కైవసం చేసుకునే మోదీ హవా ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇపుడు బిహార్ మరో ప్రధాన విజయంగా మారనుంది.

**ఫోనిక్స్ సీఎం నితీశ్ రాజకీయాలు**

సంక్షేమం ఈ ఎన్నికలను నిర్వచించింది. ఓటర్లు తాజా వాగ్దానాల కంటే వారు ఇప్పటికే అనుభవించిన పథకాలను – రుణ బదిలీలు, పెన్షన్లు, మహిళా కేంద్రీకృత మద్దతు లాంటి పథకాలు వారిని మెప్పించాయి. సంక్షేమ విశ్వసనీయత, స్థిరమైన ప్రభుత్వంగా నితీష్ ప్రభుత్వాన్ని విశ్వసించడంతో ప్రభుత్వ వ్యతిరేకత బలహీనపడి, విజయభేరీ దిశగా నడిపించింది. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ఒక విధంగా లిట్మస్ పరీక్ష. అయితే, గత 20 సంవత్సరాలుగా ప్రతి బిహార్ ఎన్నికలలోనూ నితీష్ కుమార్ శాశ్వత ప్రజాదరణ స్పష్టమైన అభివృద్ధి ,సమ్మిళిత వృద్ధిపై ఆయన దృష్టి ఫలించింది. నితీష్ పాలనా శైలి రెండు దశాబ్దాలకు పైగా అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సహాయపడింది. అభివృద్ధి, కలుపుగోలుతనం ఆయనను బీహార్ రాజకీయాల్లో ఒక బలీయమైన శక్తిగా మార్చింది.

## ప్రశాంత్ కిషోర్ రాజకీయ సన్యాసం ?




బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా లీడ్‌లో కొన సాగుతోంది. మరోవైపు ప్రఖ్యాత పోల్ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఇపుడు చర్చల్లో నిలిచాడు. ఒకవైపు ఎన్నికల అరంగేట్రంలో పెద్ద ఎదురు దెబ్బ, మరోవైపు జేడీయూ 25 కంటే ఎక్కువ సీట్లు గెలిస్తే రాజకీయ సన్యాసం పుచ్చుకుంటానన్న పీకే చేసిన వ్యాఖ్యలు ఇపుడు చర్చనీయాంశ మవుతున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ జేడీయూ 25 సీట్లు దాటితే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. అలాగే సీఎంగా నితీష్ కుమార్ కుర్చీపై కూర్చోరని కిషోర్ అనేక ఇంటర్వ్యూలలో చెప్పుకొచ్చారు కూడా. కానీ ఆయన అంచనాలన్నీ తల్లకిందులై, కూటమి భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. మరి తాజా ఫలితాల నేపథ్యంలో పీకే తన వాగ్దానానికి కట్టుబడి ఉండి రాజకీయాలను వదిలివేస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఆకాశంలో లేదంటే నేల మీద

ఒక సమయంలో, 243 సీట్ల శాసనసభలో %జీరో% "10 కంటే తక్కువ లేదా 150 కంటే ఎక్కువ అని కూడాజోస్యం చెప్పారు. అటు ఆయన పార్టీ జాన్ సూరాజ్ (జేఎస్పీ) ఖాతా తెరవలేకపోయింది తన పార్టీ అయితే ఆకాశంలో లేదంటే నేలపై ఉంటుందని కూడా అంచనా వేశారు. కాగా బిహార్ శాసనసభలోని 243 సీట్ల కోసం నవంబర్ 6 ,నవంబర్ 11 తేదీలలో రెండు దశల్లో జరిగాయి. రెండు దశల్లో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 67.13 శాతం పోలింగ్ నమోదైంది. 1951 తర్వాత రాష్ట్రంలో అత్యధిక ఓటర్ల పోలింగ్ ఇదే. ఇదే ఎన్డీయే కూటమికి బాగా కలిసి వచ్చింది. ఓట్ల లెక్కింపు ఇంకా కొనసాగుతోంది.

## బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ

ఢిల్లీ: బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. ఎన్డీఏ విజయభేరి మోగించింది. బిహార్‌లో ఎన్డీయే విజయం అపూర్వం, చరిత్రాత్మకం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. విజయంతో ఆశీర్వదించిన బిహార్ ప్రజలకు కృతజ్ఞతలు అంటూ ఎక్స్ వేదికగా తెలిపారు. "ప్రతిపక్షాల అబద్ధాలను మా కార్యకర్తలు తిప్పికొట్టారు. బిహార్ అభివృద్ధి, సాంస్కృతికగుర్తింపునకు కృషి చేస్తాం. బిహార్ తీర్పు నూతన సంకల్పంతో పనిచేయడానికి శక్తినిచ్చింది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. బిహార్‌లో ఎన్డీఏ సునామీ సృష్టించింది. 200 స్థానాలకు పైగా ఎన్డీఏ అభ్యర్థులు లీడింగ్‌లో కొనసాగుతున్నారు. ఇవాళ ఢిల్లీలో బీజేపీ ఆఫీస్‌కు ప్రధాని మోదీ రానున్నారు.

## భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం




బలమైన ఆర్థిక బంధాలను ఏర్పరుచుకుంటున్న తరుణంలో భారత్‌తో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రపంచ దేశాలు ఎంతో ప్రయోజనం పొందుతాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉమ్మడి శ్రేయస్సుకు దారితీస్తుందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ, నూతన భౌగోళిక–ఆర్థిక క్రమంలో భారత్ తనదైన శైలిలో ముందుకు సాగుతోందని తెలిపారు. సాంకేతికత ద్వారా శ్రేయస్సు, నైతికత ద్వారా విశ్వాసం, సామర్థ్యం ద్వారా వాణిజ్యం అనే మూడు సూత్రాలతో ప్రగతి పథంలో పయనిస్తోందని వివరించారు. అంతర్జాతీయ సహకారాన్ని విస్తృతం చేసేందుకు ఆయన మూడు కీలక సిఫార్సులను ప్రతిపాదించారు. ద్వైపాక్షిక పెట్టుబడులను సులభతరం చేయడం, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడం, పరస్పర విశ్వాసాన్ని నిర్మించి, నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ ప్రగతి గాథ విశ్వాసం, పారదర్శకత, ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి అనే స్తంభాలపై నిర్మితమైందని గోయల్ కొనియాడారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందుతూ, ప్రతి పౌరుడు ఉన్నత జీవన ప్రమాణాలను పొందేలా, భారత్‌ను ఒక అభివృద్ధి చెందిన, సంపన్న దేశంగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. దార్శనిక నాయకత్వం కింద విశాఖపట్నం గొప్ప వారసత్వం, ఆధునిక ఆవిష్కరణలతో కూడిన ప్రపంచ వాణిజ్య కేంద్రంగా అవతరించిందని, ఇది భారతదేశ వృద్ధి కథను ప్రపంచంతో అనుసంధానిస్తోందని ప్రశంసించారు. పారదర్శక పాలన, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను ప్రోత్సహించే విధానాల ద్వారా విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, దార్శనిక నాయకత్వం, ప్రజాస్వామ్య బలం కారణంగా భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని అన్నారు. వ్యూహాత్మక తీరప్రాంతం, సులభతర వాణిజ్యంలో నిరూపితమైన ట్రాక్ రికార్డుతో ఆంధ్రప్రదేశ్, భారతదేశ తూర్పు తీరంలో ఒక ముఖద్వారంగా (గేట్‌వే) నిలుస్తోందని అభివర్ణించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానం నుంచి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతున్న ఈ ప్రయాణంలో, దేశ అప్రతిహత వృద్ధిని, శ్రేయస్సు వాగ్దానాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడానికి బలమైన కారణం ఉందని అన్నారు. "మేము డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వాన్ని అందిస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. తాము ఒక ప్రాజెక్టుకు కట్టుబడితే, అది తమ ఉమ్మడి లక్ష్యంగా మారుతుందని, దానిని సంకల్పంతో ముందుకు తీసుకెళతామని ఆయన హామీ ఇచ్చారు. వ్యాపారాలు కేవలం విజయవంతం కావడమే కాకుండా, వృద్ధి చెందేలా చూసేందుకు అవసరమైన సంస్కరణలను అమలు చేయడానికి కేంద్రంతో కలిసి పనిచేయడానికి తాము పూర్తి సిద్ధంగా ఉన్నామని పెట్టుబడిదారులకు ఆయన భరోసా ఇచ్చారు.

## ఫ్లిప్‌కార్ట్‌కు నకిలీ కస్టమర్లు టోపీ..
## రూ.1.6 కోట్ల విలువైన 332 ఫోన్లు చోరీ



**తిరువనంతపురం:** ఫ్లిప్‌కార్ట్‌ను నకిలీ కస్టమర్లు మోసగించారు. రూ.1.6 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్లు చోరీ చేశారు. ఈ మోసాన్ని గ్రహించిన ఫ్లిప్‌కార్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ ఏడాది ఆగస్ట్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య నకిలీ చిరునామాలు, వేర్వేరు మొబైల్ నంబర్ల నుంచి రూ. 1.61 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్లు ఫ్లిప్‌కార్ట్‌లో నిందితులు ఆర్డర్ చేశారు. ఖరీదైన ఆపిల్ ఐఫోన్, శామ్‌సంగ్ గెలాక్సీ, వివో, ఐక్యూవోవో మోడల్స్ ఇందులో ఉన్నాయి. కాగా, ఎర్నాకుళం జిల్లాలోని కంజూర్, కురుప్పంపడి, మెక్కడ్, మువట్టుపుళలోని ఫ్లిప్‌కార్ట్ డెలివరీ హబ్స్ నుంచి 332 మొబైల్ ఫోన్స్ డెలివరీ అయ్యాయి. కంజూర్ హబ్ నుంచి రూ. 18.14 లక్షల విలువైన 38 ఫోన్లు, కురుప్పంపడి హబ్ నుంచి రూ. 40.97 లక్షల విలువైన 87 ఫోన్లు, మెక్కడ్ హబ్ నుంచి రూ. 48.66 లక్షల విలువైన 101 ఫోన్లు, మువట్టుపుళ హబ్ నుంచి రూ. 53.41 లక్షల విలువైన 106 ఫోన్ ఆర్డర్లు వచ్చాయి. అయితే డెలివరీ కేంద్రాలకు చేరుకున్న తర్వాత ఆ మొబైల్ ఫోన్స్ అన్ని మాయమయ్యాయి. మరోవైపు ఫ్లిప్‌కార్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈ మోసాన్ని గ్రహించారు. రూ. 1.61 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్స్ మిస్సింగ్‌పై ఎర్నాకుళం రూరల్ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కంజూర్, కురుప్పంపడి, మెక్కడ్, మువట్టుపుళ ఫ్లిప్‌కార్ట్ హబ్‌లకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సిద్ధిక్ కే అలియార్, జాస్సిమ్ దిలీప్, హరిస్ పీఏ, మహిన్ నౌషాద్‌లపై పోలీసులు చీటింగ్, ఫోర్జరీ, ఐటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ మోసంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.